

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 108 పేజీలు: 12 వెల: 6.50



కిచిడీ కూటమికి ఓటేస్తారా?: ప్రధాని 5లో

సూపర్‌రిచ్ జాబితాలోకి అదానీ, అంబానీ 10లో


## 'పోల్' హింసపై విచారణకు 'సిట్' ఏర్పాటు



### సీనియర్ ఐపిఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నాయకత్వం

### టీమ్‌లో 13మంది సభ్యులు

**విజయవాడ,మే 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల పోలింగ్,ఆ తరువాతి రోజుల్లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై సమగ్ర విచారణ జరిపేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలను అనుసరించి సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో సిట్‌ను డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా నియమించారు. సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్‌లాల్ వ్యవహరిస్తారు.ఏసీబీ ఎస్పీ రమాదేవి, ఏసీబీకే చెందిన అదనపు ఎస్పీ సౌమ్యలత,డిఎస్‌పీ శ్రీకాకుళం,వల్లూరు శ్రీనివాసరావు,ఒంగోలు, రవి మనోహరాచారి డిఎస్పీ తిరుపతి,వి.భూషణం,శ్రీరామకృష్ణఐఓపి, జీఐ శ్రీనివాస్ ఐఎంఓపీ,ఎన్ ప్రభాకరరావు ఐఓపి,శ్రీనివాసప్రసాద్ ఐఓపీ, పీ.శ్రీనివాసరావు డీఎస్పీ,సీఐడీ,కె,వెంకటరావు ఐఓపి ఇంటిలిజెన్,వీఎస్‌పీలను మోయిన్ పీటీసీ ఒంగోలు, డిఎస్పీ సిట్ కమిటీ సభ్యులుగా నియమించారు. చీఫ్‌కాక,మొత్తం 13 మంది సభ్యులు సిట్‌లో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల అనంతరం చెలరేగిన హింసపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ అసహనం వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వ,పోలీసు పనితీరుపై తీవ్రంగా మండిపడింది.పలువురు ఐఎఎస్.ఐపీఎస్ >>2

# పాలనపై 'ఇసి' స్వారీ!

### హడలెత్తిపోతున్న యంత్రాంగం
### కొనసాగుతున్న సస్పెన్షన్ల పర్వం
### అజ్ఞాతంలోకి జారుకుంటున్న నేతలు
### 'కోడ్' ముగిసేదాకా అందరిలో భయం..భయం

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

నిన్న, మొన్నటి వరకు రాజకీయ నేతల కనుసన్నలలో మెలిగిన కొందరు పోలీసు, ఐఎఎస్ అధికారులు ఇసి దూకుడుతో ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. విధులను సక్రమంగా నిర్వహించలేదన్న కారణంగా ఇప్పటికే చాలామందిపై వేటు పడగా మరికొందరు క్రమశిక్షణా చర్యలకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ జోక్యంతో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికార యంత్రాంగం రాజకీయాలతో ప్రమేయం లేకుండా నిబంధనల ప్రకారం స్వేచ్ఛగా విధులు నిర్వహించే అవకాశం కలిగింది. నిన్నటి వరకు తమ ముందు జీహుజూర్ అంటూ తలొంచి నిలబడ్డ అధికారులు ప్రస్తుతం చట్టపరిధిలో పనిచేస్తూ తమపై చర్యలకు సిద్ధం కావడంతో పలువురు రాజకీయ నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్నారు. దీనితో ఆంధ్రప్రదేశ్‌లో విచిత్ర పరిస్థితి నెలకొంది. అధికారులు, పోలీసులు తమను ఏమీ చేయలేరని విర్రవీగిన కొందరు నేతలు ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించడంతో బయటకు రావడానికి భయపడుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి సుమారు మూడునెలల ముందునుంచే ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ యుద్ధవాతావరణం నెలకొంది. కొందరు పోలీసులు అధికారులు నిబంధనలను అతిక్రమించి రాజకీయ నేతల మెప్పుకోసం విచ్చలవిడిగా వ్యవహరించారు. ఐపిఎస్‌ల నుంచి కానిస్టేబుళ్లవరకు ఎవరిదారి వారిదే అన్నట్లు ఇష్టారాజ్యాన్ని కొనసాగించారు. ఇదేబాటలో కొందరు ఐఎఎస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహించి హోదాకు మచ్చకలిగే విధంగా నడుచుకున్నారు. ఎన్నికల కమిషన్ చేతిలోకి పగ్గాలు రావడంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. కొమ్ముకాసే అధికారులు ఏ స్థాయిలో ఉన్నా వారిని క్షణాల్లో బదలీలుచేయడం,సస్పెన్షలకు గురిచేయడం జరిగింది. పోలీసుశాఖలో అత్యున్నతస్థాయి అధికారి అయిన రాష్ట్ర డిజిపిని సైతం పక్కన పెట్టారు. దీనితో అటు పోలీసుల్లోను, ఇటు అధికారుల్లోను మార్పు స్పష్టంగా కనిపించింది. అయినప్పటికీ కొందరు అధికారులు తమ స్వామిభక్తిని >>2

## కొత్తవారి నియామకానికి ప్యానల్స్ పంపిన ప్రభుత్వం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్, తదుపరి రోజుల్లో హింసాత్మక ఘటనలకు బాధ్యులను చేస్తూ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో సహా కిందిస్థాయి ఉద్యోగులపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలను తీసుకుంది.వారిలో కొందరిని బదిలీ,మరికొందరిని సస్పెండ్ చేసింది.పల్నాడు కలెక్టర్ శివశంకర్‌ను జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఈసీ ప్రభుత్వం ద్వారా ఆదేశించింది.పల్నాడు జాయింట్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించింది. తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.వీరితో పాటు పలువురు అధికారులపైన ఈసీ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఈ నేపథ్యంలో వారి స్దానంలో అధికారులను నియమించేందుకు కేంద్రఎన్నికల సంఘానికి ఏపీ ప్రభుత్వం రెండు ప్యానళ్ళను పంపింది. పల్నాడుజిల్లా కలెక్టర్ నియామకానికి ఏపీ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ వీసీ అండ్ ఎండీ జీ.వీరపాండ్యాన్ పేరుతో ప్యానల్ పంపించింది.ఆయా జిల్లాల ఎస్పీల పరిశీలనకు ఏపీ ప్రభుత్వం పలుపేర్లను సూచించింది. విశాఖపట్టణం ఏపీఎస్పీ 16వబెటాలియన్ కమాండెంట్ సాలి గౌతమి, >>2

# అంతా అప్రమత్తం





### ఓట్ల లెక్కింపు రోజున అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఉందంటూ ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరిక

### యంత్రాంగాన్ని అలర్ట్ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక, అతిసున్నిత పరిస్దితులు ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో సాధారణ పరిస్దితులున్నా, పోలింగ్ అనంతరం అనుహ్యంగా అవాంఛనీయ పరిస్దితులు చోటు చేసుకున్నాయి.వాస్తవానికి పోలింగ్‌కు ముందు ఎన్నికల విధి నిర్వాహణలో అలసత్వం,నిర్లక్ష్యంతో వ్యవహరించారనే అభియోగాలతో డీజీపీతో సహా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఎలక్షన్ డ్యూటీలకు దూరంగా ఉంచారు.ఈ క్రమంలో కేంద్ర నిఘా వర్గాలు (ఇంటిలిజెన్స్ బ్యూరో) ముందస్తుగానే ఎన్నికల లెక్కింపురోజున, అనంతరం ఏపీలో చోటు చేసుకునే పరిస్దితులపై రాష్ట్ర ప్రభుత్వాన్ని,పోలీసు శాఖను హెచ్చరించింది. జూన్4,తరువాత రాజకీయ వర్గాల నడుమ దాడులు జరిగే అవకాశం ఉందని సెంట్రల్ ఇంటిలిజెన్స్ విభాగం హెచ్చరించింది.జూన్ 19 వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.ఎక్కడిక్కడ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించాలని.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు శ్రద్ద పెట్టాలని కేంద్ర ఇంటిలిజెన్స్ హెచ్చరించింది. ముఖ్యంగా తిరుపతి,పల్నాడు, చిత్తూరు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలతో పాటు ఎన్టీఆర్ జిల్లా (కీలకంగా విజయవాడనగరం), మచిలీపట్టణం (కీలకంగా బందరు,పెనమలూరు,గన్నవరం అసెంబ్లీ సిగ్మెంట్లు),గుంటూరు, నెల్లూరు. ఉమ్మడి గోదావరి జిల్లాలు,ఇతర జిల్లా నియోజకవర్గాలపై నిఘా పెట్టాలని కేంద్ర ఇంటిలిజెన్స్ సూచించింది. పోలీసులు నిష్పక్షపాతంగా అన్ని రాజకీయ పక్షాలకు చెందిన అభ్యర్దులు,కీలక నాయకుల ఇళ్ళ వద్ద భద్రతా చర్యలను పెంచాలని హెచ్చరించింది.నాయకులకు భద్రత కల్పించే విషయంలో వివక్ష మంచిది కాదనే హెచ్చరికను చేసినట్లు సమాచారం.అంతేకాకుండా సామాజిక పరిస్దితులకు భంగం కలిగించే అంశాలపై వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.ఫిర్యాదులపై పోలీసు అధికారులు పిటిషన్‌దారులను హేళన చేయడం, పట్టించుకోక పోవడం వంటి చర్యలకు పాల్పడితే ఆ అధికారులపై చాలా కఠిన చర్యలుంటాయని తెలిపింది. ప్రతి ఫిర్యాదు స్వీకరించాలి, రికార్డు చేయాలని,ఆరా తీయాలి,ఘటన స్దలాలకు వెళ్ళి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.ఏపీలో మే13న ఎన్నికల జరగ్గా,జూన్4న ఓట్లు లెక్కింపు చేపట్టనున్నారు.ఎన్నికల పోలింగ్ తరువాత రాష్ట్రంలో చెలరేగిన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దీనికి కారణంగా సున్నిత పరిస్దితులుంటాయని ముందుగా గుర్తించినా అక్కడ నిఘా సరిగ్గా లేకపోవడమే కారణమన్న ఆరోపణలున్నాయి.ఈ పరిణామాల నడుమ కేంద్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా,ఇంటిలిజెన్ చీఫ్‌ను ఢిల్లీకి పిలిపించుకుని కోరింది.అనంతరపురం, పల్నాడు జిల్లాల ఎస్పీలతో సహా పలువురు పోలీసులను బదిలీ చేసింది.ఇంకా కొందరికి నోటీసులు జారీ చేసింది.రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.ఈ దశలో కేంద్ర ఇంటిలిజెన్స్ వర్గాలు ఏపీ ప్రభుత్వానికి అల్లర్లపై ముందస్తు హెచ్చరికలు చేయడం గమనించదగిన విషయం.



## విదేశ పర్యటనకు సిఎం జగన్

### కుటుంబసభ్యులతో కలసి లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ పర్యటన

### జూన్ 1న తిరిగి వచ్చే అవకాశం

**విజయవాడ,మే17 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇవాళ విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు వెళ్ళేందుకు సర్వసన్నద్ధమయ్యారు. రాత్రి 11 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి తొలుత లండన్ వెళ్లారు.జూన్ 1 వరకు ఆయన లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్లో పర్యటిస్తారు. జగన్ విదేశీ పర్యటనకు ఇటీవల హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు అనుమతిని ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ తీరిక లేకుండా గడిపిన జగన్‌కు పోలింగ్ ఫలితాల వరకు విరామం లభిస్తుంది. దీంతో ఆయన విదేశాలకు వెళ్ళేందుకు నిర్ణయించుకున్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చేలోపే ఆయన తిరిగి రాష్ట్రానికి రానున్నారు. జూన్ 1న ఆయన తిరిగి >>2

### ఢిల్లీ లిక్కర్ స్కాంలో

## కుట్రదారు కేజ్రీవాల్



### ఆమ్ ఆద్మీపార్టీని కూడా నిందితునిగా చేర్చిన ఇడి

### రౌస్ అవెన్యూ కోర్టులో ఎనిమిదవ ఛార్జిషీట్ దాఖలు

**న్యూఢిల్లీ, మే 17:** ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమ్ ఆద్మీపార్టీని నిందితునిగా చేరుస్తూ ఛార్జిషీటును దాఖలుచేసారు. ఇప్పటివరకూ ఈ కేసులో 18 మందిని అరెస్టు చేసిన ఇడి ఎనిమిదవ ఛార్జిషీటను దాఖలు చేసింది. అంతేకాకుండా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్‌కేసులో మొదటి నిందితునిగా చేరుస్తూ ఛార్జిషీట్‌లో పేర్కొంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద నిందితుడిపై అభియోగాలు నమోదుకు తమకు ఆధారాలున్నాయన్నారు. 55 ఏళ్ల కేజ్రీవాల్‌ను గత మార్చి 21వ తేదీన ఆయన అధికారిక నివాసంనుంచే అరెస్టుచేసింది. జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు తాత్కాలికబెయిల్ మంజూరయింది. గతవారంలోనే ఇదే తరహా ఫిర్యాదును ఏజెన్సీ అధికారులు బిఆర్ఎస్ నేత, తెలంగాణ మాజీ సిఎం కెచంద్రశేఖరరావుకుమార్తె కె కవిత మరో నలుగురిపై దాఖలుచేసింది. ఈకేసులో ఢిల్లీ సిఎం కింగ్‌పిన్‌గా ఉన్నారని, కీలక కుట్రదారుడని ఇడి వాదిస్తోంది. ఢిల్లీ మంత్రులు, ఆప్‌నేతలు, ఇతర వ్యక్తులతో కుమ్మక్కయిన భారీ కుంభకోణంగా ఇడి అభివర్ణించింది. కేజ్రీవాల్ సెవెన్‌స్టార్ హోటల్‌లో బసచేసారని, ఆయన బిల్లులను ఈ కేసులో ఉన్న కొందరు నిందితులే పాక్షికంగా చెల్లించారని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీరాజు సుప్రీంకోర్టులో ముందురోజు వాదించారు. ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ రూపకల్పనలో కేజ్రీవాల్ కీలక పాత్రపోషించారని, ఆరోపణలు రావడంతో ఆపాలసీని రద్దుచేసారని ఇడి ఆరోపించింది. ఈ మొత్తం కుంభకోణానికి ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ సిఎం కేజ్రీవాల్ బాధ్యుడని ఏజెన్సీ ఆరోపించింది. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌మాత్రమే కాకుండా ఇప్పటివరకూ మాజీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా, రాజ్యసభ ఎంపి >>2

# చంద్రబాబువన్నీ పగటి కలలే..

### కుప్పం నుంచి ఇచ్ఛాపురం దాకా వైఎస్సార్సీ విజయకేతనం తథ్యం: సజ్జల



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఓటర్లు చారిత్రాత్మక తీర్పును ఇచ్చారని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.సీఎం జగన్ ప్రజల మనోభావాలను గుర్తించి,వారి ఆకాంక్షలను నేరవేర్చారన్నారు.ఆయన చెప్పినట్లుగానే రాష్ట్రంలో 22 ఎంపీ స్దానాలకుపైగా తమ పార్టీ సాధిస్తోందన్నారు.ఎన్నికల్లో అత్యధికంగా జరిగిన పోలింగ్ శాతం తమ పార్టీ విజయానికి సాంకేతమన్నారు.కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు వైకాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ,బిజెపి,జనసేన కూటమికి తీవ్ర పరాభవం తప్పదన్నారు. అధికారంపై చంద్రబాబు పగటి కలలు కంటున్నారన్నారు.సంక్షేమ పథకాల నిధులు ఆపడానికి విపక్షాలు ఎన్నో ప్రయత్నాలు చేసారన్నారు.ఈ ఎన్నికలపోలింగ్‌లో మహిళలు,వృద్దులు అధికంగా పాల్గొని తమపార్టీ విజయం అందించారన్నారు. ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావ రణంలో జరగడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధపెట్టిందన్నారు. అనేక చోట్లు టీడీపీ కార్యకర్తలు తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారన్నారు. ప్రజలు ఓటింగ్‌పై ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు. ఎన్నికల తరువాత ఓటమి భయంతో చంద్రబాబు హింసాత్మక చర్యలను ప్రోత్సహిస్తున్నారన్నారు.ఆయనకు ఫలితాలు వెల్లడి తరువాత ప్రజలు గట్టిషాక్ ఇస్తారన్నారు.ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.జగన్ వదులుకునే దిశలో ప్రజలు లేరన్నారు.అందుకే కసితో ఓట్లు వేసారన్నారు.గతంలో ఈ ట్రెండ్ ఎప్పుడు లేదని తెలిపారు.సీఎం జగన్ పేదల కోసం చేసిన కృషి ఫలితంగానే వారు ఉప్పెనలా ఓటు వేసేందుకు ముందుకు వచ్చారన్నారు.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో ఒక్కటే విజ్ఞప్తి చేసారు. తనపై విశ్వసనీయత ఉంటే,మీకు మంచి >>2




## తిరుమలలో భారీ వర్షం

### కొనసాగుతున్న వేసవిరద్దీ

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శుక్రవారం మధ్యాహ్నం భారీవర్షం కురిసింది. ఉదయం నుండి ఆకాశం మేఘావృతమై మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. సుమారు గంటన్నరపైగా కురిసిన వర్షంతో తిరుమల ఆలయం పరిసరాలు జలమయమయ్యాయి. మాఢవీధుల్లో, తిరుమలలోని అనేక ప్రాంతాల్లో వరదనీరు నిలిచింది. గత కొద్దిరోజులుగా తీవ్ర ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న భక్తులకు ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో వాతావరణం చల్లబడింది. చల్లటిగాలులు వీస్తున్నాయి. ఆలయంలోపలకు వెళ్ళిన భక్తులు, వెలుపలకు వచ్చిన భక్తులు తడుచుకుంటూ లడ్డూప్రసాదాలు కొనుగోలుచేశారు. వేసవిసెలవులతో తిరుమలలో శుక్రవారం ఉదయానికి భారీగా భక్తులు చేరారు. సాధారణ సర్వదర్శనంకోసం వైకుంఠమ్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు క్యూలు వెలుపలకువచ్చాయి. టైమ్‌స్లాట్ >>2

## వివేకా హత్యకేసు కడప కోర్టు ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ వ్యవసాయ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై భారత అత్యున్నత న్యాయస్దానం(సుప్రీంకోర్టు) శుక్రవారం విచారణ అనంతరం స్టే విధించింది.కడప కోర్టులో వివేకానంద హత్య కేసులో ఎన్నికల ప్రచార సందర్భంలో ఎవ్వరు మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ ఆ జిల్లా వైకాంగ్రెస్ అధ్యక్షుడు పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై విచారణ చేపట్టిన ఆ కోర్టు హత్యకేసుపై మాట్లాడవద్దని గత నెల 16న ఆదేశాలు ఇచ్చింది.దీనిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వివేకానంద కుమార్తె నర్రెడ్డి సునీత,పులివెందుల టీడీపీ అభ్యర్ధి బిటెక్ రవి హైకోర్టును ఆశ్రయించారు.అక్కడ పిటిషన్‌ను కొట్టివేసారు.ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సుప్రీం కోర్టును ఆశ్రయించారు.పిటిషన్‌పై నేడు విచారణ జరిపిన సుప్రీం కోర్టు కడప కోర్టు ఉత్తర్వులు సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది.వాక్ స్వాతంత్ర్యం ,స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని జస్టిస్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది.ఈ కేసులో ప్రతివాదుల వాదనను వినకుండా ఏకపక్షంగా కింది కోర్టు తీర్పునిచ్చిందని పేర్కొంది.ఈ కేసు తదుపరి విచారణను వేసవి సెలవుల అనంతరం చేపడతామని స్పష్టం చేసింది.ఈ లోగా ప్రతివాదులందరికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

## ఇ-ఆఫీస్ అప్‌గ్రేడ్ వాయిదా వేసిన ఇసి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అప్‌గ్రేడేషన్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. గ్రామ,వార్డు సచివాలయాలకు 'ఈ- ఆఫీస్' ను విస్తరించడం.ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాకు లేఖను రాసారు.

ఈ- ఆఫీస్ ఆప్‌గ్రేడషన్‌పై ఎన్ఐసీ ప్రతినిధులను పిలిపించి సీఈవో ఆరా తీసారు. అనంతరం అప్‌గ్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని ఎన్ఐసీనీ ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు.నిజానికి ఈ నెల 17 నుంచి 25 వరకు ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ చెపట్టనున్నట్లు ఎన్ఐసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ ఆదేశాల నేపథ్యంలో తదుపరి షెడ్యూల్‌ను తరువాత విడుదల చేస్తామని ప్రభుత్వ శాఖలకు సమాచారం అందించింది. ప్రస్తుతం ఉన్న ఆ-ఆఫీస్ వెర్షన్‌తోనే విధులు నిర్వహించాలని ప్రభుత్వ విభాగాలను ఆదేశించింది.

### హింసాత్మక ఘటనలపై రాష్ట్ర సిఇఒ కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై సమగ్ర నివేదికను రాష్ట్ర సీఈవో ముఖేష్‌కుమార్ మీనాకు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు.ఈ నివేదికను అనుసరించి రాష్ట్రంలో అధికార,విపక్షాలకు చెందిన పలువురు నాయకుల అరెస్ట్‌లకు ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటికే ఆయన ఘటనలపై పోలీసులు ప్రాథమిక దర్యాప్తు నివేదిక(ఎఫ్ఐఆర్)లను నమోదు చేసారు.ఈ పరిణామాల నడుమ ఉభయ పక్షాల రాజకీయ నాయకులు జారుకుంటున్నారు.

18-5pg2exHMNWJQE.qxd:18-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





శుక్రవారం తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

## తిరుమలలో భారీ వర్షం

>> టోకెన్ కలిగిన భక్తులకు ఎనిమిది గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు ఐదుగంటలు సమయంపడుతోంది. ఈరోజే జూన్‌నెల కోటాను ఇలాగే కొనసాగే సూచనలు ఉన్నాయి.ఎన్ని కల హడావిడిముగియడం,వేసవిసెలవులతో భక్తులరద్దీ విపరీతంగాఉంది. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు.సాయంత్రంవరకు 47వేలమంది భక్తులకు మహాలఘుతో స్వామివారి దర్శనం కల్పించారు.

## విదేశ పర్యటనకు సిఎం జగన్

>> ఏపీకి రానున్నట్లు తెలుస్తోంది. జగన్ గతంలోనే పలుసార్లు కుటుంబ సభ్యులతో కలిసి విదేశీ ట్రిప్‌ల పర్యటన ప్రాంతాలకు వెళ్లివచ్చారు. కాగా ఎన్నికలు ముగియడంతో కొన్ని రోజులుగా ఇతర ప్రధాన పార్టీల నేతలు కూడా కుటుంబసభ్యులతో గడుపుతూ కనపడుతున్నారు.

## కొత్తవారి నియామకానికి ప్యానల్స్ పంపిన ప్రభుత్వం

>> సీఐడీ ఎస్పీలు మల్లికా గార్గ్ , వి.హర్షవర్ధన్‌రాజు, తిరుపతి టీటీడీ సీవీ అండ్ ఎస్వో డి. నరసింహ కిశోర్, విజయవాడ.నందిగామ డీసీపీలతో పాటు మున్సిపల్ కోఆర్డినేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ లక్ష్మణ్ శ్రీకేష్ బాలాజీ,అగ్రికల్చర్ స్పెషల్ కమిషనరు చేవూరి హరి కిరణ్ పేరుతో మరో ప్యానల్‌ను ఏపీ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించింది.

## 'పోల్' హింసపై విచారణకు 'సిట్' ఏర్పాటు

>> అధికారులను బదిలీ చేసింది.ఈ క్రమంలోనే హింసాత్మక నియంత్రణ చర్యలను చేపట్టింది. ఎన్నికల అనంతర అల్లర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను నేరుగా ఎన్నికల సంఘం విచారించింది.వారందించిన నివేదిక ఆధారంగా పలువురు అధికారులపై వేటు వేసింది. మరోవైపు ఈ హింసాత్మక ఘటనలపై రంగంలోకి స్పెషల్ ఇన్వెస్టిగేట్ టీమ్ (సిట్)ను దింపాలని భావించింది. ఇందుకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.దాంతో రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘటనలపై సిట్ వేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారంగానే ఈ సిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల అనంతరం జరిగిన ప్రతి హింసాత్మక ఘటన పైనా నివేదిక ఇవ్వనుంది సిట్ పల్నాడు, మాచర్ల, నరసరావు పేట, తిరుపతి, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై దర్యాప్తు చేయనున్న సిట్ అసలు అల్లర్లు చెలరేగడానికి ఎవ్వరు..వాటికి బీజం వేసింది ఎవరు..హింసాత్మకంగా మారడానికి కారణాలు ఏంటి..తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది..ఇక, తాజాగా విశాఖపట్నంలో జరిగిన ఘటనపైనా సిట్ పరిధిలోకి తేవాలా..వద్దా..అనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్నారట అధికారులు మరోవైపు తాడిపత్రి ఘటనలో డీఎస్పీ చేతన్య తన పరిధి దాటి వ్యవహరించారని భావిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు. ఈ కోణంలో సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉందంటున్నారు. ప్రతి ఘటన పైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వివిధ ఘటనల్లో పోలీస్ అధికారుల వైఫల్యం కన్పించడంతో ఇప్పటికే బాధ్యులపై కేంద్ర ఎన్నికల కమిషన్ (సీఈసీ)వేటు వేసింది.సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో సిట్ యుద్ధప్రతిపాదిక రంగంలోకి దిగుతుంది.ఘర్షణలకు బాధ్యులతో పాటు,అల్లర్లు చెలరేగడానికి కారణాలపై రెండు రోజుల లోపే నివేదికను అందించే దిశలో విచారణ నిర్వహిస్తుంది.

# పాలనపై 'ఇసి' స్వారీ!

>> వదులుకోలేక నిబంధనలను పక్కనపెట్టి వ్యవహరించారు. దీని ప్రభావం వల్ల ఎన్నికల తరువాత అల్లర్లు చెలరేగాయి. అదుపు చేయని పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉన్న డిజిపి, సిఎస్‌లను న్యూఢిల్లీకి పిలిపించుకుని రాష్ట్రంలో పోలీసులు, అధికారుల పనితీరు పట్ల అసంతృప్తిని, అసహనాన్ని ఎన్నికల కమిషన్ వ్యక్తం చేసింది. అల్లర్లకు జరిగిన బాధ్యులను అదుపులో తీసుకోవడంతో పాటు వారికి సహకరించిన పోలీసులపై చర్యలకు ఉపక్రమించాలని సీరియస్ వార్నింగ్ ఇచ్చి పంపింది. ఎన్నికల కమిషన్ చేసిన కర్తవ్య బోధతో సిఎస్, డిజిపిలు రాజకీయాలకు అంటకాగుతున్న పోలీసులు, అధికారులపై కొరడా ఝులిపించారు. దీనితో పల్నాడు ఎస్పీ బిందు మాధవ్‌ను సస్పెండ్ చేస్తూ సిఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం ఎస్పీ అమిత్ బర్దర్‌ను కూడా గురువారం పొద్దుపోయిన తరువాత సస్పెండ్ చేశారు. సస్పెన్షన్లకు గురైన పల్నాడు, అనంతపురం ఎస్పీలను హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లవద్దని హెచ్చరిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక పల్నాడు కలెక్టర్ శివశంకర్‌ను శుక్రవారం బదిలీ చేశారు. తక్షణం ఆయన సాధారణ పరిపాలనా విభాగానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. పల్నాడు జాయింట్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్‌ను కూడా బదిలీ చేశారు. పల్నాడు జిల్లా గురజాల డిఎస్పీ పల్లపురాజు, నరసరావుపేట డిఎస్పీ బిఎస్ఎన్ వర్మ, ఎస్బీ సిఐ ప్రభాకర్‌రావులపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇదే జిల్లాలో పనిచేస్తున్న కారంపూడి ఎస్ఐ రామాంజనేయులు, నాగార్జునసాగర్ ఎస్ఐ కొండారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ బాలానాగిరెడ్డి, తిరుపతి జిల్లా డిఎస్పీ సురేందర్‌రెడ్డి, తిరుపతి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎం.భాస్కర్‌రెడ్డి, సిఐ రాజశేఖర్, అలిపిరి సిఐ రామచంద్రారెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పల్నాడులో పోలీసులను సస్పెండ్ చేయడంతో పరిస్థితి తమ చేయి దాటిపోయిందని గ్రహించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు అజ్ఞాతంలోకి వెళ్లి పోయారు. ఎమ్మెల్యే భద్రత కోసం కేటాయించిన గన్‌మెన్‌లకు కూడా విషయం తెలియకుండా వారు వెళ్లిపోయారు. దీనితో గన్‌మెన్‌లు పిన్నెల్లి సోదరులు కనిపించడం లేదని పై అధికారులకు సమాచారం అందించారు. అల్లర్లు చెలరేగిన ప్రాంతాల్లో 144 నిషేధాజ్ఞలను అమలుచేస్తున్నారు. ప్రధానంగా కారంపూడి, తిరుపతి, తాడిపత్రిలో జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ తీవ్రస్థాయిలో స్పందించింది. స్థానిక పోలీసులతో పాటు కేంద్రబలగాలను సైతం ఆయా ప్రాంతాల్లో మోహరింపచేశారు, ఈ మూడు ప్రాంతాల్లో జరిగిన దాడులు స్థానిక పోలీసుల కనుసన్నల్లో జరిగాయని ఈసీ అభిప్రాయపడింది. ముందు సమాచారం తెలిసినా పోలీసులను అప్రమత్తం చేయలేదని స్పెషల్ బ్రాంచ్ అధికారులపై వేటు వేశారు. అల్లర్లు జరుగుతున్నా స్థానిక పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని ఈసీ సీరియస్‌గా ఉంది. రాష్ట్రంలో జరిగిన అల్లర్లకు స్థానిక పోలీసులు, జిల్లా స్థాయి అధికారులను బాధ్యులుగా పేర్కొంది. సకాలంలో స్పందించి ఉంటే అల్లర్లు తీవ్రరూపం దాల్చేవి కావని ఎన్నికల కమిషన్ న్యూఢిల్లీకి వచ్చిన సిఎస్, డిజిపిల ముందు అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను గృహనిర్బంధంలో ఉంచారు. మరోపక్క తిరుపతిలో ఘటనకు బాధ్యులుగా పేర్కొంటూ 11 మంది అరెస్ట్ చేశారు. ఈ అల్లర్లకు కారణమైన కీలక నేతలను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధం చేశారు. కడప, బద్వేలు, చిత్తూరు ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరింపచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై నేరుగా ఎన్నికల కమిషన్ దృష్టి సారించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఎన్నికల కోడ్ వచ్చే నెల మొదటి వారం వరకు కొనసాగడంతో ఎన్నికల కమిషన్ పరిధిలోనే రాష్ట్రంలోని అధికార యంత్రాంగం విధులు నిర్వహించవలసి ఉంది. దీనితో ఏ క్షణంలో ఎలాంటి ఉత్తర్వులు వెలువడతాయో అన్న భయంతో పోలీసులు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా చట్టానికి లోబడి విధులు నిర్వహిస్తున్నారు,




శుక్రవారం యుపిలోని హమీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# చంద్రబాబువన్నీ పగటి కలలే..

>> చేసానని అనుకుంటేనే ఓటు వేయమని అడిగారన్నారు.తనకు ప్రజలే ప్రచారకర్తలను,లబ్ధిదారులే స్టార్ క్యాంపెనయిర్‌లను స్పష్టం చేసారన్నారు.అందుకే జనం తమ ప్రియతమ నాయకుడిని గెలిపించుకోవడానికి పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారని తెలిపారు.టీడీపీ ఓటమి భయంతో సంది ప్రేలాపనలు చేస్తుందన్నారు.తమ ఎన్నికల ప్రణాళికను జనం విశ్వసించారన్నారు.నవరత్నాలు ప్లస్‌కు మంచి ఆదరణ ఉందన్నారు.చంద్రబాబు ఎన్నికల ప్రణాళిక ప్రజలను చేరలేదన్నారు.ఏపీలో మరో పర్యాయం సీఎంగా జగన్ జూన్ 4 తరువాత ప్రమాణస్వీకారం చేయనున్నారని దీమా వ్యక్తం చేసారు. మేము ప్రజలను నమ్ముకున్నాం,గెలుస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికి దింపుడు కల్లెం ఆశలతో వ్యవహరిస్తోందన్నారు.ఎన్ని సీట్లయితే నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకున్నామో ఆ దిశలో విజయాలు సాధిస్తామన్నారు.

# కుట్రదారు కేజ్రీవాల్

>> సంజయ్ సింగ్‌లను కూడా అరెస్టుచేసింది. ఆప్ పార్టీని నిందితులుగా చేర్చడంవల్ల పార్టీ అనేక సమస్యలు ఎదుర్కోనాల్సి ఉంటుంది. ఇపుడు ఇడి ఛార్జిషీటులో ఆప్‌ను పేర్కొనడం ద్వారా ఎన్నికల సంఘానికి కూడా లేఖరాసి ఆమ్ ఆద్మీపార్టీ గుర్తింపును రద్దుచేయాలని కోరే ప్రమాదం ఉంది. అలాగే పార్టీ ఆస్తులను కూడా జప్తుచేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఎంపి స్వాతి మలివాల్ వివాదాన్ని ఎదుర్కొంటున్న పార్టీకి ఈ పరిణామాలు మరింత చేటుతెస్తున్నాయి. కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ సిఎం నివాసంలోనే ఎంపి మలివాల్‌పై చేయిచేసుకుని ఛాతిపైనా, పొట్టలోనా పిడిగుద్దులు గుద్దినట్లు స్వాతి పోలీసులకు ఫిర్యాదుచేసింది. నిజానికి గత ఏడాది అక్టోబరులోనే ఆప్ పార్టీని నిందితునిగా చేర్చే అంశంపై సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కిక్‌బ్యాక్స్ అందాయని ఇడి నిర్దిష్టంగా ఆరోపిస్తున్న తరుణంలో ఆ పార్టీని కూడా ఎందుకు ఛార్జిషీటులో చేర్చలేదని ప్రశ్నించింది. ఇడి అధికారులు దాఖలుచేసిన అభియోగపత్రం ప్రకారంచూస్తే ఈకుంభకోణంలో మొత్తం కిక్‌బ్యాక్స్ అన్నీ కూడా రాజకీయ పార్టీకి చేరాయని, అయితే ఆపార్టీని ఇప్పటివరకూ నిందితునిగా ఈ కేసులో చేర్చలేదని, మీరు చెపుతున్నదాన్నిబట్టిచూస్తే రాజకీయ పార్టీకి ఈ కుంభకోణం ద్వారా లబ్ధి చేకూరిందని చెపుతున్నారని జస్టిస్ సంజీవ్‌ఖన్నా, ఎస్‌వి భట్టిలు పేర్కొన్నారు. మా అభిప్రాయం ఏ రాజకీయ పార్టీని అయినా ఈకేసులో ఇరికించాలనేది మా ఉద్దేశ్యం కాదని తర్వాత సుప్రీం స్పష్టంచేసింది. కేజ్రీవాల్ అరెస్టును సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ జస్టిస్ స్వరణకాంత శర్మ మాట్లాడుతూ రాజకీయ పార్టీని కూడా మనీలాండ రింగ్ నిరోధక చట్టంపరిధిలోనికి తీసుకురావచ్చని చట్టంలో ఉందన్నారు. ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్2(ఎఫ్) ప్రకారం రాజకీయ పార్టీ అంటే కొందరు వ్యక్తుల సమూహం లేదా కొందరు వ్యక్తులు చట్టపరంగా ఏర్పాటుచేసుకున్న సంఘంగా పేర్కొన్నదని గుర్తుచేసారు. పిఎంఎల్ఎ చట్టం సెక్షన్ 70 ప్రకారం కంపెనీ కూడా కొందరు వ్యక్తుల సమూహమేనని ఆమె స్పష్టంచేసారు. ఈ కోణం నుంచి చూస్తే ఆప్ పార్టీని కూడా నిందితునిగా చేర్చే వెసులుబాటు ఉండటంతనే ఇడి సమగ్ర చర్చల అనంతరం ఆప్‌ను నిందితునిగా ఛార్జిషీటులో చేర్చింది.

# ఆగస్టు 15 కల్లా రుణమాఫీపై స్పెషల్ ఫోకస్

### రాష్ట్ర ఆదాయం,వనరుల పెంపుపై కసరత్తు

### మేడిగడ్డ, అన్నారం మరమ్మతులపై చర్చ

### నేడు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** రాష్ట్ర కేబినెట్ సమావేశం శనివారం సచివాలయంలో జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. ప్రభుత్వ శాఖలు వివిధ అంశాలపై వివరాలను అధికారులు సిద్ధం చేస్తున్నాయి. సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదేళ్ల పూర్తి కానున్నందున పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లోని వందకు పైగా ఆస్తుల విభజన అంశాలతో పాటు హైదరాబాద్‌లో ఏపికి కేటాయించిన భవనాల స్వాధీనం,బకాయిల వివాదాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేస్తున్న ఆర్థిక శాఖ శనివారంనాడు కేబినెట్ ముందు పెట్టనుంది. ఏపీతో చర్చించేందుకు కమిటీ ఏర్పాటు చేసి కొన్ని అంశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విభజన చట్టంలోని హెడ్ క్వార్టర్స్ అనే పదానికి రెండు రాష్ట్రాలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేవలం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని మాత్రమే హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని తెలంగాణ అంటుండగా.... హైదరాబాద్‌లోని సదరు కార్పొరేషన్ అన్ని కార్యాలయాలు, భవనాలను హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. ఈ వివాదాన్ని ముగించేందుకు కేంద్ర ప్రభుత్వం హెడ్ క్వార్టర్స్ అన్న పదానికి స్పష్టతనిస్తూ తెలంగాణ వాదనను సమర్థించగా, ఏపీ దీన్ని అంగీకరించలేదు. ఇలా రెండు రాష్ట్రాల మధ్య వివిధ అంశాలకు సంబంధించిన భిన్నమైన అభిప్రాయాలు ఉండటంతో అవి అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వీటిపైనే శనివారం జరగనున్న భేటీలో చర్చించనున్నారు.

**రైతు రుణమాఫీపై స్పెషల్ ఫోకస్..** రైతు రుణమాఫీపై కూడా మంత్రి మండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చినందున,ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరాల్సిందేనని సిఎం చెబుతున్న నేపథ్యంలో దాని కోసం నిధుల సమీకరణ,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. సుమారు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీకి సుమారు రూ.32,000 కోట్ల నిధులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంతో పాటు విధివిధానాలపై అధికారులకు మంత్రివర్గం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. రానున్న ఖరీఫ్ పంటల ప్రణాళికపై కూడా కేబినెట్‌లో చర్చ జరగనుంది. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,రైతులకు అవగాహన కార్యక్రమాలపై చర్చించే అవకాశం ఉంది.

**రాష్ట్ర ఆదాయం పెంపుపై కసరత్తు** రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు వనరుల సమీకరణ,ప్రత్యామ్నాయ నూతన మార్గాల అన్వేషణపై కేబినెట్ చర్చించనుంది. గురువారం సిఎం రేవంత్‌రెడ్డి వాణిజ్య పన్నులు,ఎక్సైజ్,గనులు,తదితర శాఖలతో సమావేశం నిర్వహించి. బడ్జెట్ అంచనాల మేరకు ఆదాయాన్ని సాధించాలని స్పష్టం చేశారు. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి సన్నాహాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. విద్యార్థుల నమోదు, పాఠ్య పుస్తకాలు,యునిఫాంల పంపిణీ, విద్యా సంస్థల్లో వసతులపై చర్చించనున్నారు.పాఠశాల,కళాశాల,ఉన్నత విద్యా శాఖలు, ఇంటర్ బోర్డు వివిధ అంశాలపై నివేదికలు సిద్ధం చేశాయి.

**మేడిగడ్డ నివేదికపై చర్చ :** కుంగిపోయిన మేడిగడ్డ,అన్నారం బ్యారేజీలపై జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సమర్పించిన మధ్యంతర నివేదికలపై చర్చించి మరమ్మతులపై ఏం చేయాలో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. నివేదికలోని సిఫార్సులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. వర్షాకాలంలో బ్యారేజీకి మరింత నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించనున్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:17/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 622140
2nd Prize Rs.7000/- 99086
3rd Prize Rs.3500/-
05518 06974 30207 34280 34966
37072 64608 68458 68821 78370
4th Prize Rs.200/-
0216 0461 0790 1015 1313 1376 5381
8199 8581 9626
5th Prize Rs.100/-
1319 2507 2842 4272 7353 8056 8748
8850 8901 9812
6th Prize Rs.50/-
0138 1655 2629 3604 5073 7818 9144
0145 1728 2656 3685 5167 7821 9156
0147 1731 2664 3692 5284 7822 9187
0312 1743 2809 3831 5555 7948 9277
0345 1792 2831 3916 5581 8224 9290
0422 1849 2894 4117 5600 8227 9478
0579 1956 2937 4220 5866 8234 9493
0742 2033 2968 4339 6114 8523 9708
1020 2099 2989 4349 6296 8547 9936
1135 2163 3005 4394 6304 8570 9969
1285 2275 3035 4421 6359 8571
1350 2306 3046 4518 6384 8630
1410 2318 3157 4526 6470 8763
1466 2532 3260 4833 6798 8861
1472 2621 3408 4845 7723 9103

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 335677
2nd Prize Rs.7000/- 86477
3rd Prize Rs.3500/-
09769 10714 19504 35644 36053
47127 50956 75677 82070 83202
4th Prize Rs.200/-
0336 2515 3256 4377 5646 5830 6233
6815 7383 9878
5th Prize Rs.100/-
1288 2572 5341 5479 5947 6113 7224
7895 8051 9331
6th Prize Rs.50/-
0003 1829 2808 4085 5204 7173 9032
0108 1833 2929 4170 5344 7432 9261
0266 1868 2938 4184 5384 7441 9335
0488 1939 2977 4215 5558 7550 9344
0500 1998 2991 4233 5652 7624 9346
0603 2027 3408 4411 5724 7710 9435
0660 2123 3463 4635 5817 7929 9496
0846 2242 3493 4689 5866 7942 9715
1322 2283 3579 4872 6120 7975 9790
1343 2316 3766 4878 6285 8081 9928
1455 2424 3848 4937 6382 8443
1669 2562 3868 4944 6631 8549
1710 2658 3898 4958 6850 8621
1776 2730 4005 5014 6857 8858
1828 2746 4047 5038 7088 8963

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:17/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 582443
2nd Prize Rs.7000/- 03446
3rd Prize Rs.3500/-
11610 15606 31676 37847 53010
57546 70911 72938 78574 85079
4th Prize Rs.200/-
0726 0795 0975 1078 1520 5362 6056
6749 6798 8621
5th Prize Rs.100/-
0877 0926 1797 2760 2996 4115 5040
6449 9811 9899
6th Prize Rs.50/-
0018 1432 3244 4797 6350 7609 9116
0042 1466 3246 5003 6368 7820 9317
0258 1484 3666 5022 6477 7873 9448
0262 1509 3685 5033 6481 8001 9492
0308 1528 3789 5340 6602 8107 9509
0361 1686 3947 5369 6655 8154 9669
0367 2016 3964 5610 6769 8184 9823
0386 2189 4028 5628 6774 8208 9873
0402 2381 4289 5643 6947 8232 9904
0579 2402 4381 5667 7066 8295 9989
0596 2416 4389 5813 7139 8379
0722 2533 4507 6000 7325 8576
0793 2826 4622 6103 7364 8689
0855 2895 4669 6157 7409 8877
1254 2985 4775 6205 7527 8879

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 254845
2nd Prize Rs.7000/- 33073
3rd Prize Rs.3500/-
06607 09976 16003 34711 36560
47528 61950 65307 71294 96705
4th Prize Rs.200/-
1088 1923 2857 2908 5463 8598 8994
9347 9717 9804
5th Prize Rs.100/-
0114 0555 3807 4043 4205 5467 5974
6172 7564 7757
6th Prize Rs.50/-
0036 2643 4253 5713 6910 7767 9334
0136 2727 4362 5834 7025 7989 9402
0428 2766 4447 5963 7179 8222 9460
0602 2943 4458 6049 7236 8257 9670
0617 3001 4617 6157 7271 8344 9748
0623 3036 4775 6186 7297 8592 9753
1064 3388 5160 6252 7336 8631 9824
1158 3429 5214 6273 7343 8658 9836
1448 3666 5215 6316 7401 8691 9842
1501 3669 5269 6339 7411 8728 9882
1781 3747 5314 6427 7439 8793
1980 3765 5458 6613 7554 8839
2054 3947 5517 6712 7580 8853
2147 4022 5522 6753 7650 9219
2254 4171 5640 6808 7735 9330

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:17/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 342161
2nd Prize Rs.7000/- 32465
3rd Prize Rs.3500/-
00193 00214 07136 18729 21555
36402 45959 59903 85492 95595
4th Prize Rs.200/-
0456 0561 4032 4080 4371 6938 7645
8348 8634 9286
5th Prize Rs.100/-
0999 1353 1416 2512 3350 4500 6782
6986 8936 9243
6th Prize Rs.50/-
0040 2069 3613 4656 6042 7666 9133
0362 2218 3645 4756 6176 7744 9341
0443 2274 3679 4781 6200 7821 9510
0732 2329 3774 4882 6272 8152 9591
0834 2543 3797 4967 6338 8185 9643
0909 2587 4214 5094 6417 8228 9654
1195 2639 4237 5509 6537 8357 9927
1216 3010 4262 5606 6891 8375 9943
1250 3024 4272 5615 6911 8386 9970
1263 3049 4497 5744 6920 8475 9986
1277 3208 4513 5817 6936 8498
1317 3249 4515 5820 7414 8523
1531 3320 4534 5895 7441 8604
1677 3390 4641 5923 7590 8669
1929 3392 4647 5992 7600 8899

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 469958
2nd Prize Rs.7000/- 45451
3rd Prize Rs.3500/-
15342 16508 21313 23521 25646
29780 39136 59118 80739 92690
4th Prize Rs.200/-
0597 1039 1813 2880 2991 3694 3924
5763 6244 9159
5th Prize Rs.100/-
1625 3648 6881 7399 7717 8793 8968
8989 9315 9359
6th Prize Rs.50/-
0022 2059 3727 5071 6388 7627 9019
0026 2111 3752 5076 6410 7700 9060
0043 2191 4000 5294 6501 7757 9189
0130 2380 4029 5491 6531 8130 9408
0265 2421 4053 5514 6644 8181 9609
0475 2478 4060 5553 6700 8200 9730
0715 2611 4083 5574 7026 8303 9741
0753 2706 4113 5601 7143 8366 9772
0931 2762 4183 5675 7248 8384 9778
0970 3195 4315 5767 7252 8480 9791
1190 3218 4347 5834 7351 8550
1274 3272 4420 5841 7433 8571
1447 3452 4696 5914 7490 8809
1623 3459 4809 6114 7496 8868
1774 3492 4988 6162 7532 9011

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:17/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 659282
2nd Prize Rs.7000/- 06108
3rd Prize Rs.3500/-
07256 24085 38346 47593 58156
73211 85872 94555 95442 95923
4th Prize Rs.200/-
0148 1212 1653 3256 3783 4398 7574
7831 8528 8856
5th Prize Rs.100/-
1138 1920 2530 2804 3574 5165 6711
6880 7772 9651
6th Prize Rs.50/-
0183 1416 2953 4098 5566 6821 8225
0229 1549 2992 4257 5571 6837 8290
0341 1638 3083 4527 5710 6841 8382
0368 1789 3089 4909 5741 7172 8646
0454 1827 3197 4978 5845 7193 9108
0576 1942 3206 5071 5883 7242 9125
0809 1946 3440 5172 5969 7275 9406
0835 1995 3525 5257 6058 7366 9926
0998 2135 3540 5361 6282 7513 9945
1036 2199 3608 5367 6289 7598 9955
1178 2249 3665 5408 6323 7621
1242 2368 3716 5434 6439 7700
1269 2523 3829 5437 6660 7743
1309 2693 3869 5445 6687 7837
1392 2854 4055 5563 6785 8054

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 893717
2nd Prize Rs.7000/- 02954
3rd Prize Rs.3500/-
10209 12364 29471 32513 38402
47672 75869 84040 89405 95436
4th Prize Rs.200/-
1278 3468 5386 5672 6163 6699 7102
7361 7515 8389
5th Prize Rs.100/-
0203 0489 1105 1118 4087 4429 4533
4988 6031 9284
6th Prize Rs.50/-
0001 1491 3576 5059 6384 7567 8616
0315 1549 3729 5070 6421 7659 8621
0444 1928 3806 5248 6439 7731 8726
0554 2314 3902 5417 6533 7741 8948
0567 2425 3975 5582 6585 7788 9039
0807 2530 3991 5645 6729 7864 9099
1028 2576 4039 5681 6733 7914 9194
1069 2783 4135 5843 6796 7973 9540
1120 2855 4310 5849 6809 8093 9606
1133 2950 4335 5852 6939 8285 9754
1284 2978 4380 5875 7103 8349
1443 2980 4386 6130 7129 8467
1463 3045 4412 6179 7196 8509
1470 3082 4633 6247 7500 8515
1477 3346 4911 6339 7552 8604

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:17/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 644418
2nd Prize Rs.7000/- 28238
3rd Prize Rs.3500/-
06349 13227 53341 53473 58501
59022 66801 75496 77311 81763
4th Prize Rs.200/-
1583 3047 3056 3563 3632 4076 4578
7534 7770 9553
5th Prize Rs.100/-
0092 1911 2056 4237 5206 6481 7958
8049 9117 9143
6th Prize Rs.50/-
0061 1585 3370 4724 5917 7315 8887
0248 1673 3402 4796 6016 7338 9009
0288 1845 3646 5000 6172 7553 9057
0407 1902 3773 5092 6323 7645 9094
0421 2234 3801 5108 6328 7861 9342
0619 2297 3807 5199 6402 7885 9373
0630 2302 4065 5334 6407 8053 9641
0661 2360 4136 5357 6434 8127 9682
0672 2624 4187 5363 6476 8138 9742
0726 2718 4305 5434 6543 8296 9919
0804 2733 4474 5439 6562 8419
0856 2761 4487 5554 6810 8539
0886 2778 4536 5609 7058 8639
1497 2787 4560 5617 7166 8698
1557 2873 4651 5909 7245 8848

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 482353
2nd Prize Rs.7000/- 72168
3rd Prize Rs.3500/-
01166 06422 39896 50463 54222
59461 77922 85594 95165 97043
4th Prize Rs.200/-
0836 0848 0849 2263 3664 4175 4920
5871 6112 8790
5th Prize Rs.100/-
0788 1248 1571 2257 3563 5539 6316
6796 9423 9745
6th Prize Rs.50/-
0290 2327 3399 4938 7245 8291 9378
0424 2335 3619 5000 7278 8310 9405
0484 2408 3883 5014 7370 8523 9436
0489 2468 3909 5123 7427 8526 9465
0521 2515 4025 5374 7479 8554 9658
0779 2594 4295 5603 7523 8636 9677
0888 2692 4369 5684 7524 8718 9682
0896 2699 4460 5811 7594 8926 9793
1011 2733 4478 6117 7755 8966 9927
1038 2762 4518 6234 7844 8974 9979
1355 2835 4534 6244 7861 8983
1600 2898 4539 6814 7970 8993
1739 2935 4552 6857 8074 8994
1897 3209 4631 7082 8136 9026
2017 3352 4752 7216 8181 9370

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:17/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 859463
2nd Prize Rs.7000/- 83243
3rd Prize Rs.3500/-
15634 26948 37278 48712 59929
61263 72209 83475 94219 94419
4th Prize Rs.200/-
1013 1651 1661 3155 3440 4859 6704
6995 7020 7926
5th Prize Rs.100/-
0100 1568 2073 5367 5559 5727 5850
8177 8627 8678
6th Prize Rs.50/-
0238 1975 3036 4621 5722 7282 8496
0370 2092 3074 4689 5778 7302 8608
0384 2106 3271 4708 6060 7491 8642
0532 2140 3298 4854 6091 7506 8656
0535 2191 3418 4864 6280 7538 8745
0640 2252 3429 5018 6349 7629 8789
0731 2253 3467 5020 6504 7677 8983
0820 2262 3504 5088 6629 7994 9079
1036 2350 3748 5171 6635 8040 9412
1042 2419 3759 5212 6669 8045 9478
1187 2443 4003 5314 7046 8138
1674 2594 4277 5403 7070 8232
1797 2618 4462 5522 7073 8245
1890 2713 4466 5625 7241 8353
1932 2736 4469 5646 7246 8470

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 647120
2nd Prize Rs.7000/- 71876
3rd Prize Rs.3500/-
14381 25456 25905 36315 47607
58321 69191 71307 82159 93248
4th Prize Rs.200/-
0279 3218 5308 6522 6837 8055 8322
8910 9169 9582
5th Prize Rs.100/-
2439 3511 3653 4142 5047 5058 6309
7073 7221 9785
6th Prize Rs.50/-
0172 1419 2510 4818 6013 7157 9015
0291 1519 2836 4937 6128 7292 9030
0558 1567 2941 5072 6237 7450 9471
0705 1714 2990 5171 6342 7512 9503
0769 1716 3039 5191 6416 7812 9543
0881 1719 3135 5262 6559 7826 9630
0931 1849 3193 5365 6622 7831 9722
0936 1852 3321 5444 6704 8078 9796
0993 1972 3440 5503 6744 8187 9806
0999 2019 3813 5528 6764 8333 9838
1129 2126 3890 5546 6801 8405
1148 2148 3903 5552 6974 8437
1198 2270 3926 5614 7067 8648
1245 2303 4297 5918 7096 8668
1269 2484 4793 5927 7104 8969

# టిఎస్ కాదు..టిజి

### ఇక అన్ని ఆధికారిక వ్యవహారాలకూ అదే

### టిజిపిఎస్సీ, టిజీఆర్టీసీగా మార్పు చేయాలి

### తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం,ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకూ వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణం ఇది అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపైన టిఎస్ అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా టీజీ అని మార్చుకునేలా మే 31వ తేదీని డెడ్‌లైన్‌గా విధించారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. వెబ్‌సైట్లతోపాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు,రిపోర్టులలో ఇకపైన 'టీజీ' పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం టీజీ అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలుగా అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్ట్‌మెంట్ల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పర్యవేక్షించాలని సిఎస్ పేర్కొన్నారు. 'టీజీ' అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని ఆదేశించారు. అధికారులు వాడే లెటర్‌హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్లు,నేమ్ బోర్డులు,వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారు. దీంతో ఇప్పటి వరకూ టిఎస్పీఎస్సీ(తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్),టిఎస్ ఆర్టీసీ(తెలంగాణ స్టేట్ ఆర్టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టిజిపిఎస్సీ,టిజీఆర్టీసి అనే తీరులో మార్చుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వంలో వివిధ శాఖలు,విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్(ఉత్తర ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టీజీ' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు,విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈనెల 31వ తేదీ కల్లా జిఏడీ జాయింట్ సెక్రటరీ(కోఆర్డినేషన్)కు రాతపూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సిఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల ప్రచారంలో టిఎస్ అనే అక్షరాలను టీజీ అని మారుస్తామంటూ ఆపార్టీ నేతలు హామీ ఇచ్చారు.సిఎం రేవంత్‌రెడ్డి సైతం ఎలక్షన్ కోడ్ అమల్లోకిరావడానికి ముందు అధికారులతో నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర గేయాన్ని, లోగో(ఎంబ్లమ్),తెలంగాణ తల్లివిగ్రహంలో మార్పులు తదితరాలను మార్చనున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అది కార్యరూపం దాల్చింది. ఈనెల 31వ తేదీలోగా రాష్ట్రంలో టిఎస్ అబ్రివేషన్‌తో ఉన్న ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు,ప్రభుత్వ ఏజెన్సీల అబ్రివేషన్ టిఎస్ నుంచి టిజీలోకి మారనున్నది.

## జూరాలకు నీటిని విడుదల చేసిన కర్ణాటక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తితో కర్ణాటక ప్రభుత్వం నీటిని విడుదల చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 18-05-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
దశమి ఉ.11.23, ఉత్తర రా.12.22
వర్జ్యం ఉ.5.25-7.13
దు.ఉ.5.43-7.23
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.15-6.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శ్రమకు తగిన ప్రతి ఫలం దక్కుతుంది.

**వృషభం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**కన్య :** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**మకరం :**వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం :** చేపట్టిన పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**మీనం :** బంధువుల ద్వారా ధన, వస్తు లాభాలు పొందుతారు. క్రయ, విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## అవినీతి ఆరోపణలున్న అధికారులకు ప్రాధాన్యత లేనిపోస్టులు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ల్యాండ్ రెవెన్యూ విభాగం(రాష్ట్ర భూ పరిపాలనశాఖ) కార్యాలయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు అధికారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది.వారిని అంతగా ప్రాధాన్యత లేని పోస్టుల్లోకి మార్చారు. విజిలెన్స్ విభాగం పర్యవేక్షణ అధికారి సీహెచ్ కృష్ణమూర్తి (అడిషనల్ అసిస్టెంట్ కమిషనర్) కి ఎలినేషన్ విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు. ఈయన కొద్దికాలం కిందట వరకు కీలక ఉద్యోగ సంఘం నేతగానూ వ్యవహరించారు. సర్వీసెస్ విభాగంలో ఏఏసీ హోదాలో పనిచేసే డి.రమాదేవిని..కేఆర్ఆర్‌సీ విభాగానికి బదిలీచేశారు. ఉద్యోగుల సర్వీసు వ్యవహారాల్లో ఈ రెండు సెక్షన్లు కీలకం. డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతులు, ఎన్నికల సమయంలో జిల్లాల వారీగా ఎమ్మార్వోలకు పోస్టింగ్, విధుల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ సిబ్బంది, అధికారులకు క్రమశిక్షణ చర్యలు తగ్గించేలా..అసలు లేకుండా చేసేలా..ఈ రెండు సెక్షన్ల అధికారులు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ముడుపులు ఇచ్చినవారికి క్రమశిక్షణ చర్యలో మినహాయింపులు లభించాయని సహచర ఉద్యోగులు, అధికారులు ప్రభుత్వానికి ఫిర్యాదుచేశారు. డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతి కల్పించేందుకు ఎన్నికల సమయంలో హడావుడిగా స్క్రీనింగ్ కమిటీకి ప్రతిపాదనలు పంపే విషయంలో సీనియర్ అధికారులు తీసుకున్న చర్యలు వివాస్పదమయ్యాయి. మరోవంక ఈ కార్యాలయంలోనే అడిషనల్ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్న సీహెచ్ శారదకు విజిలెన్స్, ఎం.వి.రమణకు సర్వీసెస్ విభాగ బాధ్యతలు అప్పగిస్తూ భూ పరిపాలనశాఖ ప్రధాన కమిషనర్ జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. సీనియర్ అధికారులైన..మహాలక్ష్మి, జగన్నాధరావు, దుర్గాప్రసాద్‌ల స్థానాలు కూడా మారాయి.

## రోడ్డుపైనే బాలుడికి సిపిఆర్ చేసి, ప్రాణాలు కాపాడిన వైద్యురాలు



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఓ వైద్యురాలు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ బాలుని నిండు ప్రాణాన్ని కాపాడింది. ఆమె ప్రతిభను, సేవను రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఆ వైద్యురాలి పేరే డాక్టర్ నన్నపనేని రవళి. విజయవాడ అయ్యప్ప నగర్‌కు చెందిన ఆరేళ్ల బాలుడు సాయి(6) ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో.. తల్లిదండ్రులు ఏడుస్తూ పిల్లాడిని భుజంపై పెట్టుకుని ఆసుపత్రికి వెళ్లేందుకు పరుగులు పెడుతున్నారు. మెడ్‌సీ ఆసుపత్రిలో ప్రసూతి వైద్య నిపుణురాలైన నన్నపనేని రవళి అదే సమయంలో అటుగా వస్తూ, వారిని గమనించారు. ఏమైందని ఆమె అడగటంతో తల్లిదండ్రులు విషయం చెప్పారు. ఉలుకూ పలుకూ లేకుండా ఉండటంతో రోడ్డు మీదే చిన్నారికి సీపీఆర్ అందించారు. వృత్తి ధర్మం పై అత్యంత బాధ్యతను కలిగిన వైద్యురాలి కృషి ఫలించడంతో ఆ బాలుడు మళ్లీ ఊపిరి తీసుకున్నాడు. విజయవాడలో చోటుచోసుకున్న ఈ ఆసక్తికర ఘటన ఆలస్యంగా వీడియో రూపంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. వైద్యురాలిగా మంచి బీజీగా ఉండే రవళి, బాలుని పరిస్థితిని గమనించి తన కెందుకులే అనుకోకుండా తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించింది. బాలుడిని పరీక్షించి అక్కడే రోడ్డుపైనే పడుకోబెట్టమని చెప్పారు. అనంతరం కార్డియో పల్మోనరీ రిససిటేషన్(సీపీఆర్) చేయడం ప్రారంభించారు. ఒకవైపు డాక్టర్ రవళి బాలుడి ఛాతిపై చేతితో ఒత్తుతూ..అక్కడున్న మరో వ్యక్తిని నోటితో గాలి ఊదమని సూచించారు. దాదాపు ఏడు నిమిషాలు ఈ ప్రక్రియ సాగింది. బాలుడి స్పృహలోకి వచ్చాడు. వెంటనే బాలుడిని దగ్గరలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లారు. ఆసుపత్రికి వేళ్లే మార్గంలోనూ బాలుడికి శ్వాస సరిగ్గా అందేలా.. తలను కొద్దిగా కిందకి ఉంచి పడుకోబెట్టి తీసుకెళ్లమని సూచించారు. ఆసుపత్రికి వెళ్లిన తర్వాత చికిత్స ఆరంభించగా పూర్తిగా కోలుకున్నాడు. 24గంటలు పరీక్షించి అనంతరం సీటీ స్కాన్ చేస్తే ఎలాంటి సమస్య లేదని గుర్తించి ఇంటికి పంపించారు. బాలుడి ప్రాణాలు కాపాడిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఆ వైద్యురాలిని అందరూ మెచ్చుకుంటున్నారు.

మరో విషయం గుండెపరంగా తగిన చలనం లేని స్థితిలో ఇచ్చే సీపీఆర్ చికిత్స ప్రతి ఒక్కరు నేర్చుకోవచ్చు, వైద్యరంగానికే కాకుండా యువతీ, యువకులకు ప్రభుత్వం సీపీఆర్‌పై ఉచితంగా చికిత్సను అందించి ధృవీకరణ పత్రం ఇస్తుంది.

## తెలుగు రాష్ట్రాల నుంచి హజ్ యాత్రకు 11,809 మంది యాత్రికులు

**గుంతకల్లు రైల్వే, మే 17 ప్రభాతవార్త** రానున్న జూన్ మాసంలో జరుగనున్న హజ్-1445 యాత్రకై తెలుగు రాష్ట్రాల నుంచి సౌదీ అరేబియాకు మొత్తం 11,809 మంది యాత్రికులు వెళ్తున్న కేంద్ర హజ్ కమిటీ ఆఫ్ ఇండియా వర్గాలు తెలిపాయి. జూన్ 13 నుంచి 17 వరకు జరిగే హజ్ యాత్రకు హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మదీనాకు ఈ నెల 08 నుంచి శుక్రవారం వరకు మొత్తం 22 విమానాలలో 2,648 మంది యాత్రికేలు హజ్‌యాత్రకు బయల్దేరి వెళ్లారు. అలాగే ఈ నెల 18న రెండు విమానాలలో 568 మంది, ఈ నెల 21న 279 మంది, ఈ నెల 22న రెండు విమానాలలో 578 మంది, ఈ నెల 23న మూడు విమానాలలో 857 మంది, ఈ నెల 24న, ఒక విమాన సర్వీసులో 289 మంది, ఈ నెల 25న, రెండు విమానాలలో 578 మంది యాత్రికు లు కలిపి మొత్తం 38 విమాన సర్వీ సులలో పదివేల తొమ్మిది వందల అరవై నా లుగు మంది యా త్రికులు హైదరా బాద్ నుంచి మదీ నాకు వెళ్తుండగా, ఆం ధ్రప్రదేశ్‌లోని గ న్నావరం విమా నాశ్రయం నుంచి జెద్దా పట్టణానికి ఈ నెల 27, 28 తేదీల్లో ప్రతి ఒ క్కొక్క విమాన సర్వీసులో 322 చొప్పున మొత్తం 644 మంది, ఈ నెల 29న చివరి సర్వీసులో మరో 201 మంది కలిపి ఉభ య తెలుగు రాష్ట్రా ల నుంచి మొత్తం 41 విమాన సర్వీ సులలో 11,809 మంది యాత్రికులు రానున్న జూన్‌లో జరుగనున్న హజ్ యాత్రలో పాల్గొననున్నారు. వీరు కాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ ద్వారా కూడా మరికొంత మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్తున్నట్లు సమాచారం.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన** (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ బార్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు & శ్రీ బొడ్డేపల్లి ప్రవీణ్ కుమార్,** ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047. **శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు, తండ్రి : అక్కయ్య (మేనేజింగ్ పార్ట్‌నర్ & వ్యక్తిగత హామీదారు),** ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047. **శ్రీ బొడ్డేపల్లి ప్రవీణ్ కుమార్ (మేనేజింగ్ పార్ట్‌నర్ & వ్యక్తిగత హామీదారు),** ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047. **శ్రీమతి బొడ్డేపల్లి రత్నం (వ్యక్తిగత హామీదారు), భర్త : శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు,** ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047. వారు **తేది.18-01-2024** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.4,26,09,124/-** (అక్షరాల నాలుగు కోట్ల ఇరవై ఆరు లక్షల తొమ్మిది వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.18-01-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002 నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.16-05-2024న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.18-01-2024** నాటికి **రూ.4,26,09,124/-** (అక్షరాల నాలుగు కోట్ల ఇరవై ఆరు లక్షల తొమ్మిది వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**చర మరియు స్థిరాస్తుల వివరములు**

**పార్ట్-1:** హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్ మరియు రావలసిన బకాయిలు.

**పార్ట్-2: ఐటమ్ నెం.ఎ: పార్వతీపురం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.97/2008, తేది.23.01.2008 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి:** సమాన తనఖాలో గల విజయనగరం జిల్లా, పార్వతీపురం సబ్ డివిజన్, పార్వతీపురం మండలం, వెంకంపేట గ్రామం & పంచాయితీ, లక్ష్మీ నగర్ వద్ద ఆమోదం పొందిన లే అవుట్ నెం.06/06, సర్వే నెం.106/1, ప్లాట్ నెం.లు 125,126 & 127లలోని 600 చ॥గ॥ల విస్తీర్ణంలో శ్రీ ఎస్టేట్స్ అను పేరు గల నివాస ఇల్లు పార్వతీపురం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.97/2008, తేది.23.01.2008 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.128, 129 & 130లలోని స్థలం, **దక్షిణం** : ప్లాట్ నెం.124లోని స్థలం, **పడమర** : లే అవుట్ రోడ్డు, **ఉత్తరం:** 25 అ॥ల లే అవుట్ రోడ్డు.

**ఐటమ్ నెం.బి: గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3154/2001, తేది.20.09.2001 ప్రకారం శ్రీమతి బొడ్డేపల్లి రత్నం, భర్త : బొడ్డేపల్లి ఆనందరావు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి** : సమాన తనఖాలో గల జివిఎంసి విశాఖపట్నం, ఎన్ఎడి కొత్త రోడ్డు, గణేష్ నగర్ దగ్గర, గౌరి నగర్ లోని వార్డు నెం.44ఎ, బుచ్చిరాజుపాలెం యొక్క సర్వే నెం.32, అసెస్మెంట్ నెం.73999/1199, డి.నెం.58-13-99/2 లోని 116.07 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనం విశాఖపట్నం, గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3154/2001, తేది.20.09.2001 ప్రకారం శ్రీమతి బొడ్డేపల్లి రత్నం, భర్త : బొడ్డేపల్లి ఆనందరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు** : ఇండియన్ రైల్వేస్‌కు చెందిన ఆస్తి, **దక్షిణం** : ఇండియన్ రైల్వేస్ కు చెందిన స్థలం, **పడమర** : గెడ్డ మరియు ఆ తదుపరి అప్పన్న గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** హక్కుదారులు విడిచిపెట్టిన 10 అ॥ల దారి.

**ఐటమ్ నెం.సి: గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2278/2001, తేది.08.08.2001 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి:** సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం ఎస్ఆర్ఓ, పెందుర్తి మండలం, వేపగుంట గ్రామం, డి.నెం.29-3, సర్వే నెం.28/పి లోని ఫేజ్-1 లే అవుట్, వేపగుంట గ్రామం, వుడా మంజూరు చేసిన ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.ఎ-130 లోని 166.67 చ॥గ॥లు లేదా 139.357 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి మరియు భవనం విశాఖపట్నం, గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2278/2001, తేది.08.08.2001 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.ఎ-131 (ఆర్‌సిసి భవనం డి.నెం.29-2), **దక్షిణం** : ప్లాట్ నెం.ఎ-133, **పడమర** : ప్లాట్ నెం.ఎ-129, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది : 16-05-2024 సం/- అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం


## దుర్గమ్మ సేవలో నగర సిపి రామకృష్ణ

**ఇంద్రకీలాద్రి, మే 17, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శుక్రవారం విజయవాడ సిపి పిహెచ్‌డి రామకృష్ణ దంపతులు దర్శించుకునా న్నరు. వారికి ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మె మంటోలను అధికారులందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన గుంటూరుకు చెందిన ఒంటెద్దు ఓబుళరెడ్డి, ఆయన కుటుంబసభ్యులు రు.1,00,000ల విరాళాన్ని శుక్రవారం ఆలయ అధికారులకు అందించారు. అలాగే విజయవాడకు చెందిన వై బాలకృష్ణ, ఆయన కుటుంబసభ్యులు రు.1,00,116ల విరాళాన్ని అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ ఆలయంలో భక్తులరద్దీ:** దుర్గమ్మను శుక్రవారం సందర్భంగా దర్శించుకోడానికి భక్తులు పెద్దఎత్తున వచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.



విజయవాడ సిపి పిహెచ్‌డి రామకృష్ణ దంపతులకు దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న ఇఓ

## ఆరోగ్యకరమైన అలవాట్లతో హైపర్‌టెన్షన్‌కు చెక్

### స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు

**సచివాలయం. మే 17. ప్రభాతవార్త.** ప్రజలలో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన పెంపొందించి వారిలో హైపర్టెన్షన్ (రక్తపోటు) నివారణకు కృషి చేస్తాం అని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖాధిపతులు, అధికారులు, వైద్య నిపుణులతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు ప్రతిజ్ఞ చేయించారు. వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా మంగళగిరి ఎపిఐఐసి భవనంలోని 6వ ఫ్లోర్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అలవాట్లతో హైపర్టెన్షన్ (రక్తపోటు) కు చెక్ పెట్టవచ్చునని స్పష్టం చేశారు. రక్తపోటు నివారణకు అవసరమైన, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించు కునేందుకు అందుబాటులో ఉన్న ప్రతి వేదికనూ ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

పండ్లు, కాయగూరలు, ముడిధాన్యాలు, ఉప్పు తక్కువగా ఉండే ఆహార పదార్ధాలు వినియోగంతో పాటు క్రమం తప్ప కుండా శారీరక వ్యాయామాలు కొనసాగేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తాం అన్నారు. ప్రజలలో రక్తపోటును నివారించి వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు పునరంకితమవుతాం అనే ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం వ్యాధులపై రూపొందించిన ఫ్లిఫ్ చార్టులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్, డిఎంఇ డాక్టర్.నరసింహ, డిహెచ్ డాక్టర్.పద్మావతి, ఏడి డాక్టర్.

అనిల్ కుమార్, ఎన్‌హెచ్ఎం ఎస్పీఎం డాక్టర్. దుంపల వెంకటరవికిరణ్, ఎన్సీడీ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ శ్యామల, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల్లో 29 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య విద్యా డైరక్టరేట్ (డిఎమ్ఇ)ఆధ్వర్యంలో వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న 29 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు సభ్య కార్యదర్శి ఎం. శీనివాసరావు నేడొక ప్రకటనలో తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన డైరక్టర్ మరియు లేటరల్ ఎంట్రీ ద్వారా ఈ పోస్టుల్ని భర్తీ చేయనున్నట్టు ఆయన తెలిపారు.

ఫేజ్-2 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలలో బ్రాగ్ స్పెషాలటీలలో ఈ పోస్టుల్ని భర్తీ చేస్తామని పేర్కొన్నారు.ఈ పోస్టులకు సంబంధించిన అర్హతా ప్రమాణాలు, సవివరమైన మార్గదర్శకాలు హెచ్‌టిటిపిఎస్:// డిఎమ్ఇ.ఎపి.ఎన్ఐసి.ఇన్ మరియు హెచ్‌టిటిపిఎస్://ఎపిఎమ్ఎస్ఆర్‌బి.ఎపి.జివోవి.ఇన్/ఎమ్ఎస్ఆర్‌బి/ వెబ్‌సైట్ లలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తికలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తుల్నీ ఆన్ లైన్లో ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ లోగా సమర్పిం చాలని ఆయన సూచించారు.ఏపీలో నూతనంగా ఈ విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి వచ్చిన అయిదు వైద్యకళాశాలలు.

అనుబంధ ఆస్ప త్రుల్లో పూర్తి స్థాయిలో పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఇప్పటికే పలు పోస్టులు భర్తీచేసింది.మరి కొన్నిపోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంది.తాజా ఖాళీగా ఉన్న 29 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తోంది.

## ఒఎన్‌జిసి పైప్‌లైన్‌తో గ్రామంలో ఉద్రిక్తత

### ప్రతిఘటించిన రైతులు, రంగంలోకి దిగిన నాయకర్



ఓఎన్‌జిసి అధికారులతో మాట్లాడుతున్న నాయకర్

**ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామంలో ఓఎన్‌జిసి పైప్‌లైన్ పనులను తిరిగి మొదలుపెట్టడంతో గ్రామంలోని రైతులు ప్రతిఘటించారు. శుక్రవారం గ్రామంలో పైప్‌లైన్ నిర్మాణం నిమిత్తం గొట్టాలను సిద్ధంచేసారు. ప్రొక్లైనర్‌తో లైన్ తవ్వే పనులు ప్రారంభించారు దీంతో గ్రామంలోని రైతులు జనసేన రాష్ట్ర నాయకులు బొమ్మిడి నాయకర్ గ్రామ,నియోజకవర్గ జనసేన నాయకులు కలిసి ఓఎన్‌జిసి అధికారులతో మాట్లాడారు.గ్రామాల్లోని నివాసాల మధ్యనుంచి గ్యాస్ పైప్‌లైన్ వెళ్ళడం అత్యంత ప్రమాదకరమని గతంలో పలు గ్రామాలు బుగ్గై ప్రాణనష్టం కూడా జరిగిందని నాయకర్ ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు పునరాలోచన చేయాలని పనులు ఆపాలని కోరారు.జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ సమస్య తీసుకువెళ్ళడం జరిగిందని ఆయన రైతులతో మాట్లాడరన్నారు.పైప్‌లైన్ నిర్మాణం వల్ల గ్రామానికి రక్షణ వుండదన్నారు.ఆకన చంద్రశేఖర్,బందెల రవీంద్ర,పులి భుజంగరావు,యడ్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు కాగా గ్రామంలో జరిగిన అరెస్టులను సిపిఎం నాయకులు ఖడించారు.రైతులకు నష్టపరిహారం చెల్లించాక పైప్‌లైన్ పనులు చేపట్టాలని పోలీస్ బందోబస్తుతో పనులు చేయటం ఓఎన్‌జిసి అధికారులకు తగదన్నారు.

## భోళాశంకరునికి రుద్రాభిషేకాలు, దేవేరికి పసిడి పుష్పాల అభిషేకం

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త** భోళాశంకరుడు విభూదీశుడు.ఆయనకు పాములు,కపాలాలే అలంకారాలు. కానీ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో దేవతలే కాదు ఆలయమంతా బంగారు మయమే.ముఖ్యంగా 2016-2018లో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా పోతుగుంట గురవయ్యనాయుడు సారధ్యంలో దాతలు ముందుకు వచ్చి ఉత్సవ వాహనాలను బంగారువి తయారు చేయించారు.ఆలయంలోని రాతి స్థంభాలకు బంగారు మయం చేసారు. ధ్వజస్థంభాన్ని బంగారు తాపటం చేయించారు. అలాగే 'పరమేశ్వరుని సతి పార్వతి దేవికి' ప్రతి శుక్రవారం బంగారుపుష్పాలతో అభిషేకించటమే కాకుండా, బంగారు చీరతో అలంకరించటం ఆనవాయితిగా వస్తుంది.

**నిత్యోత్సవం కమనీయం:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.




**ఎనలేని మధురానుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతన కల్గుతుంది.

ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు.

ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

## స్ట్రాంగ్ రూమ్ సందర్శించిన పిఠాపురం ఆర్వో

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 17, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి శుక్రవారం జేఎన్టీయూలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన ఈవీఎంలు ఇతర ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును సందర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులతో కలిసి స్ట్రాంగ్ రూముకు వెళ్లి అక్కడి భద్రతా ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.




GOVERNMENT OF INDIA
MINISTRY OF TEXTILES
OFFICE OF THE DEVELOPMENT COMMISSIONER (HANDICRAFTS)
**HANDICRAFTS AWARD 2023**

డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం (హస్త కళలు) అసామాన్య హస్త వృత్తి కళా నిపుణులకు వృత్తి కళా రంగంలో పెంపుదల మరియు అభివృద్ధికి దోహదం చేసే ప్రతిభకు గుర్తింపుగా అత్యున్నత హ్యాండీ క్రాఫ్ట్‌ల అవార్డుల ప్రదానం ప్రకటిస్తున్నారు. అర్హులైన వృత్తి కళా శిల్ప నిపుణుల నుండి ఈ క్రింద పేర్కొన్న అవార్డ్ కేటగిరీల ప్రకారం 2023 హ్యాండీ క్రాఫ్ట్‌ల అవార్డ్‌లకు ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

| అవార్డ్ పేరు | కేటగిరీ | | అవార్డ్‌ల సంఖ్య |
|---|---|---|---|
| శిల్పగురు అవార్డ్ | వృత్తి నిపుణుల కేటగిరీ | | 05 |
| | మహిళలకు ప్రత్యేకంగా | | 01 |
| | మొత్తం | | 06 |
| జాతీయ స్థాయి అవార్డ్ | | | |
| 1 | క్రాఫ్ట్ కేటగిరీ | లోహ తయారీ | 01 |
| | | కలప పని | 01 |
| | | పేము & వెదురు & అటవీ-ఆధారిత ఉత్పత్తి | 01 |
| | | శిలా తయారీ | 01 |
| | | కుమ్మరి, సిరమిక్స్, టెర్రాకొట్టా | 01 |
| | | పెయింటింగ్స్ | 01 |
| | | స్వర్ణాభరణాలు మరియు అత్యంత విలువైన రత్నాలు | 01 |
| | | పేపర్ మేచీ క్రాఫ్ట్‌లు మరియు పేపర్ క్రాఫ్ట్‌లు | 01 |
| | | కళారూపాల వస్త్రాలు | 01 |
| | | చేతితో తయారైన కార్పెట్/రగ్గు/దర్రీలు | 01 |
| | | ఆటవస్తువులు, బొమ్మలు, తోలుబొమ్మలు, క్రీడా సామగ్రి, గాలిపటాలు | 01 |
| | | ముఖ్యమైన కళారూపాలు | 01 |
| | | మహిళా హస్త కళా నిపుణులు | 01 |
| | | 30 ఏళ్ల లోపు యువ హస్త కళాకారులు | 01 |
| | | దివ్యాంగ హస్త కళా నిపుణులు | 01 |
| | | కనుమరుగవుతున్న హస్త కళా రూపాలు | 01 |
| | | గిరిజన హస్త కళాకారులు | 01 |
| 2 | డిజైన్ నవ్య ఆవిష్కరణ | | 01 |
| 3 | స్టార్ట్-అప్ సంస్థలు/ ఉత్పాదన కంపెనీ | | 01 |
| | మొత్తం | | 19 |

2. అర్హతా ప్రమాణాలు, వయస్సు, అనుభవం, దరఖాస్తు ఫారం వగైరాల మరింత సమాచారానికి డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం (హ్యాండీ క్రాఫ్ట్స్) వెబ్‌సైట్ (www.handicrafts.nic.in) 'అడ్వర్‌టైజ్‌మెంట్' క్లిక్‌చే అనుసరించి చూడవచ్చును మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. దరఖాస్తుదారుడు ఏ సమాచారం/ సహాయానికి సమీపంలోని హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ (HSC)ను సంప్రదించవచ్చును.

3. సక్రమంగా నింపిన దరఖాస్తు, అన్ని విధాలా పూర్తి చేసినది, హ్యాండీ క్రాఫ్ట్‌ల ఎంట్రీలు/అవసరమైన డాక్యుమెంట్లతో సహా 20వ జూన్ తేదీ లేటెస్ట్‌గా మీకు సమీపంలోని హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్‌కు దాఖలు చేయవలెను.

cbc 41103/13/0001/2425

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

- స్వామి వివేకానంద

# కల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులెవరు?

ధర్మా ధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకులు అనుసరిస్తున్న వైఖరి. ప్రజా సంక్షేమం అని పదే పదే చెప్పుకునే పెద్దలకు కల్తీ వల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాల గురించి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఈ కల్తీ కారణంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు, అసువులు బాస్తున్నారు. ఇంకొందరు ఏళ్ల తరబడి మంచానికే పరిమితమై కృంగికృశించిపోతున్నారు. ఇలా ఎందుకో ఏమోకానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారని విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా అంతటా విస్తరిస్తున్నది. తినే పప్పులో కల్తీ, నూనెల్లో కల్తీ, కారంలో కల్తీ చివరకు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అదే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అనకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. రాను రాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే కల్తీకి, అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. మరోపక్క దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి లక్షల సంఖ్యలో దేశవ్యాప్తంగా అధికారులను నియమించారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవ డానికి, తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారే తప్ప ప్రజల ఆరోగ్యంతో ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మా ణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపట్టలేకపోతున్నారు. పోని ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదీ లేదు. ఇందులో రహస్యం లేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవలసిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో కూడా జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అనితేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ జరుగుతున్నది. పరిశుభ్రమైన ఆహారం ప్రజలందరికి అందేలా చూడడం పాలకుల బాధ్యత. మారిన కాలమాన పరిస్థితుల్లో ప్రజల జీవన శైలి ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండడంతో వ్యాపారాల్లో పోటీ తీవ్రమవుతుంది. ఆ పోటీని తట్టుకునేందుకు కొందరు కల్తీకి పాల్పడుతూ తక్కువ ధరలకే సరుకులు విక్రయిస్తున్నారు. మరొకపక్క సిద్ధం చేసిన ఆహారం వైపు మొగ్గు చూపడం ఇటీవల ఎక్కువైపోయింది. వారిని ఆకర్షించేందుకు దుకాణాదారులు తినుబండారాలు, ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనికాలు, రంగులు కలుపుతున్నారు. ఇలాంటి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల దేశవ్యాప్తంగా పదికోట్ల మందికిపైగా రకరకాల వ్యాధులకు గురవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల వెల్లడించింది. ఇదే పరిస్థితి కొనసాగితే మరో ఆరేళ్ల నాటికి ఈ సంఖ్య పదిహేను కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ కల్తీ విశ్వరూపం చూపిస్తున్నది. ప్రతి పది మందిలో ఒకరు కలుషిత ఆహారం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ కారణంగానే యేటా నాలుగున్నర లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. కల్తీ ప్రధానంగా ఐదేళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. కలుషిత కల్తీ ఆహారం వల్ల అతిసారం, కేన్సర్, గుండె, కిడ్నీ తదితర రెండువందల రకాలకు పైగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యరంగ నిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. తాజాగా వ్యవసాయరంగాన్ని కూడా ఈ కల్తీ అతలాకుతలం చేస్తున్నది. ముఖ్యంగా ఎరువులు, క్రిమిసంహారక మందులలో కల్తీ పెరగడంతో వ్యవసా యోత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడమేకాక ఆరోగ్యాల ను కూడా హరించి వేస్తున్నాయి. ఇక నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడే కాఫీ పొడిలో కూడా కల్తీ పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా యేటా ఈ కాఫీ, టీ పొడి దాదాపు నలభై కోట్లకుపైగా వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడు కోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అంచనా. ఇందులో కూడా భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నది. నూనెల్లో కల్తీ కోట్లాది మంది ఆరోగ్యంపై కాటువేస్తున్నది. దేశంలో విలయతాండవం చేస్తున్న ఈ కల్తీని నియంత్రించేందుకు, నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారు. దేశప్రజలకు సురక్షితమైన ఆహారం అందించినప్పుడే ఉత్పాదకత పెరుగుతుంది. ప్రజలపైన, ప్రభుత్వంపైన వైద్యఖర్చుల భారం తగ్గుతుంది.

లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటుందో దాన్ని సాధించడానికి ఎంచుకునే మార్గం కూడా అంతే సమున్నతంగా ఉండాలి.



రామకృష్ణ పరమహంస

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



దావిన్సి

## ప్రజావాక్కు



### ఓటరుకు మళ్లీ మామూలే!

ఓటర్లు ఇంతవరకు ముసిముసి నవ్వులతో మురిసిపోయేవారు. అసామాన్య నాయకులు సామాన్య అసామాన్య ఓటర్లకు ఇచ్చిన విలువను మరువలేనిది.కూలికోసం మనిషిని చూద్దామని సెంటరుకెళ్తేఎన్నికలు పూర్తయేంతవరకు మీకు పని చేసేవారెవరూ దొరకరని అక్కడున్న ఒక పెద్దాయన చెప్పినమాట. ఎందుకలా అంటే ఎందుకంటారేంటి ఎవరి పార్టీ అయినా పర్వాలేదు పిలిచి వారి జెండాపట్టి ఆ క్షణానికి వారితో తిరగడం వల్ల ఆ రోజుకు కావలసిన బిర్యాని ప్యాకెట్, మందుబాటిల్స్, సరిపడా కూలీ అందుతాయి. అంతేకాదు పెద్దల వద్ద కావలసినంత గౌరవంతో రారాజులా కనిపిస్తాడు. అటువంటిది ఎలా వస్తారు అని ఆయన సమాధానం. ఎల్లప్పుడూ ఇలా ఎన్నికలు జరిగితే మేమెల్లప్పుడూ రారాజులమే ఇదివారి సమాధానం. మళ్లీ ఐదుసంవత్సరాలకే. అంటూ రోజూ పనికోసం మామూలుగా వెతుకుతూ బతకడమేనన్నారు.

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### యాంటి బయాటిక్స్‌తో ప్రమాదం

వ్యాధుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకంపై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలోపం కారణంగా యేడాదికి యేడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. గత దశాబ్ద కాలంలో 30శాతం వినియోగం పెరిగినట్లు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటిమైక్రోబియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి యేటా కోటి మంది మరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి.అత్యధికంగా మందులు వాడే దేశాల్లో మనదేశానిదే మొదటిస్థానం.

- ఎం. రాజేష్, వరంగల్ జిల్లా

### మత్తులో యువత

మాదకద్రవ్యాలు అతిపెద్దసమస్యగా పరిణమించాయి. మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడంతో యువత జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగాఅనారోగ్యానికి గురవుతున్నారు. జీవచ్ఛవల్లా జీవిస్తున్నారు.రోజుల తరబడి మత్తులోముంచెత్తే ఈ మహమ్మారి యువతను లక్ష్యంగా చేసుకుంటుంది.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### వడ్లకు బోనస్ వర్తింపచేయాలి

రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. కళ్లాల్లోని వడ్లు తడుస్తూ ఉన్నాయి. అన్నిరకాల వడ్లకు బోనస్ వర్తింపచేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.గురువారం కురిసిన అకాల వర్షానికిధాన్యం తడిసి ముద్దయింది.రానున్న ఐదురోజులు భారీ వర్షాలుంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరిస్తున్నది. అందువల్ల రైతులుమరింత నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాష్ట్రంలో పండించే ధాన్యంలో 20 శాతం మాత్రమే సన్నబియ్యం పండించే రైతులు, 80శాతం దొడ్డు బియ్యం పండించే రైతులు ఉన్నారు. వాళ్ల అత్యధికులు సన్న,చిన్నకారు రైతులే.కాంగ్రెస్ పార్టీ తనఎన్నికల ప్రణాళికలో క్వింటాల్ వడ్లకు రూ.500బోనస్ చెల్లిస్తామంటూ వాగ్దానంచేసింది. ఇప్పుడు సన్నబియ్యం పండించే రైతులకు మాత్రమే బోనస్ వర్తిస్తుందనే వార్తలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఫిషింగ్ హబ్‌లు ఏర్పాటు చేయాలి

వృద్ధి అంటే ఉపాధితో కూడినది అయి ఉండాలి. ఉపాధి లేని వృద్ధి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు.అయితే ఉపాధి కొనసాగించేలా ఉండాలి. అంతే కాని పరిణామంలో కాదు. దేశం అరవై కోట్ల యువతతో ఉన్నప్పుడు వారిని సరైన దారిలో వినియోగించుకుంటేనే దేశం నిజమైన వృద్ధిని సాధిస్తుంది. దేశంలో ప్రభుత్వం స్కిల్ ఇండియా లాంటి స్కీంలను ఎక్కువ పరిణామంలో అమలు చేయాలి. ఈశాన్య రాష్ట్రాలకు అమలు చేసిన వైబ్రెంట్ గ్రామాల కార్యక్రమం ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు కూడా అమలు చేయాలి. దక్షిణాది రాష్ట్రాలలో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను చేనేత హబ్‌లుగా తీర్చిదిద్దాలి. ఆంధ్రప్రదేశ్, కేరళ లాంటి రాష్ట్రాలను ఫిషింగ్ హబ్‌లుగా తీర్చిదిద్దాలి.డ్రైపోర్టులు స్థాపనకు అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో ఆ దిశగా అడుగులు వేయాలి.

-భారత అవినాష్, జనగామ

### మామిడి రైతులను ఆదుకోవాలి

రాష్ట్రంలో పడుతున్న అకాలవర్షాలకు మామిడి రైతులు నష్టపోతున్నారు. ఈ యేడాది సరైన దిగుబడి లేక పెట్టుబడి ఖర్చులు కూడా వెళ్లడం లేదని రైతులు వాపోతున్నారు. దానికితోడు గాలివానలకు మామిడికాయలు సగంరాలిపోతున్నాయి. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఏ ఓటు ఏదరికో.. తెగని టెన్షన్

**సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. ఏదిఏమైనా పథకాలు, పాపాలు పక్కనబెట్టి కొన్ని ప్రాంతాల్లో కులప్రాతిపదికపైనే ఓటువేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తమపార్టీకే విజయం అని ఎవరికి వారు చెప్పుకుంటున్నా ప్రతినాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. ఇంకొకపక్క ఎక్కడో మనసులో ఇవిఎంలపైన, వాటి భద్రతపైన అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఎన్నికలపై కోట్లాది రూపాయల పందెలు పెడుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

టెన్షన్, టెన్షన్ అందులో మామూలు టెన్షన్ కాదు. కొందరు రాజకీయ నాయకులకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఒకటి, రెండు రోజులు కాదు. ఏకంగా మూడు వారాలకు పైగా టెన్షన్ భరించడం మామూలు విషయం కాదు. అది అనుభవించేవారికే తెలుసు. దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలు మొదటి, రెండు, మూడు దశల్లో అయితే ఇంకా ఎక్కువ కాలం టెన్షన్ పడాల్సి వస్తుంది. భారతదేశమంతా ఎన్నికలు ఒక ఎత్తైతే తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. సోమవారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుంచి కొందరు రాజకీయ నాయకులు పడిన, పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నా, పుణ్యతీర్థాలకు వెళ్తున్నా, మనసును మరల్చేందుకు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. విదేశాలకు పోయినా, మనిషి అక్కడ ఉన్నా మనసు మాత్రం ఇక్కడే ఈవిఎంల చుట్టే తిరుగుతుంటుంది. సోమవారం రాత్రి నుంచి లెక్కల మీద లెక్కలు, అంచనాల మీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూ ఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం గెలుపు తమదే అన్నట్లు తాత్కాలికంగా సంతృప్తి చెందడం, మరు క్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు, తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపై కూడా సందేహం. ఏది నమ్మాలో, ఏది నమ్మకూడదో తెలియని అయోమయ పరిస్థితి. ఇక సెల్‌ఫోన్లకు విరామం లేకుండా పోతున్నది. అభిమానులకు, కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, మండలాలవారీగా బూత్‌ల వారీగా, ఓట్ల వివరాలు సేకరించడం, అందులో తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో గుచ్చి గుచ్చి అడిగి సేకరించడం, అడిగిందే అడగడం వారు చెప్పే మాటలతో సంతృప్తి చెందడం, మళ్లీ అంతలోనే అనుమానం ప్రత్యర్థి పార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరా తీయడం, కౌంటింగ్‌కు రోజులు దగ్గరకు వచ్చేకొద్దీ టెన్షన్ పెరిగిపోతున్నది. పోటీలో ఉన్న అభ్యర్థులకే కాదు పార్టీ నేతలు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఇప్పుడు రాజకీయాల పట్ల ప్రజల్లో కూడా కొంత ఆసక్తి పెరిగింది. ఓటింగ్ సరళిని చూస్తే అది గమనించవచ్చు. తెలంగాణలో పదిహేడు లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగడంతో ఆస్థాయిలో టెన్షన్‌లేదని చెపొచ్చు. కానీ పోటీలో ఉన్న మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు తమకు డబుల్ నెంబర్ సీట్లు వస్తాయని చెప్పుకొంటున్నారు. ఎవరి లెక్కలు వారివి. ప్రజల్లో మాత్రం చర్చ అంతా రాజకీయాల చుట్టే తిరుగుతున్నది. ఎక్కడికి వెళ్లినా,ఎవరిని కదిలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావు లేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. పలానా పార్టీ గెలవ లేదని చెప్తే అలా ఎందుకని లెక్కలు వేసి వాదనలు వినిపించి ఏదో వెయ్యి, రెండువేల ఓట్ల మెజార్టీతో గెలవదా? గెలుస్తారనే విధంగా మెప్పించి, ఒప్పించి సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు పత్రికావిలేకరులు, కేంద్ర, రాష్ట్ర నిఘా విభాగం అధికారులు, ఎవరికి తోచిన విధంగా అంచనాలు వేసి జనం మీదకు వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండడంతో అంచనాలకు కూడా అదుపు లేకుండాపోతున్నది. ఇవి చాలదన్నట్లు ఎవరికి వారు సొంత సర్వేలు చేయించుకుని లెక్కలు వేసుకొని సంతృప్తి చెందుతున్నారు. మరికొన్ని ఏజెన్సీలు సర్వేలుచేసి అంచనాలు ఆయా పార్టీలకు అందిస్తున్నాయి. బహిరంగంగా ప్రకటించడానికి ఎన్నికల కమిషన్ నిబంధనలు అంగీకరించకపోవడంతో బయటకు వెల్లడించలేకపోతున్నాయి. కానీ వారివారి సర్వేలు ఆయా పార్టీలకు అందిస్తున్నారు. కొన్ని సర్వేలు అయితే రోజుకొక తీరుగా మారిపోతున్నాయి. ఇక ఈ సర్వేల ఆధారంగా రాజకీయ నేతలు తాము అధికారంలోకి వచ్చినట్లే భావించి ప్రమాణస్వీకార

ఒక్క మాట

కార్యక్రమాలకు కూడా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బాధ్యత గల పదవుల్లో ఉన్న నేతలు సైతం ఈ సర్వేల ఆధారంగా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తాము అధికారంలోకి కచ్చితంగా రాబోతున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఎవరు ఎన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరకు ఉంటాయో చెప్పలేం. అంతెందుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠం అధిష్టిస్తారని ఒక సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి, రెండు సర్వేల అంచనాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత, ప్రాముఖ్యత లభించింది. కొన్ని ఎన్నికలు పోలింగ్ తర్వాత ఆయన సర్వేల కోసం ఎదురుచూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచి విరమించుకుంటున్నానని ప్రకటించి అన్న మాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాల్లో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాని అన్ని సర్వేలు తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు వాస్తవానికి దగ్గరై ఉండొచ్చు. రకరకాల సర్వేలు వెల్లడయినప్పుడు ఏదోఒక సర్వేనిజం కాకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి వైఎస్సార్‌సిపి మధ్య తీవ్ర పోటీ జరుగుతున్నది. అటు కూటమికానీ, ఇటు వైఎస్సార్‌సిపి పార్టీ కానీ రెండింటిలోనే ఎవరో ఒకరు గెలుస్తారు.అధికార పీఠాన్ని అధిష్టిస్తారు.కొన్ని సర్వేలు కూటమికి అనుకూలంగా ఉంటే మరికొన్ని సర్వేలు వైఎస్సార్‌సిపికి అనుకూలంగా ఉన్నాయి. ఏదో ఒకటి కచ్చితంగా నిజం కాకతప్పదు. ఇలా కరెక్ట్ అయిన వారు తమ సర్వేలు వాస్తవమని పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు.ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతున్న తుంతు ఇది. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగ్‌లు పెట్టినా తండోపతండాలుగా వచ్చారు. ఎవరు అడిగినా మీకే మా ఓటు అన్నారు. ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకు ఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీసి అడిగి పుచ్చుకున్నారు. ఎక్కువ, తక్కువ అనే కానీ అన్ని పార్టీల వద్ద డబ్బులు డిమాండ్ చేసి తీసుకొన్నారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలున్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తున డబ్బు వెదజల్లారు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా వేలాది లీటర్ల మద్యం పారించినా మరొకపక్క తమకు అంతోఇంతో ఓటు బ్యాంకు ఉందని చెప్పుకున్నా కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం లేదు. మళ్లీ అనేక అనుమానాలు వారిలో రేకెత్తిస్తున్నాయి. ఇచ్చిన డబ్బులు ఓటర్లకు చేరిందా? మధ్యలో వాళ్ల భోంచేశారా? ఒకవేళ చేరినా డబ్బు తీసుకున్నవారు మనకే ఓటు వేశారా? ప్రత్యర్థుల దగ్గర కూడా డబ్బులు తీసుకున్నారనే వార్తలు అన్ని పార్టీలను కలవరపరుస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో డబ్బులు ఇచ్చిన వారి డిమాండ్ మేరకు మీకే ఓటు వేస్తామని ప్రమాణాలు చేశారు. ఇలా అన్నిపార్టీల నుండి డబ్బులు తీసుకొని అందరికి ప్రమాణాలు చేయడంతో ఎవరికి ఓటు వేశారో తెలియని పరిస్థితి. అందరూ ఓటర్లు అలా చేశారని చెప్పడంలేదు. కొద్దిశాతం మాత్రమే. సొంత ఖర్చులతో విదేశాల నుండి వచ్చి ఓటు వేసిన వారెందరో ఉన్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఉన్న వారు ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న లక్షలాది మంది ఎన్నో వ్యయప్రయాసలు భరించి స్వస్థలాలకు వెళ్లి ఓటువేసి వచ్చారు. ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో కులాలవారీగా ఓట్లు చీలిపోయినట్లు చెబుతున్నారు. ఇది పైకి అంతగా కన్పించకపోయినా ఓట్ల రూపంలో డబ్బాల్లో చేరుకున్నట్లు చెబుతున్నారు. గతంలో ఈ కులాభిమానాలు నేతలు అంత రంగాల్లోఉన్నా అంతగా బయటపడనిచ్చేవారు కాదు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. ఏదిఏమైనా పథకాలు, పాపాలు పక్కనబెట్టి కొన్ని ప్రాంతాల్లో కులప్రాతిపదికపైనే ఓటువేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశంపెట్టి తమపార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతినాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. ఇంకొకపక్క ఎక్కడో మనసులో ఇవిఎంలపైన, వాటి భద్రతపైన అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఎన్నికలపై కోట్లాదిరూపాయల పందాలుపెడుతున్నారు. కొందరు క్రికెట్ బుక్కీలు రంగంలో దిగినట్లు చెప్తున్నారు.ఆ బెట్టింగ్‌రాయుళ్ల పడుతున్న టెన్షన్ అంతాఇంత కాదు. ఏది ఏమైనా ఈ టెన్షన్ జూన్ నాలుగోతేదీ వరకు పడాల్సిందే. •

# విద్యుత్‌లో నేటి పొదుపే రేపటికి వెలుగు


మేకిరి దామోదర్

నేటి ఆధునిక టెక్నాలజీ కాలంలో విద్యుత్ అత్యవసరంగా మారింది. విద్యుత్ లేనిది ప్రగతి కుంటుపడి సమాజంలో కారు చీకట్లు కమ్ముకుంటాయి. ఇది నీరు, బొగ్గు, సౌరశక్తిల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఈ సహజ వనరులు మానవుల మితిమీరిన స్వార్థంతో కరిగిపోతున్నాయి. విద్యుత్ వినియోగం రోజురోజుకు గణనీయంగా పెరిగిపోతోంది. వినియోగదారుల అవసరాల మేరకు ఉత్పత్తి చేయలేకపోతున్నారు. నీరు, బొగ్గు, లభ్యమయ్యే కేంద్రాలైన ప్రాజెక్టుల్లో నీరు, బొగ్గు నిక్షేపాలు నానాటికి తరిగిపోవడం చూస్తున్నాం. పుష్కలంగా లభించే సౌరశక్తితో తయారు చేసే విద్యుత్ ఉత్పత్తి భారం అవుతుంది. ప్రభుత్వాలు విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేకశ్రద్ధ, నిధులు కేటాయించాలి. ఇది రాత్రికిరాత్రి ఉత్పత్తి చేసేదికాదు. కానీ వినియోగం మాత్రం నానాటికీ పెరిగిపోతుంది. అదేవిధంగా ప్రజలు విద్యుత్ వినియోగ డిమాండ్ మేరకు తగ్గట్టుగా ఉత్పత్తి అందని వేళ డబ్బును, నీటిని పొదుపు చేసినట్లే విద్యుత్ విలువ తెలుసుకొని దాన్ని ఎంతో పొదుపుగా వాడుకుంటే అంత మంచిది. లేకపోతే భవిష్యత్తు అంధకారమే. వృథా చేయకపోవడం అంటే ఉత్పత్తి చేయడమే.ప్రభుత్వం సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిసారించాలి. వేసవివేళ మన రాష్ట్రం తోపాటు దేశవ్యాప్తంగా అనూహ్యంగా విద్యుత్ వినియోగం, డిమాండ్ పెరిగిపోతుంది. కేంద్ర విద్యుత్ మండలి తాజా నివేదిక ప్రకారం రాష్ట్ర విద్యుత్ వినియోగం, డిమాండ్ పెరి గిపోతుంది. ఈ యేడాది మార్చిలో 9,009 మిలియన్ యూనిట్ల వినియోగంతో తెలంగాణ దేశంలో ఆరో స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (18,795 మి.యూ), గుజరాత్ (12,948 మి.యూ), తమిళనాడు (11,929 మి.యూ), ఉత్తరప్రదేశ్ (10,507), కర్ణాటక (10,018) వరుసగా తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి.ఎపిలో (7,358 మి.యూ) విద్యుత్ వినియోగమైంది. ఎపితోపాటు



మధ్యప్రదేశ్,రాజస్థాన్, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాల కన్నా తెలంగాణ ముందు స్థానంలో ఉంది. ఈ మేరకు విద్యుత్ మండలి (సీఇఏ) తాజా నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో రోజువారి విద్యుత్ వినియోగం కూడా నానాటికి అనూహ్యంగా పెరుగుతుంది.ఉదాహరణకు 2023 మే1న ఒక రోజు మొత్తం వినియోగం 136.89 మిలియన్ యూనిట్లు అంటే 2024లో అదే రోజు మే1న 222.58మి.యూనిట్లకు పెరిగింది. ఈస్థాయిలో వినియోగంలో ఉన్న పలురాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో నిరంతర నాణ్యమైన విద్యుత్‌సరఫరా అవుతుంది. తెలంగాణలో మాత్రం 9,009 మి.యూనిట్లు అవసరమైతే 100 శాతం సరఫరా అయింది. తెలంగాణలో మార్చి 14న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్ నమోదైంది.రాష్ట్రంలో 24గంటల నాణ్యమైన కరెంటు సరఫరా సక్రమంగా జరుగుతుంటేనే వినియోగం బాగా పెరుగుతుంది. ఇలాంటి పరిణామాలలో పొదుపు చాలాఅవసరం. రాష్ట్రంలో సింగరేణి బొగ్గుగనులతో రామగుండం ఎన్టీపిసిలోనే కాకుండా ఇంకా చాలాప్రదేశాలకు ఈ బొగ్గును తీసుకుపోయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.ఇలా తయారైన విద్యుత్ దక్షిణ భారతదేశానికంతా వెలుగును పంచుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో విద్యుత్‌డిమాండ్, వినియోగం రాష్ట్రాల వారీగా గణాంకాలను కేంద్రం విద్యుత్ మండలి తాజా నివేదిక వెల్లడించింది. ఒక్క రోజు నమోదైన అత్యధిక డిమాండ్ 2.21 లక్షల మెగావాట్లకు పైగా ఉంది.మనదేశంలో అన్నిరకాల విద్యుత్ కేంద్రాలస్థాపిత ఉత్పత్తిసామర్థ్యం దాదాపు 4.42 లక్షల మెగావాట్లు ఉన్నందున కొరతలేకుండా నిరంతర సరఫరాకు అవకాశంఉంది. కానీ ఇప్పటికీ కొన్నిరాష్ట్రాల్లో అవసరమైనంత విద్యుత్ సరఫరా చేయలేక అప్పుడప్పుడకోతలు విధిస్తున్నారు. గరిష్ట డిమాండ్లో మహారాష్ట్ర (28,735 మెగావాట్లు), గుజరాత్ 21,843 మెగావాట్లు, ఉత్తరప్రదేశ్ (21,243 మెగావాట్లు), తమిళనాడు (19,054), కర్ణాటక (17,220), తొలి ఐదుస్థానాల్లో ఉన్నాయి. దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కన్నా మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడులో అత్యధికంగా కరెంటు వినియోగం ఉంది. •

# జీవ వైవిధ్యానికి భద్రత మనిషి చేతుల్లోనే..



ఐ.ప్రసాదరావు

భూమిపై జీవాల మధ్య బేధాన్నే జీవ వైవిధ్యం అంటారు. ఈ రోజు భూమిపై ఉన్న వివిధ జాతుల మధ్య వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. సుమారు 1.75 మిలియన్ జీవరాశులు ఉన్నాయి అని అంచనా. ఈ భూమి మీద జీవరాశులు కాలానుగుణంగా ఏర్పడి, ఒకదానితో ఒకటి ప్రభావమై జీవనం సాగిస్తున్నాయి. మానవ మనుగడకు జీవవైవిధ్యం అత్యంత అవశ్యకం. అతి శీతల ప్రాంతం నుంచి అతి ఉష్ణమండల ప్రాంతాల వరకూ అనేక జీవులు ఏర్పడి మనుగడ సాగిస్తున్నాయి. అయితే మానవుని చర్యల మూలంగా జీవవైవిధ్యం ప్రమాదంలో పడింది. ముఖ్యంగా పారిశ్రామికీకరణ ఆకాశహర్మ్యల నిర్మాణం, అడవుల నరికివేత (నేడు నల్లమల అడవుల్లో ఎర్రచందనం కోసం, గంధం చెక్కల కోసం, కలప స్మగ్లర్ల వ్యాపారం), గనుల ఖనిజాలు తవ్వకాలు, ప్రాజెక్టుల నిర్మాణాలు, కొండలు గుట్టలు యధేచ్ఛగా తవ్వటం, ఇసుక మాఫియా ముఖ్యంగా ప్రకృతి వనరులు దోపిడీ వలన అనేక జీవరాశులు కనుమరుగవుతున్నాయి. రాజకీయ, పెట్టుబడిదారుల చేతుల్లో ఈ రోజు ప్రకృతి వనరులు ఉంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వారి ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యంగా అనేక అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. అందుకే 2012లో బ్రెజిల్‌లో రియాడిజనిరో జరిగిన ఎర్త్ సమ్మిట్‌లో జీవవైవిధ్యం కాపాడుకోవడానికి అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని,కార్బన్ ఉద్గారాలు తగ్గించాలి అని, ఐ.పి.సి.సి నిబంధనలు పాటించాలి అని తీర్మానం చేశాయి. అయితే ఈ తీర్మానాలను బేఖాతరు చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం 2.5 శాతం కీటకాలు నశిస్తున్నాయి అని అంచనా. మనదేశంలో 45 వేల వృక్షజాతులు, 77వేల జంతుజాతులు ఉన్నాయి. వీటిలో 10 శాతం ప్రమాదంలో ఉన్నాయి. ముఖ్యంగా పులులు, సింహాలు కూడా వేళ్లమీద లెక్కించే స్థితికి చేరుకున్నాయి. మన కళ్లముందే పిచ్చుకలు కనుమరుగు అవుతు



న్నాయి. సెల్ వాడకం రేడియేషన్ కారణం చేత అనేక చిన్న చిన్న ప్రాణాలు అంతరించిపోతున్నాయి. కొన్ని రకాల తాబేళ్లు, చేపలను డబ్బుల కోసం మనుగడ లేకుండా చేస్తున్నారు. అలాగే అనేక పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రాల్లో విడుదల చేయడం, విపరీతమైన ప్లాస్టిక్ వాడకం, విపరీతమైన మాస్కులు, గ్లౌవ్స్, డిస్పోజబుల్ వస్తువులు అవని అంతా నిండిపోతున్నాయి. పంటల దిగుబడి పెంచే ఉద్దేశ్యంతో విపరీతమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం కూడా వాతావరణం, జీవరాశులు తమ ఉనికిని కోల్పోతున్నాయి. నేటికీ రెండు బిలియన్లపైబడి జనాభా వంట చెరకు ద్వారా ఆహార పదార్థాలు తయారు చేసుకుంటున్నారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనం పథకం అమలు అవుతున్న మన రాష్ట్రంలో కూడా అనేక పాఠశాలలో గ్యాస్ వాడకుండా, వంట చెరకువాడుట మనముందే ఒక నిదర్శనం. మేధాపాట్కర్ లాంటి పర్యావరణ వేత్తలు చేపట్టిన చిప్కో ఉద్యమం నేటికీ ఆదర్శంగా తీసుకొని చెట్లు, అడవులు నరకకుండా చూడాలి. మడ అడవులు కాపాడుకోవాలి. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు పాటించాలి. మడ అడవులను రక్షించుకోవాలి. గ్లోబల్ అసెస్మెంట్ నివేదిక 2019 ప్రకారం ప్రతీ సంవత్సరం 10 లక్షల జీవరాశులు అంతమవుతున్నాయి. ఎక్కడైతే ప్రకృతి వడిలో నివసిస్తున్న ప్రజలు (గిరిజన, ఆదివాసీలు) ఉన్నారో, అక్కడ జీవవైవిధ్యం బాగుంది అని తెలిపారు. ఉదాహరణకు మన దేశంలో మిజోరం, నాగాలాండ్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, స్వీడన్ దేశానికి చెందిన బాలిక 'గ్రెటా తంబర్గ్' నినాదాలతో పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల యావత్ ప్రపంచం ఆకర్షించబడుతుంది. వాయుకాలుష్యం, జలకాలుష్యం జరిగి జీవ వైవిధ్యం కోల్పోయి, కొత్త జీవులు పుట్టుకతో కొత్తకొత్త అనారోగ్యాలు వస్తున్నాయి.ప్రభుత్వ చట్టాలు,అంతర్జాతీయ సూచనలతో, వన్యప్రాణాలు సంరక్షణ వనమహోత్సవాలతో చెట్లను పెంచడం, ప్రతివ్యక్తి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నైతికతతోమెలగాలి. ప్రస్తుతం తెలంగాణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం జరుగుతుంది. ఇటువంటివి అన్ని చోట్లా అమలు చేయాలి. భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించుటయే జీవ వైవిధ్యం పరమార్థం. 2024 జీవ వైవిధ్య దినోత్సవాన్ని 'బీ పార్ట్ ఆఫ్ ప్లాన్' థీమ్‌తో జరుపుతున్నారు. మనం అందరం జీవవైవిధ్యాన్ని కాపాడటంలో భాగస్వామ్యం అవుదాం. భవిష్యత్తు తరాలకు, సమస్త జీవుల మనుగడకు మంచి బాటలు వేద్దాం. •


# కిచిడీ కూటమికి ఎవరైనా ఓటేస్తారా?

## మీ ఓటు వల్లే రామ మందిర నిర్మాణం

## యుపిలో ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, మే 17:** దేశం కోసం పని చేసే ఎన్డీయే, దేశంలో అస్థిరత్వం పెంచే ఇండియా కూటమికి మధ్య పోరు జరుగుతోందని ఈ పోరులో ఎన్డీయే సర్కార్ హ్యాట్రిక్ కొట్టబోతోందని బిజెపి అగ్రనేత, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఇండియాకూటమికి బయటి నుంచి మద్దతు ఇస్తామని మమతాబెనర్జీ చెప్పారు. రాయ్‌బరేలీ ప్రజలు దేశ ప్రధానిని ఎదుర్కొంటారని కొందరు అంటున్నారు. ఇలాంటి కిచిడి కూటమికి ఎవరైనా ఓటేస్తారా? ఓటేసి ఎవరైనా ఓటు వృధా చేసుకుంటారా? ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే వాళ్లకు మోడీని తిట్టడమే పనిగా ఇస్తారు. తిట్టడం కోసం మనం ఎవరినైనా ఎన్నుకుంటామా? అలాంటి వాళ్ల వల్ల మీకు పనులు జరుగుతాయా? మనకు పనులు చేసే వ్యక్తి కావాలి? ఎన్డీయే హ్యాట్రిక్ విజయం తప్పక సాధిస్తుంది. గెలిచాక పేదల కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నాం. 500 ఏళ్ల నిరీక్షణ తర్వాత రామ మందిరం కల సాకారమైంది. ఎందరో బలిదానాలు చేసిన తర్వాత మందిర నిర్మాణం జరిగింది. రామ్‌లల్లాను టెంట్‌కింద చూసి ఎందరో బాధపడ్డారు. మీ ఓటు వల్లే రామ మందిర నిర్మాణం జరిగింది. బలమైన ప్రభుత్వం ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైంది అని మోడీ అన్నారు. ఒకవైపు రామ మందిర నిర్మాణం జరుగుతుంటే వాళ్ల కడుపు మండిపోయింది. ఆలయ ప్రారంభోత్సవాన్ని వాళ్లు బహిష్కరించారు. రాముడితో వాళ్ల శత్రుత్వం ఏంటో ఇప్పటికీ అర్థం కావడం లేదు. రామ మందిరంపై సుప్రీంకోర్టు తీర్పును కాంగ్రెస్ మార్చాలనుకుంది. కాంగ్రెస్ వసేనత రామ్‌లల్లాను మళ్లీ టెంట్ కిందకే మారుస్తారు. వాళ్లు ఎంతటికైనా దిగజారుతారు. వాళ్లకు పరివార్, పవార్ ఇవే ముఖ్యం అని మోడీ విపక్ష కూటమిపై విరుచుకుపడ్డారు. బుల్డోజర్‌ను ఎక్కడికి తీసుకెళ్లాలి. ఎక్కడికి తీసుకెళ్లొద్దు అనేది యోగి దగ్గర ట్యూషన్ తీసుకోండి. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వొద్దని అంబేద్కర్ అన్నారు. ఒబిసిల నుంచి ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల హక్కులు కాలరాస్తే సహిస్తారా? హిందూ ముస్లిం అంటూ రాజకీయాలు చేస్తున్నారు. తిరిగి నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఆ కుట్రలను గమనించి తిప్పికొట్టి బిజెపిని గెలిపించాలి అని యుపి ఓటర్లను ప్రధాని మోడీ కోరారు.



## ప్రపంచంలో ‘3 ఎఫ్’ల సంక్షోభం

### విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, మే 17:** చట్టబద్ధ పాలనను విస్మరించడం, పరస్పరం కుదుర్చుకున్న ఒప్పందాలకు తూట్లు పొడవడం వంటి చర్యలతో ఆసియా భూభాగం, సముద్ర జలాల్లో సరికొత్త ఉద్రిక్తతలు తలెత్తాయని భారత విదేశీ వ్యవహారాలమంత్రి ఎస్.జైశంకర్ వెల్లడించారు. తూర్పు లద్దాఖ్‌తోపాటు దక్షిణ చైనా సముద్రంలో చైనా దుందుడుకు ధోరణి నేపథ్యంలో కేంద్రమంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. ఉగ్రవాదాన్ని దీర్ఘకాలంగా పెంచి పోషించిన ఓ దేశం.. చివరకు దానికే బలవుతోందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ‘ప్రపంచం ప్రస్తుతం మూడు ‘ఎఫ్’ల సంక్షోభం ఎదుర్కొంటోంది. అవే ఫ్యూయెల్ (ఇంధనం), ఫుడ్(ఆహారం), ఫెర్టిలైజర్స్ (ఎరువులు). అదేవిధంగా ఒప్పందాలను నిర్లక్ష్యం చేయడం, చట్టపాలనను విస్మరించడంతో ఆసియాలో కొత్త ఉద్రికత్తతలు ఉద్భవించాయి’ అని జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ దౌత్యనీతిలో ధన బలం, ఆంక్షల బెదిరింపులు అస్త్రాలుగా మారాయని చెబుతూ చాబహార్ పోర్టు విషయంలో ఇరాన్‌తో భారత్ కుదుర్చుకున్న ఒప్పందంపై అమెరికా ‘ఆంక్షల’ హెచ్చరికలను పరోక్షంగా ప్రస్తావించారు. ‘ప్రపంచాన్ని సాధ్యమైనంత వరకు స్థిరీకరించడంలో దోహదపడటమే భారత్ పని. ‘భారత్ ఫస్ట్’, ‘వసుధైక కుటుంబం’ల కల యికే ‘విశ్వబంధు’గా దేశ గుర్తింపును నిర్వచిస్తుంది’ అని విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు.

## యుఎఇ నుంచి ఇక ‘బ్లూ రెసిడెన్సీ వీసా’



**దుబాయ్, మే 17:** పర్యావరణ పరిరక్షణ, సుస్థిరతను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వ్యక్తులకు సుదీర్ఘకాల రెసిడెన్సీ వీసాను తీసుకురానుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ‘బ్లూ రెసిడెన్సీ వీసా’ల జారీకి ఆమోదం తెలిపినట్లు యుఎఇ ప్రధాన మంత్రి షేక్‌మహమ్మద్ బిన్ రషీద్ వెల్లడించారు. తమ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం అనేది పర్యావరణ సమతుల్యతతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.

**ఏమిటీ వీసా..?:**

పదేళ్ల పాటు యుఎఇలో నివాసం ఉండేందుకు వీలుగా ఈ ప్రత్యేక ‘బ్లూ వీసా’లను ఇవ్వనున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా పలు రంగాల్లో అసాధారణ కృషి చేసిన వ్యక్తులకు వీటిని జారీ చేస్తారు. మెరైన్ లైఫ్, భూ ఉపరితలంపై పర్యావరణ వ్యవస్థ, గాలి నాణ్యత, సుస్థిర సాంకేతికత తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ వీసాలకు అర్హులు. వీటి కోసం ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్ సెక్యూరిటీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ వీసాలు పొందే వ్యక్తులకు యుఎఇలో దీర్ఘకాలిక నివాసంతోపాటు పర్యావరణ ప్రాజెక్టుల్లో సహకారం అందించే అవకాశాలు లభిస్తాయి. పర్యావరణ పరిరక్షణ కోసం వారు చేపట్టే చర్యలకు నిధులు, వనరులను కూడా ప్రభుత్వం నుంచి తీసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు వెల్లడించారు.

కాగా.. యుఎఇ ఇప్పటికే ‘గోల్డెన్ వీసా’లను జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 యేళ్ల కాలపరిమితితో ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇప్పటికే మన దేశానికి చెందిన పలువురు సినీ ప్రముఖులకు ఈ వీసాలు లభించాయి. దీంతోపాటు గ్రీన్‌వీసా, రిమోట్ వర్కింగ్ వీసాలను ఇటీవల కాలంలో ప్రత్యేకంగా తీసుకొచ్చారు.

## మోడీపై కేజ్రీవాల్ అర్థం లేని వ్యాఖ్యలు

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**లక్నో, మే 17:** ప్రధాని మోడీపై ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు అర్థం లేనివని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. మోడీ పదవీ విరమణ చేయనున్నారని, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను పదవినుంచి తొలగిస్తారని కేజ్రీవాల్ చేసి వ్యాఖ్యలు అర్థం లేనివని అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ రాజాజీపురంలో ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. బీజేపీ పార్టీ నిబంధనల ప్రకారం 2025 లో 75 ఏళ్లు నిండిన అనంతరం ప్రధాని మోడీ రాజకీయాల నుంచి రిటైర్ అవుతారని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తదుపరి ప్రధాని కావడం ఖాయ మని, ఆయన కోసమే మోడీ ఓట్లు అడుగుతున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రంలో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రెండు నెలల్లో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ముఖ్య మంత్రి పదవి నుంచి పార్టీ తొలగిస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ మాట్లాడుతూ ‘2024 ఎన్నికల అనంతరం మోడీ ప్రధాని పదవిలో ఉండరని కేజ్రీవాల్ అంటున్నారు. ఆయన మాటలు విని నేను ఆశ్చర్యపోయాను. ఆయన ఇప్పుడే బెయిల్‌పై బయటకు వచ్చారు. జూన్1 తర్వాత తిరిగి జైలుకు వెళ్లాలి. భారత ప్రధాని గురించి అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు. 2024లోనే కాదు 2029లోనూ మోడీ ప్రధాని కావాలని దేశం మొత్తం కోరుకుంటోంది. యూపీ సీఎంపై కూడా కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. బలమైన సమర్థవంతమైన నాయకత్వం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. అబద్ధాలతో రాజకీయాలు చేయలేమని నేను ఆయనకు చెప్పాలనుకుంటున్నాన్న అని రాజ్‌నాథ్ తెలిపారు.

## ఛాతీలో కొట్టాడు, కడుపులో తన్నాడు

### ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ, మే 17:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై జరిగిన దాడి కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. సిఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తాజాగా స్వాతి మలీవాల్ ఆరోపించారు. సిఎం నివాసంలోని డ్రాయింగ్ రూమ్‌లో ఉన్న కుమార్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడని, చెంపదెబ్బ కొట్టాడని, ఛాతిపై తన్నాడని, లాగి పడేసినట్లు ఆమె ఆరోపించారు. ఆ సమయంలో కేజ్రీవాల్ ఇంట్లోనే ఉన్నారని పేర్కొన్నారు. కాగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఆయన నివాసంలో కలిసేందుకు వెళ్లిన సందర్భంగా ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్‌కుమార్ దాడి చేశారని ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి ఆరోపించిన ఉదంతం తెలిసిందే. దీన్ని ఆప్ కూడా ధృవీకరించి, బిభవ్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ విషయంలో స్వాతి మలివాల్ పోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదు చేయగా బిభవ్‌కుమార్‌ను నిందితుడిగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె ఇంటికి వెళ్లి వాంగ్మూ లాన్ని కూడా రికార్డు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఆమె వాంగ్మూలాన్ని పొందు పరిచారు. దీని ప్రకారం సివిల్‌లైన్స్‌లోని మలివాల్ సిఎం నివాసానికి చేరుకుంది. ముఖ్యమంత్రి సహాయకుడిని సంప్రదించడానికి ప్రయత్నించగా ఎలాంటి స్పందన రాలేదు. అనంతరం డ్రాయింగ్ రూమ్‌లో వేచి ఉన్న సమయంలో బిభవ్‌కుమార్ గదిలోకి చొరబడి తనను దూషించడం ప్రారంభించాడని ఆమె ఆరోపించారు. కుమార్ నా ముఖంపై ఏడు,ఎనిమిది సార్లు కొట్టాడు. నన్ను వెళ్లనివ్వండి అని చెప్పినప్పటికీ ఆయన వదలకుండా ఛాతి, పొట్ట, సున్నితమైన భాగాలపై పలుమార్లు కొట్టాడు. హిందీలో దుర్భాషలాడాడు. నీ సంగతి చూస్తాం అంటూ బెదిరించాడు. కడుపులో నొప్పి వస్తుందని, నన్ను వదిలేయాలని వేడుకున్నాను. బిభవ్ చర్యలతో షాక్‌కు గురయ్యాను. సహాయం కోసం గట్టిగా అరిచాను. నన్ను నేను రక్షించుకోవడానికి అతన్ని కాలితో తన్ని దూరంగా నెట్టేశాను. నేను బయటకి పరుగెడుతుంటే నాపైకి దూసుకొచ్చాడు. నా చొక్కా పట్టుకుని వెనక్కిలాగాడు. ఛాతి, కడుపు వంటి సున్నితమైన శరీరభాగాలపై పలుమార్లు దాడి చేశాడు. పొత్తి కడుపులో విపరీతమైన నొప్పితో నడవలేకపోయా.ఎలాగో తననుంచి తప్పించుకుని బయటకు వచ్చి పోలీసులకు ఫోన్‌చేశా అని స్వాతి మలివాల్ వెల్లడించినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈఘటనపై మలి వాల్ స్పందిస్తూ ఈదాడితో తాను తీవ్ర దిగ్భ్రాంతికి, మనోవేదనకు గురయ్యాను పేర్కొన్నారు. తనకు జరిగిన సంఘటన చాలా దురదృష్టమని, ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని విజప్తి చేశారు. దాడి ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపికి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వ హించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయా లైనట్లు ఈ పరీక్షలో తేలిందని వైద్యవర్గాలు వెల్లడించాయి.

## అటల్‌సేతుపై రష్మిక ట్వీట్‌కు స్పందించిన మోడీ





**ముంబయి, మే 17:** వాణిజ్యరాజధాని ముంబయిలో నిర్మించిన దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెన ముంబయి ట్రాన్స్‌పోర్ట్ హార్బర్ లింక్‌పై ఇటీవల రష్మిక ప్రయాణించింది. ఈ అటల్‌సేతను కారులోనుంచి వీక్షిస్తూ దానిగురించి మాట్లాడుతున్న విడియోను ఆమె తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది. దీనిపై ప్రధానిమోడీ స్పందించారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడం వారి జీవితాలను అనుసంధానంచేయడంకంటే మించి సంతృప్తి ఏముంటుందని సంతోషం వ్యక్తంచేసారు. మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి గౌరవార్థం ఎంటిహెచ్‌ఎల్‌కు అటల్‌సేతుగా నామకరణంచేసారు. నవీముంబయినుంచి ముంబయి, గోవానుంచి ముంబయి, బెంగళూరునుంచి ముంబయి ఇలా అన్నిన రపయాణాలు అద్భుతమైన మౌలికసదుపాయాలకారణంగా సులభతరమైనపుడు ఎంతో గర్వంగా ఉంటుంది. భారత్‌లో ఇది సాధ్యం కాదు అనేపరిస్థితి లేదు. గతపదేళ్లకాలంలో దేశం గొప్ప ప్రగతిని సాధించింది. ఈ వంతెన ఏడేళ్లలో పూర్తయిందని నాకు ఇటీవలే తెలిసింది. ఈ 20 కిలోమీటర్లు అద్భుతం. మొదట దీనినిచూసినపుడు నాకు మాటలు రాలేదు. ఈ యువభారతం అత్యంత వేగంగా తెలివిగా దూసుకువెళుతోంది. ఇపుడు మనం అభివృద్ధికి ఓటువేయాలని జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ నటి వ్యాఖ్యానించారు. ఇపుడు ఈదృశ్యాలు నెట్టింట కూడా వైరల్ అయ్యాయి. ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను జనవరిలోప్రధాని నరేంద్రమోడ ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశంలోనే పొడవైన వంతెన ఇది. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్‌లోని నవాహ శేవాను కలుపుతూ 21,200 కోట్ల వ్యయంతో ఆరులేన్లుగా నిర్మించిన అటల్‌సేతు మొత్తం పొడవు 21.8 కిలోమీటర్లుకాగా అందులో 16 కిలోమీటర్లకు పైగా అరేబియా సముద్రంపైనే ఉంది.

## టెండర్లలో 1.5శాతం ఆయనకు ఇవ్వాల్సిందే

### కోర్టుకు వెల్లడించిన ఇడి

**రాంచీ, మే 17:** ఆ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి శాఖలో టెండర్ దక్కాలంటే మంత్రిగారికి 1.5 శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనంట. ఈ విషయాన్ని దర్యాప్తు సంస్థ ఈడీ కోర్టుకు వెల్లడించింది. మనీలాండరింగ్ కేసులో ఇటీవల అరెస్టైన ఝార్ఖండ్ మాజీమంత్రి ఆలంగీర్ ఆలమ్ ప్రభుత్వ టెండర్లలో భారీగా సొమ్ములు వసూలు చేసేవాడని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానానికి వెల్లడించింది. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన ఏ టెండర్‌లోనైనా ఆయనకు 1.5శాతం వాటా కచ్చితంగా ఇచ్చి తీరాల్సిందేనని..అప్పుడు అవి ఓకే అవుతాయని తెలిపింది. ఆలంగీర్ సన్నిహితుడు సంజీవ్ కుమార్ లాల్ పనిమనిషి జహంగీర్ ఆలమ్ అనే వ్యక్తి ఫ్లాట్ నుంచి రూ.32.2 కోట్ల నగదును స్వాధీనం చేసుకొన్నట్లు ఈడీ పేర్కొంది. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ సొమ్ములు వసూలు చేసి పంచే బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్లు చూసుకుంటారని వెల్లడించింది. ఇలానే 2022 సెప్టెంబర్‌లో ఓ ఇంజినీర్ నుంచి రూ.3కోట్లు అందుకున్నట్లు పేర్కొంది. 2020లో గ్రామీణాభివృద్ధిశాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర రామ్‌పై కేసు నమోదు చేసింది.‘తన శాఖలో పనులు అప్పగించడానికి రామ్ కాంట్రాక్టర్ల వద్ద నుంచి సొమ్ములు వసూలు చేసేవాడు. ఈ డబ్బు సేకరణకు అసిస్టెంట్ ఇంజినీర్లు సాయం చేసేవార్లు అని ఈడీ పీఎంఎల్‌ఏ కోర్టుకు వెల్లడించింది.ఈ మొత్తం వ్యవహారంలో గ్రామీణాభివృద్ధి శాఖలో కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఉద్యోగులున్నారని ఈడీ పేర్కొంది. భారీ మొత్తంలో నగదు తీసుకొని ఆ తర్వాత వాటితో మనీలాండరింగ్ చేసినట్లుచెప్పింది. సార్వత్రికఎన్నికలవేళ ఝార్ఖండ్ రాజధాని రాంచీలో గుట్టులుగా రూ.32 కోట్లు బయటపడటం తీవ్ర కలకలం రేపుతోంది. రాష్ట్ర మంత్రి ప్రవేటు కార్యదర్శి పనిమనిషి ఇంటి నుంచి ఈడీ అధికారులు ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. గతేడాది ఫిబ్ర వరిలో ఝార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర కుమార్ రామ్‌ను ఈడీ అరెస్టు చేసింది. రూ.10వేలు లంచం తీసుకున్నాడన్న ఆరోపణలపై నాడు అధికారులు అదుపులోకి తీసుకున్నారు.అతడిని విచారించగా ఈ హవాలా నెట్‌వర్క్ బయటపడింది. కాంట్రాక్టర్లకు టెండర్ల ఆశ జూపి వారినుంచి భారీ మొత్తం డబ్బులు దండుకున్నట్లు వీరంద్ర విచారణలో చెప్పినట్లు సమాచారం.ఇందులో తనతోపాటు చాలామంది పెద్ద స్థాయిఅధికారులు భాగస్వాములైనట్లు చెప్పాడు.

# ‘పోల్’ పదనిసలు



రాయ్‌బరేలి ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతున్న రాజ్యసభసభ్యురాలు సోనియాగాంధీ

## నాకుమారుడిని మీకు అప్పగిస్తున్నా..ఆశీర్వదించండి

### రాయ్‌బరేలి ఎన్నికల ర్యాలీలో సోనియా గాంధీ

**రాయ్‌బరేలి, మే 17:** నా కుమారుడిని మీకు అప్పగిస్తున్నాను. మిమ్మల్ని ఇకపై ఎంత మాత్రం నిరాశకు గురిచేయడని ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. ఇప్పటివరకూ రాయ్‌బరేలికి ప్రాతినిధ్యం వహించిన సోనియా రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈసారి లోక్‌సభ ఎన్నికలకు తల్లిస్థానంలో ఆమె కుమారుడు రాహుల్ గాంధీ పోటీచేస్తున్నారు. ఈసందర్భంగా రాయ్‌బరేలి ఎన్నికల ప్రచారానికి స్టార్ క్యాంపెయినర్‌గా సోనియా వచ్చారు. శుక్రవారం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ర్యాలీలోసోనియా, ప్రియాంక, రాహుల్, ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేలు పాల్గొనడంతో కాంగ్రెస్‌కేడర్‌లో మంచి ఉత్సాహం కనిపించింది. ఇప్పటివరకూ నన్ను ఈ నియోజకవర్గంనుంచి ఐదుసార్లు గెలిపించారని, తనపట్ల చూపించిన ఆదరాభిమానాలే నాకుమారుడిపైనా చూపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. తన కుమారుడు రాహుల్ ఎంతమాత్రం రాయ్‌బరేలి ప్రజలను నిరాశపరచడని ఆమె పేర్కొన్నారు. తనకు స్వర్గీయప్రధాని ఇందిరాగాంధీ, రాయ్‌బరేలి ప్రజలు బోధించిన పాఠాలే తనకుమారుడు రాహుల్; కుమార్తె ప్రియాంకకు సైతం నేర్పానని అందరినీ గౌరవించాలని, పేదలను పరిరక్షించాలని, అన్యాయంపై తిరగబడాలని, ప్రజల హక్కులను పరిరక్షించాలని బోధించానని అన్నారు. మీ మూలాలు, సంస్కృతి సాంప్రదాయాలుఎన్నో లోతులనుంచి వచ్చినవేనని,ఎవ్వరికీ భయపడవద్దని చెప్పానన్నారు. ఇక్కడినుంచి ఐదుసార్లు తనను ఎంపిగా ఎన్నుకున్నందుకు రాయ్‌బరేలి ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత మీముందు మీలో ఒకవ్యక్తిగా మీముందుకు రాగలిగానని, ఇందుకు మీకు శిరసు వంచి ప్రణమిల్లుతున్నానన్నారు. 20 ఏళ్ల పాటు మీకు సేవలందించేందుకు తనకు ఎంతో అరుదైన అవకాశం కల్పించారని ఇపుడు తనకుమారుడిని మీకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. 53ఏళ్ల రాహుల్ గాంధీ బిజెపికి చెందిన దినేశ్‌ప్రతాప్‌సింగ్‌పై పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలి నాకుటుంబం అని అమేథి కూడా తనకు సొంతిల్లు వంటిదని అన్నారు. ఈ రెండునియోజకవర్గాలప్రజలతో పెనవేసుకున్న బంధాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ఈకుటుంబానికి ఈ భూమితో ఉన్న బంధం వందేళ్లుగా కొనసాగుతున్నదన్నారు. తల్లిగంగా నదిలాగే ఈబంధంఎంతో పవిత్రమైనదన్నారు. అవధ్‌లో ప్రారంభించిన రైతుఉద్యమం ఇపుడు నేటికీ కొన సాగుతున్నదని గాంధీ అన్నారు. ఎంతోప్రతిష్టా త్మకమైన ఈస్థానం రాహుల్ నాయనమ్మ ఇందిరాగాంధీ, తాత ఫిరోజ్‌గాంధీలు ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేసారు. అమేథి, రాయ్‌బరేలిలకు ఎన్నికలు ఈనెల 20వతేదీ జరుగుతాయి. అమేథిలో కేంద్రమంత్రి స్మృతి ఇరాని కాంగ్రెస్ అభ్యర్థి కిశోరిలాల్ శర్మపై పోటీచేస్తున్నారు.అమేథి ర్యాలీలో తల్లితోపాటు పాల్గొన్న రాహుల్ మాట్లాడుతూ 42 ఏళ్ల తర్వాత ఈ నియోజకవర్గానికి మొదటిసారి వచ్చానని తన తండ్రి రాజీవ్‌గాంధీ ఇక్కడి ప్రాంత ప్రజలనుంచి నేర్చుకున్న అంశాలనే తనకు అమేథి ప్రజలు కూడా బోధించారన్నారు. ఆసమయంలో ఎలాంటి రోడ్లు, అభివృద్ధి లేదని చెపుతూ ఇపుడు తన తండ్రి, తల్లికి చూపించిన ప్రేమాభిమానాలే తనకు కూడా కనిపిస్తున్నాయని రాహుల్ అన్నారు. రాయ్‌బరేలికి వెళ్లిపోయానని భావించవద్దని అక్కడినుంచి పోటీచేస్తున్నా నేను అమేథికి చెందిన వాడినేనని అన్నారు.

## ఎన్నికల్లో ప్రచారం చేయాలి, బెయిల్ ఇవ్వండి

### సోరెన్ తాత్కాలిక బెయిల్‌పై ఇడి వివరణ కోరిన సుప్రీం



**న్యూఢిల్లీ, మే 17:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ దాఖలుచేసుకున్న తాత్కాలిక బెయిల్ దరఖాస్తుపై సుప్రీంకోర్టు శుక్రవారం ఈడీ వివరణకోరింది. ఈనెల 20వ తేదీనాటికి సోరెన్ అభ్యర్థనపై తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ప్రస్తుతంజరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారంచేయాలని కోరుతూ హేమంత్‌సోరెన్ బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, దీపాంకర్ దత్తాలు ఈ పిటిషన్‌పై సంక్షిప్త సమాధానం ఇవ్వాలని కోరింది. వెకేషన్ బెంచ్‌పై ఈనెల 21వ తేదీ విచారణచేయనున్నట్లు న్యాయమూర్తులు ప్రకటించారు. సీనియర్ న్యాయవాది సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కపిల్ సిబాల్ ఈ కేసులో సోరెన్ తరపున వాదనలు వినిపిస్తున్నారు. కేసులో బెయిల్ మంజూరుచేస్తే జెంఎంఎం నేత తిరిగి జూన్ రెండో తేదీ లొంగిపోతారని ఆయన తన వాదనల్లో వినిపించారు. ఈకేసులు ఇప్పటివరకూ తనపై ఎలాంటి ఆధారాలు చూపించలేదని, తనకు బెయిల్ మంజూరు చేయని పక్షంలో ఎన్నికలు కూడా పూర్తయిపోతాయని, తన పార్టీ తరపున రాష్ట్రంలో తాను ఎన్నికల ప్రచారంచేయాల్సి ఉన్నందున బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కపిల్ సిబాల్‌తోపాటు అరుణబ్ చౌదరి కూడా సోరెన్ తరపున వాదనలు వినిపిస్తున్నారు. జెంఎంనేత ఈకేసులో చెపుతున్న భూమిని తన అధీనంలో ఉంచుకోలేదని, ఆభూమితో సోరెన్‌కు పెద్దగా అవసరం కూడా లేదని వాదించారు. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీరాజు మాట్లాడుతూ సోరెన్‌ను సుదీర్ఘకాలం క్రితమే అరెస్టు చేసామని, ఈకేసులో ఆయన అరెస్టును ఇప్పటికీ సవాల్ కూడా చేయలేదని, అలాగే ఆయన రెగ్యులర్ బెయిల్ డిస్మిస్ చేసిన ఉత్తర్వులపైనా సవాల్ చేయలేదని గుర్తుచేసారు. జనవరి 31వ తేదీ మనీలాండరింగ్ కేసు కింద సోరెన్‌ను అరెస్టుచేసారు. అంతకు ముందురోజే జార్ఖండ్ సీఎంగా సోరెన్ రాజీనామా చేసారు.

## ‘రాయ్‌బరేలి, అమేథి రెండూ నాకు సమానమే’: రాహుల్



**అమేథి, మే 17:** రాయ్‌బరేలినుంచి తాను పోటీచేస్తునప్పటికీ తనకు అమేథి కూడా సమానమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అభివృద్ధిపరంగా రెండు నియోజకవర్గాలు కూడా తనకు సమానమేనని అన్నారు. రాయ్‌బరేలిలో పదిరూపాయలు అభివృద్ధిపనిచేస్తే అదే మొత్తం అమేథిలో కూడా ఖర్చుచేసే విధంగా కృషిచేస్తానని, ఇది అమేథి ప్రజలకు నేనిస్తున్న హామీ అని అన్నారు. సమాజ్‌వాది పార్టీచీఫ్ అఖిలేష్ యాదవ్ మద్దతుతో నిర్వహించిన ర్యాలీలో అమేథి కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ శర్మను గెలిపించాలని కోరారు. 40 ఏళ్లపాటు నిస్వార్థంగా కిశోరిలాల్‌శర్మ ఈ నియోజకవర్గప్రజలకు సేవలందించారన్నారు. నెలకు ప్రతి యువకునికి 8500 భృతి అందిస్తామని, లేదా ఏడాదికి లక్ష రూపాయలు అందుతాయన్నారు. తమ పార్టీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చినవెంటనే ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతామన్నారు. అగ్నివీర్‌స్కీమ్‌కు తమ పార్టీ వ్యతిరేకమని, దేశం కోసం పోరాడే సైనికులకు పింఛన్‌లేని ఉద్యోగభద్రత దేనికని ఆయన పేర్కొన్నారు. అమేథి, రాయ్‌బరేలిలతో తమ గాంధీ కుటుంబానికి ఎనలేని బంధం నెలకొన్నదని, 40 ఏళ్లుగా తమను ఆదరిస్తున్న ఈరెండు నియోజకవర్గాలప్రజలు మరోసారి ఈ నిస్వార్థ సేవకుడు కెఎల్ శర్మను గెలిపించాలని అభ్యర్థించారు.



రాయ్‌బరేలి జిల్లా ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి స్మృతి ఇరాని

## తీహార్ జైల్లో కవితను కలిసిన బాల్క సుమన్, ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో రిమాండులో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను శుక్రవారం ములాఖత్‌లో భాగంగా పార్టీ నాయకులు బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కలిశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తుండడం తెలిసిందే. కాగా కవితను ఆమె కుటుంబసభ్యులు కాకుండా కేవలం పార్టీ నాయకులు మాత్రమే కలవడం ఇదే తొలిసారి. సాధారణ ములాఖత్ కింద బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కవితతో భేటీ అయ్యారు. ఆమెతో అరగంటపాటు ఇద్దరు నేతలు మాట్లాడడంతో పాటు పరామర్శించారు.

## వివేకానందరెడ్డి హత్య కేసు.. సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్‌రెడ్డి

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ శుక్రవారం నాంపల్లిలోని సిబిఐ కోర్టులో జరిగింది. ఈ విచారణకు కడప ఎంపి, వివేకా హత్య కేసులో ముద్దాయిగా వున్న అవినాష్‌రెడ్డితోపాటు ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, మరో నిందితుడు శివశంకర్‌రెడ్డి హాజరయ్యారు. ఇదే కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న మిగతా వారిని జైలు అధికారులు విడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను జూన్ 11వ తేదీకి వాయిదా వేశారు.

## సీనియర్ ఐఎఎస్ మహేశ్‌దత్ ఎక్కా బదలీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17: ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో రాష్ట్రం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల బదలీలకు ఇన్ని రోజులు బ్రేకులు పడగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగియడంలో మళ్లీ అధికారుల ట్రాన్స్‌ఫర్లు మొదలయ్యాయి. తాజాగా గనులు, భూగర్భ వనరుల శాఖ కార్యదర్శి ఎండి మహేష్ దత్ ఎక్కా బదలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రభుత్వం సురేంద్ర మోహన్‌ను నియమించింది. దీంతోపాటు టిఎస్‌ఎండిసి విసి, ఎండిగా సురేంద్రమోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్రంలోని కోర్టుల్లో రూఫ్‌టాప్ పవర్ ఏర్పాటు

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: రాష్ట్రంలోని కోర్టు సముదాయల్లో రూఫ్‌టాప్ విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎస్ రెడ్కో) నిర్ణయించింది. దీనికి సంబంధించి 1120 కిలోవాట్ల రూఫ్ టాప్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టును చేపట్టనుంది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్ర వ్యాప్తంగా 57 కోర్టు సముదాయాల్లో సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రెడ్కో అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టులో మోనో పిఇఆర్‌సి, సోలార్ మాడ్యుల్స్‌తో ఆన్ గ్రేడ్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల రూపకల్పన, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషన్ చేయాల్సి ఉంటుంది. 1120 కిలోవాట్ల సామర్థ్యం, మానో పిటిఆర్‌సి సోలార్ మాడ్యుల్స్‌తో కూడిన రూఫ్‌టాప్ ఎస్‌పివి హైబ్రిడ్ పవర్ ప్లాంటు, నెట్ మీటరింగ్ కింద ఏర్పాటు చేయబడుతుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

# ఓట్ల ఆరాటమే తప్ప జనం యోచనలేని బిజెపి

### కిషన్‌రెడ్డి.. ఢిల్లీ వెళ్లి విపత్తు నివారణ నిధులు తెండి

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: ఓట్ల కోసం ఆరాటం తప్ప బిజెపికి ప్రజల కష్టాల నష్టాల నివారణ కోసం ఆలోచనలేదు కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో తెలంగాణ కిసాన్‌సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఢిల్లీ వెళ్ళి విపత్తు నిర్వహణ కోసం నిధలు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడైనా కిషన్‌రెడ్డి మంత్రిగా నీవు అధికారులతో సమీక్షలు చేశావా అని కోదండరెడ్డి ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి బాధ్యత రాహిత్యం ఎంతగా ఉందంటే రాష్ట్రంలో ఈ ఏడు ఇప్పటి వరకు ప్రకృతి విపత్తు కారణంగా వడదెబ్బ, పిడుగుపాటో, వర్షం కురిసి 97 మంది మరణించారు కానీ ఏనాడు కేంద్రానికి ఈ వివరాలు తెలిపి లేఖరాసిన చరిత్ర కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. కరువుతో ప్రజలకు ఆపద వచ్చినప్పుడు రైతులకు రైతు కూలీలకు గ్రామీణ ప్రాంతాల పేదలు ఎన్ని కష్టాలు ఉన్నా ఓటుహక్కును వినియోగించుకు న్నారనని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ జిల్లాలో మండలాలలో తీవ్రమైన కరువు ఏర్పడిందని బోరుబావులపై ఆధారపడే వ్యవసాయం చేసే రైతులలు రైతుకూలీల ఉపాధి కరువైందని ఆయన ఆవేదన చెందారు. సిఎం రేవంత్‌రెడ్డి తాగునీటికి ఇబ్బంది రాకుండా పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం తో సంప్రదించి నీటిని



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

తెచ్చుకుంటూ ఇలాంటి ప్రయత్నాలుమేం చేస్తుంటే మీరు తీవ్రమై కరువు ఏర్పడిందని రాష్ట్రప్రభుత్వంను నిందించి రాజకీయ ప్రయోజ నాలు వెతుక్కొనే పనిలో వద్దారని కనీసం రెండు రూపాయలుకూడా కేంద్రం ఇవ్వడానికి ముందుకు రాలేదు అదే విధంగా మీరు ఒప్పించుకోలేక పోయారు. గతంలో యుపిఏ హయాంలో మహబూబ్‌నగర్, నల్లగొండకు కరువువస్తే మన్మోమన్‌సింగ్ ఆరెండు జిల్లాలకు2800 కోట్ల రూపాయలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. రైతుల ఉత్పాదకాలపై కూడా జిఎస్‌టి వేసి రేట్లు పెంచిన ఘనత బిజెపిది అని ఆయన ఆరోపిం చారు. కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ళలో రైతులను పట్టించుకోకుండా వ్యవసాయం నిర్లక్ష్యం చేసిం దని అందుకే కరువు వచ్చిందని ఆయన అన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న బైక్.. ముగ్గురు మృతి

### రాంసానిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

జోగిపేట, మే 17, ప్రభాతవార్త: అందోలు మండల పరిధిలో రాంసానిపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై హైదరాబాదుకు వెళ్తున్న కటుంబ సభ్యులు రోడ్డు డివైడర్‌కు ఢీకొనటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు జోగిపేట ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. మద్నూరు మండలం తడ్గూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్(35), సునీ త(30), వారి కుమారుడు నాగేష్(7) శుక్రవారం పనికోసం హైదరాబాదుకు బయలుదేరారు. కాగా అందోలు మండలం రాంసానిపల్లి శివారుకు చేరుకోగానే బైకు అదుపుతప్పి రోడ్డు డివైడ ర్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు ఘటనాస్థలం లోనే మృతి చెందగా నాగేష్‌ను జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## రాహుల్ విజయంతోనే దేశాభివృద్ధి ముడిపడి ఉంది

### నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విజయంతోనే దేశా భివృద్ధి ముడిపడి ఉందని గత పదేళ్ళుగా నిస్సారమైన పాలన అందించడంతో అనేక రంగా లలో భారత్ వెనుకబడి పోతున్న దని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి అన్నారు. శుక్రవారం రాయిబరేలి నియో జకవర్గంలోని దర్యాపూర్‌లో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచా రం చేశారు. రవి మాట్లాడుతూ రాహుల్‌కు భారీ మెజార్టీ ఇవ్వా లని ప్రజలను కోరారు. రవి వెంట అచ్చంపేట శాసనసభ్యులు డా.వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## 42 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలి

### సెక్రటేరియట్ ఉద్యోగస్తుల పే స్కేల్ పెంచాలి


### పిఆర్సీ ఛైర్మన్‌కు స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: తెలంగాణ 2వ పీఆర్‌సీలో 42 శాతం ఫిట్‌మెంట్ కల్పించాలని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ పీఆర్‌సీ ఛైర్మన్‌కి తమ ప్రతిపాదనలను సమర్పించింది. అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి దేవేందర్(ప్రేమ్), కోశాధికారి వంశీధర్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీదేవి తదితరులు తమ అసోసియేషన్ తరపున శుక్రవారం పీఆర్‌సీ ఛైర్మన్‌కి ప్రతిపాదనలు అందజేశారు. సెక్రటేరియటన ఉద్యోగుల పే స్కేల్ పెంచాలని కోరారు. ఉద్యోగుల పనిదినాలను 6 రోజుల నుంచి 5 రోజులకి తగ్గించాలని కోరారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఉద్యోగస్తులకు 30 శాతం హెచ్ఆర్ఏ పునరుద్ధరించాలని.. అలాగే గవర్నర్ సెక్రటేరియట్ ఉద్యోగస్తులకు ఇస్తున్నట్టుగా అదనంగా 8 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగస్తులకు ఛైల్డ్‌కేర్ లీవ్స్‌ని 90 రోజుల నుంచి 2 సంవత్సరాలకు పెంచాలన్నారు.

# తమిళనాడు, కేరళకు భారీ వర్షాలు

### ఉరుములు మెరుపులతో ఈదురుగాలులు

### ఓ మోస్తరు నుంచి కుంభవృష్టి: వాతావరణ శాఖ హెచ్చరిక




చెన్నై, మే 17: నైరుతి రుతుపవనాలు కొంత నెమ్మదిస్తున్నా దేశంలోకి ప్రవేశించే దిశగానే వస్తున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రంతోపాటు, ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఈనెల 19వ తేదీ ప్రవేశించే అవకాశాలున్నాయని, అందువల్లన ఈనెల 31వ తేదీవరకూ కేరళలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ తమిళనాడు సమీపంలో కోమోరిన్‌ప్రాంతంలో తుపానులాంటి వలయం ఏర్పడిందని, ఇలా చివరకు లక్షద్వీప్‌వైపు వెళుతుందని ఈప్రభావం వల్ల దక్షిణాది రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు తమిళనాడు, కేరళ, దక్షిణ కర్ణాటక, కోస్తా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో వచ్చే వారం రోజులపాటు కురుస్తాయని తెలిపారు. రానున్నరోజుల్లో ఒకమోస్తరు వర్షాలు 64.5 మిల్లీమీటర్లనుంచి 115.5 మిల్లిమీటర్లవరకూ తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, మాహే, కర్ణాటకల్లో కురుస్తాయని వెల్లడించింది. ఈనెల 19 నుంచి 21వ తేదీవరకూ ఇలా వర్షపాతం నమోదవుతుంది. ఇక ఒకమోస్తరునుంచి భారీ వర్షపాతం అంటే 115.5 మిల్లీమీటర్లనుంచి 204.5 మిల్లీమీటర్లవరకూ తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, మాహే, దక్షిణ కర్ణాటక తీం ప్రాంతాల్లో 21వ తేదీవరకూ వర్షాలు కురుస్తాయి. 20వ తేదీ ఒకమోస్తరునుంచి కుంభవృష్టి వర్షాలు అంటే 204.5 మిల్లీమీటర్లు అంతకంటే ఎక్కువ భారీ వర్షం తమిళనాడు, కేరళల్లో కురుస్తాయని అంచనావేసింది. తమిళనాడు, కేరళ, దక్షణ కర్ణాటకలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీచేసింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణరాష్ట్రాలకు యెల్లో వాచ్ జారీచేసింది. ఉరుములు మెరుపులతో పడే వర్షాలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పశ్చిమబెంగాల్‌లో 11వరకూ పిడుగుపాటు మరణాలు సంభవించాయి. తెలంగాణలో కూడా ఇదేవిదంగా ఇద్దరుచనిపోయారు. ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావద్దని వాతారణంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ఇంటర్మీడియట్ విద్యలో సాధారణ బదలీలు చేపట్టాలి

### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టిఐజిఎల్ఎ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలోని టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి సాధారణ బదలీలను చేపట్టాలని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్(టీఐజీఎల్ఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్ శుక్రవారం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న రెగ్యులర్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులకి గత 5 సంవత్సరాలుగా బదలీలు జరగపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశామని వారు గుర్తు చేశారు. ఉద్యోగులకు కల్పించే బదలీలతో వ్యక్తిగత అవసరాలతోపాటు వృత్తి నిర్వహణ సామర్థ్యము కూడా పెరుగుతుందన్నారు. ప్రభుత్వం 2018 జూన్ నెలలో ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదలీలకు అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. అప్పుడు సుమారు 500 మందికిపైగా బదలీలతో న్యాయం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచడం వలన అలాగే 317 జీవో అమలు చేయడం వలన కుటుంబాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 23 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న 3600 మందిలో సుమారు 3,096 మందిని రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. వారికి గత 13 సంవత్సరాలుగా బదలీలు లేకపోవడం వలన దాదాపు 20 సంవత్సరాలుగా ఒకే కాలేజీలు పనిచేస్తూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు.

ఈ నేపథ్యంలో సాధారణ బదలీలకు అవకాశం కల్పించాలని వారు విద్యా శాఖ ముఖ్యకార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.

## ద్వంద్వ ఓట్లను తొలగించి ఓటర్ల జాబితా ప్రక్షాళన చేయాలి: నిరంజన్

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: తెలంగాణలో నివసించే ప్రజలకు ద్వంద్వ ఓటుహక్కు ఉందని అక్కడ ఇక్కడ ఓట్లు వేయడం వల్ల ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే ప్రజాస్వామిక ప్రాథమిక హక్కును ఉల్లంఘించడం కిందకు వస్తుందని వెంటనే ఓటర్ల జాబితాను ప్రక్షాళ చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి. నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బోగస్ ఓట్లు, ద్వంద్వ ఓట్లు, మరణించినవారి వోట్లు , ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన తెలంగాణీయు ల ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ, మండలపరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు కూడా త్వరలో వస్తున్నాయని ఆ తరువాత జిహెచ్‌ఎంసి ఎన్నికలు కూడా జరుగుతాయన్నారు.



## దేశభక్తుడు శివకిరణ్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర

- మల్లేపల్లిలో సమరయోధుల పేరిట మొక్కలు నాటి నివాళి
- ఇప్పటివరకు 13,800 కిలోమీటర్లు పాదయాత్ర

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, మే 17, ప్రభాతవార్త : కాకినాడ జిల్లా జగ్గంపేట బ్లాక్ పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చెప్పులు లేకుండా పాదయాత్రగా వెళ్తున్న ఉత్తర ప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాకు చెందిన దేశభక్తి శివసేవక్ శివకిరణ్ సింగ్‌కు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. మాభారతి స్వాతంత్ర్య పోరాటంలో పొరుగు జిల్లాలకు చెందిన అమరవీరులైన భారిక్ వెంకటాచార్లు, తాళ్లపు రెడ్డి కృష్ణ, అలూ ్లరి సీతారామరాజు, మల్లుదొర, టికె రెడ్డి వంటి మహనీయులు మల్లేపల్లిలోని నేరేడు, ఉసిరి, వేప, తులసి, కలకత్తా చెనె ్క జాతీయ రహాదారి-16 ప్రక్కనే అభయ ఆంజనేయస్వామి హనుమాన్ ఆలయంలో అనేక జీవితాలకు ఉపయోగపడే చెట్లను నాటడం ద్వారా నివాళులు అర్పించారు. దాహంతో తాను పాదయాత్రలో మూడు-నాలుగు సార్లు ఆసుపత్రిలో చేరవలిసి వచ్చిందని శివకిరణ్ సింగ్ తెలిపారు. తన పాదయాత్ర మొక్క ప్రధాన లక్ష్యం అత్యంత మహిమాన్వితమైన ఉన్నతమైన బంగారు సింహాసనంపై భారతమాతను సింహాసనం చేయడమన్నారు. వ్యసన ధోరణుల నుండి యువతకు విముక్తి కల్పించి, దేశ ప్రయోజనాలకు సహకరించేలా వారిలో ధైర్యాన్ని నింపడమని మాతృభూమి యొక్క అమరవీరులకు నిజమైన నివాళిగా మొక్కలు నాటడం. దేశ భద్రతలో మోహరించిన ఉభయచర వైమానిక దళాలకు దైవిక రక్షణ కోసం ప్రార్థించడం. సనాతన్ సంస్కృతి అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రజలలో సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమని తెలిపారు. తాను ఇప్పటివరకు 13వేల 800 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగిందని తెలిపారు. తన పాదయాత్రకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# వానొస్తే రోడ్లన్నీ చెరువులే!

• కబ్జాకు గురవుతున్న రహదారులు •వరద నీరు వెళ్లే దారిలేక నీట మునక •రోడ్ల నిర్వహణను పట్టించుకోని అధికారులు

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: జంట నగరాలు, శివారు ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసిన ప్రతీసారి రహదారులన్నీ నదులను తలపిస్తున్న వైనం సర్కారీ విభా గాల వైఫల్యాలకు పరాకాష్టగా నిలుస్తున్నాయి. వేసవి కాలంలో ఉపరితల ఆవర్తనం వల్ల, వర్షాకాలంలో రుతుపవరాల వల్ల వానలు పడ్డప్పుడు రహదారులపై నీరు చే రడం సాధారణమని, ట్రాఫిక్ జాంలు కూడా మామూలేనని అధికారులంటుండడంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం సాయంత్రం జ ంట నగరాలు, శివారు ప్రాంతాలలో భారీ వర్షం ధాటికి రహదారులు చెరువులను తలపించగా గంటల కొద్దీ ట్రాఫిక్‌జాం ఏర్పడి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తెలిసిందే. ఇలాంటి పరిస్థితులు ఎప్పుడో ఒకసారి తలెత్తితే పరవాలేదు కానీ భారీ వర్షం కురిసిన ప్రతీసారి రహదారులపై వరదనీరు గంటల తరబడి అలా గే వుండడం ప్రజలకు కష్టాలను తెచ్చిపెడుతోంది. వర్షాల వల్ల రహదారులపై వస్తున్న వరద నీరు సాఫీగా వెళ్లేందుకు గతంలో వున్న మార్గాలు కబ్జాలకు గురైనా పట్టి ంచుకోక పోవడం, ఆఖరుకు కొన్నిచోట్ల వర్షం నీరు వెళ్లేందుకు అవకాశం వున్న చోట కూడా పాలకులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వుండడం గమనార్హం. హైదరాబాద్ మహా నగరం గురించి ఎంత చెప్పినా తక్కువేనని అందరికి తెలిసిందే. నగరంలోని అనేక ప్రాంతాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విది తమే. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు వున్న అంశాలు సర్కారీ విభాగాల చేతకానితనం, అడ్డగోలు వైఖరి వంటివి అనేకం వున్నాయి. జం ట నగరాల అభివృద్ధికి సర్కారు చేబడుతున్న పథకాల అమలులో మంత్రులు లేదా ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా పాల్గొనే సమయాలలో తప్పించి మిగతా వేళ ప్రజా సమస్యల గురించి పట్టించుకునే నాథుడు వుండడం లేదని ఏ బస్తీలో అడిగినా అక్కడి ప్రజలు చెబుతుంటారు. ఇక అసలు విషయానికి వస్తే నగరంలో ఐదేళ్లుగా తరచూ భారీ వర్షాలు కురుస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో అనేకచోట్ల రహదారులు నదులను తలపిస్తుండడం సాధారణ అంశంగా మారింది. కాలనీలు నీట మునగ డం వెనుక అనేక కారణాలు వున్నా రహదారులు నదులను తలపించడం విచిత్రమైన విషయంగా చెప్పాలి.

రహదారులపై ఎప్పుడో ఒకప్పుడు వరదనీరు రావడం, కొన్ని సార్లు ఇబ్బందులు తలెత్తడం మామూలే అయినా తరచూ ఇదే పరిస్థితులు తలెత్తుతుండడం ఎందుకనేది అధికారులకే తెలియాలి. ప్రధాన రహదారులతో పాటు సమాంతర మార్గాలకు పక్కనే వున్న నాలాలలో వరదనీరు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేస్తే చాలావరకు సమస్య సమసి పోయే వీలున్నా దీని గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదే సమయంలో నాలాలను విస్తరిస్తే వర దనీరు సాఫీగా వెళ్లే అవకాశం వున్నా ఇది కూడా అమలు కాలేదు. నగరంలోని కీలక రహదారి పంజాగుట్ట కూకట్‌పల్లి మార్గంలో భారీ వానలు కురిస్తే కూకట్‌పల్లి వద్ద గల ఐడిఎల్ చెరువు నుంచి



వరదనీరు నేరుగా రహదారిపై వచ్చి చేరి, ఇదికాస్త పోటెత్తే నదిని తలపిస్తుంటుంది. గురువారం సాయంత్రం సరిగ్గా ఇలాగే జరిగింది. దీని కారణంగా సమీపంలోని అనేకచోట్ల నాలుగు అడుగుల మేరకు నీరు నిలిచిపోయింది. దీంతో పాటు సమీపంలోని పలు బస్తీలు, దాదాపు అన్ని మార్గాలలో వరదనీ రు భారీగా చేరడంలో ఇళ్లలోకి నీరుచేరింది. ఖైరతాబాద్, లక్‌డికాపూల్ చౌరస్తాలు వరదనీటిలో మునగడంతో వాహనదారులు పడరాని పాట్లు పడ్డారు. దీంతో పంజాగుట్ట, బేగంపేట్ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. మలక్‌పేట్‌లో భారీ వర్షం కురిస్తే రైల్వే అండర్ పాస్ వద్ద వరదనీరు వచ్చి చేరడం పరిపాటిగా మారుతోంది. ఆఖరుకు సచివాలయం వద్ద వరదనీరు చేరినా ఈ నీటిని వెంటనే తొలగించే వ్యవస్థ లేక పోవడం గమనార్హం. శివార్లలోని అనేక ప్రాంతాలలోనూ వరదనీరు రహదారులపై చేరడంతో ట్రాఫిక్‌కు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. షేక్‌పేట్ మార్గంలో వరదనీరు బీభత్సం సృష్టించి అనేక కాలనీలను జలమయం చేశాయి. దీంతో షేక్‌పేట్ వద్ద గల రెండు ఫ్లై ఓవర్లపై ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఇక నగరం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే బెంగళూరు, విజయవాడ, ముంబాయి జాతీయ రహదారుల పైనా ఇలాంటి పరిస్థితుల్లే వున్నాయి. జాతీయ రహదారుల పక్కన గల చెరువులు వర్షం కురిసిన ప్రతీసారి పొంగుతుండడంతో ఆ నీరంతా రహదారులపై చేరి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించసాగింది.

**వరద కాలువల పునరుద్ధరణ ఒక్కటే మార్గమంటున్న నిపుణులు**

ఇదిలా వుండగా నగరంలో భారీ వర్షం కురిసిన ప్రతీసారి వరదనీరు రహదారులను ముంచెత్తకుండా వుండాలంటే యుద్ధ ప్రాతిపాదికన వరదనీటి కాలువలను పునరు ద్ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో నాటుసారా ఆనవాళ్లు లేకుండా చేయాలి

### ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ అన్నారు. తెలంగాణలో నాటుసారా ఆనవాళ్లు లేకుండా చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శుక్రవారం నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణలో నాటుసారా తయారీ చేస్తున్నట్లు ఇటీవల అధికారులు నిర్వహించిన దాడుల్లో తేలిందన్నారు. రాష్ట్రంలోని 26 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారు చేస్తున్నట్లు బయటపడిందనీ, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు కలిసి మూడు నెలల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటు సారా తయారీ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించమని ఆదేశించిందని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా చాలా ప్రాంతాల్లో నాటుసారాతో పాటు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వస్తున్నట్లు తేలిందన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ నాటుసారాను ఆగస్టు నాటికి పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలు రూపొందించుకుని కార్యాచరణ ప్రారంభించాలన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

శనివారం, 18 మే, 2024



స్వరూపానందేంద్ర సరస్వతి పీఠంలో ..

# శ్రీరంగనాథ రాజు, కెకె రాజు



విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

పెందుర్తిలోని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారిని శుక్రవారం శ్రీ శారదాపీఠంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాదరాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నికల్లో వైసిపిదే విజయమని వారిద్దరు పేర్కొన్నారు.

# గంటాను కలిసిన వంగలపూడి అనిత


8లో

# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిదే అధికారం

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా


8లో

# కంచరపాలెం ఘటనకు రాజకీయాలకు సంబంధం లేదు

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

విశాఖలో ఓ కుటుంబంపై దాడి జరిగిన విషయానికి సంబంధించి రాజకీయాలకు సంబంధం లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన విశాఖలో విలేకరులతో మాట్లాడుతూ జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరగబోతోందని, 9న ఈ రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేయబోతున్నారన్నారు. నిన్న విశాఖ పార్లమెంట్ పరిధిలోని కంచరపాలెంలో జరిగిన దాడి ఘటనను రాజకీయ కోణంలోకి తీసుకువచ్చి లేనిపోని ఆపోహాలు సృష్టిస్తున్నారు. ఆ సంఘటనకు రాజకీయాలతో సంబంధం లేదనేది నా అభిప్రాయం ఉత్తరాంధ్ర ప్రాంతం అంటే శాంతియుతంగా - మిగతా 8లో

# పెందుర్తిలో హోరాహోరీ

అదీప్‌రాజ్‌కే గెలుపు అవకాశాలు.. వైసిపి వైపే మహిళల మొగ్గు



అనకాపల్లి, మే 17, ప్రభాతవార్త

జరిగిన ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గంలో నువ్వా నేనా అన్న రీతిలో హోరాహోరీ పోరు జరిగింది. నియోజకవర్గంలో మహిళల ఓట్లు కీలకంగా మారాయి. మెజారిటీ శాతం మహిళలు వైసీపీ వైపు ముగ్గు చూపినట్లు తెలుస్తోంది సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాలు మరోసారి వైసీపీ వైపు మొగ్గు చూపింది ఈ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు పెద్ద సంఖ్యలో నిరుపేదలకు అందించారు. ఈ ఓటు బ్యాంకు ఆయన గెలుపుకు దోహదం చేస్తుందని తెలుస్తుంది. అలాగే చాలా గ్రామాల్లో రహదారుల నిరా ్మణం జరుగగా మరికొన్ని - మిగతా 8లో

# మోదకొండమ్మ జాతర తేదీల్లో మార్పు

వచ్చేనెల 9,10,11న నిర్వహణ.. ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్టే కారణం




పాడేరు,మే17,ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో మెడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నిబంధనలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకూ 144 సెక్షన్ అమలులో ఉన్నం దున ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్యం ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలు (రాష్ట్ర గిరిజన జాతర) ఈనెల 19,20,21 తేదీల్లో జరగాల్సి ఉన్నా.. ఎన్నికల నిబంధనలు అల్లూరి జిల్లా కలెక్టర్,జిల్లా పోలీసుల సూచనలు మేరకు వచ్చేనెల 9,10,11 తేదీల్లో ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయిం చామని పాడేరు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్‌ప ర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి -మిగతా 8లో

# వంశీకృష్ణ శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ కార్పొరేటర్లు

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

జనసేన విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌ని టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జీవీఎంసీకి సంబందించిన, రాబోవు రోజుల్లో చేపట్టాల్సిన పలు అంశాలపై చర్చించారు. గంధం శ్రీనివాసరావు పల్లా శ్రీనివాసరావు, గొలగాని వీరరావు, గొలగాని పోలరావు, రాజశేఖర్ , బల్లా శ్రీనివాస్ వరాహ నరసింహం గోడి నరసింహచారి, మొల్లి లక్ష్మణ్‌రావు, తెడ్డు రాజుతో పాటు పలువురు టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

ఏయూలోని ఇంజనీరింగ్ కళాశాలను కలెక్టర్‌తో పాటు సందర్శించిన సిపి రవిశంకర్


8లో



# కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదు



విశాఖపట్నం,మే 17 ప్రభాతవార్త

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు అయింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు-2023 లో తనకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని చెప్పి కేఏ పాల్ మోసగించా రంటూ అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. టికెట్ ఇస్తానని కేఏ పాల్ నుంచి రూ. 50 లక్షలు తీసుకున్నారని రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్‌కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు అయింది. రూ.30 లక్షలు ఆన్‌లైన్‌లో చెల్లించానని మిగిలిన రూ.20 లక్షలను పలు దఫాలుగా చెల్లించినట్లు ఫిర్యాదు పేర్కొన్నారు. కిరణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేఏ పాల్‌పై చీటింగ్ చేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ నెల 13న జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో కేవి పాల్ విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసిన విషయం తెలిసందే తానే గెలవబోతున్నట్లు పాల్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. తాను గెలవబోతున్నట్లు ఇంటెలిజెన్సీ వాళ్ళు కూడా తనతో చెప్పారని ఆయన అంటున్నారు. మరి జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాల్లో ఆయన అదృష్టం ఏవిధంగా ఉందో వేచిచూడాలి .

# సపోటా పంటతో ఆర్థిక లాభాలు

ఎకరానికి రూ. 30 వేలు నుంచి రూ.50 వేలు ఆదాయం


10లో

# ఎన్నికల తర్వాత వైసీపీ నేతల దాడులు దారుణం

- బీజేపీ ఉత్తర అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం,మే 17 ప్రభాతవార్త

కూటమికి ఓటు వేసారని నెపంతో ఒక కుటుంబంపై వైసీపీ నేతలు దాడి చేశారని పోలీసులు కూడా వీటి పై పట్టించుకోవడంలేదని ఉత్తరనియోజవర్గం బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు తెలిపారు. శుక్రవారం ఉత్తరనియోజవర్గం ఎన్నికల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఎన్నికల తర్వాత వైసీపీ నేతలు దాడులు చేయడం దారుణంఅని విశాఖ నుంచి సంస్కృతిని వైసీపీ సర్వనాశనం చేస్తుందని విమర్శించారు. బర్మా క్యాంప్‌లోని ధనలక్ష్మి కుటుంబం టీడీపీ ,బీజేపీ ఓటు వేశారని వైసీపీ నేతలు దాడి చేశారని ఆరోపించారు. వైసీపీకి ఓటు వేయలేదని దాడి చేస్తే పోలీసులు కుటుంబ గొడవలని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వైసీపీకి రోజులు ముగిశాయని, ఈ దాడిని సీపీ దృష్టికి తీసుకువెళ్ళి బాధితు లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురువుతున్నారని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ధనలక్ష్మి కుటుంబంపై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. జనసేన ఉత్తర ఇంచార్జీ పసుపులేటి ఉషాకిరణ్, బాధితులు ధనలక్ష్మి, నూకరత్నం పాల్గొన్నారు.



ముడిసరుకు రవాణా సమస్య పరిష్కరించినందుకు ..

# ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్‌కు కృతజ్ఞతలు



విశాఖపట్నం, మే 17,ప్రభాతవార్త

అదానీ గంగవరం పోర్ట్ నుండి విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి అత్యంత అవసరమైన ముడి సరుకు రవాణా సమస్యను పరిష్కరించినందుకు వాటాదారులకు (స్టేక్ హోల్డర్స్) అందరికి ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్ భట్ తన ప్రగాడ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ నుండి ఆర్ఐఎన్ఎల్ విశాఖపట్నం ఉక్కు కరా ్మగారానికి పున:ప్రారంభమైన అత్యంత అవసరమైన ముడిసరుకు రావాణా అయ్యింది. భారత ఉక్కు పరిశ్రమలో కీలకమైన సంస్థ అయిన రా ష్ట్రీయ ఇస్పాత్ నిగమ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్), విశాఖ ఉక్కు కర్మాగారం మెస్సర్స్ అదానీ గంగవరం పోర్టు కార్మికుల ఆందోళన కారణంగా 12 ఏప్రిల్ 2024న అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (ఎజిపిఎల్) వద్ద కార్యకలాపాలు నిలిచిపోవడం వలన అత్యంత సవాలును ఎదుర్కొందని అతుల్‌భట్ పేర్కొన్నారు. ఈ అంతరాయం వల్ల విశాఖ ఉక్కు కర్మాగారంయొక్క ఉత్తత్తి ప్రక్రియలకు కీలకమైన అవసరమైన ముడిపదార్థాలు, కోకింగ్ బొగ్గు, సున్నపురాయిని (లైమ్‌స్టోన్) సేకరించే ఆర్ఐఎన్ఎల్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందన్నారు. ఈ సవాళ్ళ నేపథ్యంలో - మిగతా 8లో

మహిళలపై దాడి ఘటనా..

# స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

వ్యక్తిగత గొడవలకు రాజకీయ రంగు పులిమితే చర్యలు : డిసిపి సత్తిబాబు


8లో

# ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుంది

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమా అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధంగా వస్తుందో కూడా ఏపీ ఏజ్ (గ్రూప్‌లవారు పోల్ చేశారో కూడా బయటకు వస్తున్నాయి. సర్వేలు వచ్చాక జగన్మోహన్‌రెడ్డి నిన్న ఐప్యాక్ టీం దగ్గరికి వెళ్ళి ఒక చిన్న ఓదార్పు యాత్ర చేశారు. ఎన్నికల్లో ఓటమిపాలైతే వైసీపీని మూసేస్తానని జగన్ చెప్పగలడా ఆలా ప్రతిపక్షంలో కూర్చునే బాధ్యత వుండి ఉన్నారు. ఐప్యాక్ ఆఫీస్‌లో కోతలు కోశారు. వెనుక కూర్చున్న బొత్స ముఖం వాలిపోయివుండి అని ఏదేవా చేశారు. ఓటమి ఖాయమని ఐ ప్యాక్ స్పష్టంగా చెప్పిందని తెలిపారు. జగన్ పాలనలో ఫలానా వర్గం బాగుందని చెప్పుకోగలిగారా అని ప్రశ్నించారు. అన్ని వర్గాలను నాశనం చేసిన జగన్ ప్రభుత్వాన్నిదించడానికి అర్ధ రాత్రి 2 వరకూ ఓటు వేశారని అన్నారు. 15 క్రెడిబిలిటీ వున్న సర్వే సంస్థలు చెప్పినవాటిలో ఇంకా మేము అధికారంలోకి వస్తామనడం మూర్ఖత్వమే అని పేర్కొన్నారు. లెక్కింపు రోజు వైసీపీకి బూత్ ఏజెంట్లు కూడా దొరకని పరిస్థితి వస్తుంది అని అన్నారు. రుషికొండగా ఇప్పటికే జీవోలను నోట్ ఫైల్స్‌ను ఈ ఆఫీస్ అప్‌గ్రేడ్ పేరుతో నాశనం చేస్తున్నారు. అని ఆరోపించారు. దీని వెనకాల కుట్ర ఏంటో చేసిన దుర్మార్గం అంతా రాజాయోట ప్రభుత్వం చూడకుండా చేస్తున్నారు. అని దుయ్యబట్టారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం కోసం ఐప్యాక్ సమావేశం పెట్టారు. పాత ఫైల్స్ ను ధ్వంసం చేస్తోన్న అంశంపై ఎలక్షన్ కమిషన్ ఫిర్యాదు చేశామని తెలిపారు. పల్నాడు ఎస్పీ అనంతపురం ఎస్పీత ఎలా బ్రష్టుపట్టిపోయారో మీడియానారు కళ్ళు తెరవాలి. చట్టాన్ని ఉల్లంఘించి చేసిన ఆదేశాలకు తలాడించిన ఐపీఎస్‌ల గతి గమనించండి వైసీపీ జోనల్ ఇన్చార్జ్‌లే ఓపోతామని చెప్తున్నారు. జగన్‌సింగిల్ డిజిటికే పరిమితమవుతాడు అని అన్నారు. అందుకే దేశం మొత్తం రాష్ట్ర వైపు చూస్తున్నారు. జూన్ 4 ఫలితాలు అనుకూలంగా రాకపోతే పార్టీని ఏం చేస్తారో చెప్పాలి. జూన్ 9న విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తారట అని వ్యంగంగా వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర కి ఏమి చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకున్న విమ్మల్ని ప్రజలు ఎందుకు గెలిపిస్తారా అని అనుకుంటున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆరాచకాలు అవినీతిపై విచారణ చేయిస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లాడగల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెం ఘటనకు రాజకీయాలతో సంబంధం లేదు

7వ పేజీ తరువాయి..

సోదరభావంతో ఉండే ప్రాంతం శాంతియుతమైన మా ఉత్తరాంధ్ర ప్రాంతంలో రాజకీయ లబ్ధి కోసం లేనిపోని ఆరోపణలు చేస్తూ అల్లర్లకు ప్రేరేపించవద్దని తెలిపారు. నా మనవి పోలీసులు కూడా నిష్పక్షపాతంగా ఏ సంఘటన జరిగినా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ హింసలోని ఏ రాజకీయ పార్టీ ఉన్నా తప్పును తప్పుగా చూస్తూ చర్యలు తీసుకోవాలని నా మనవి. ఇదే సందర్భంలో రాజకీయ నాయకులు కూడా అవసరమైన నిందారోపణలు చేయడం కూడా తగదని తెలిపారు. లేని పోని ఆరోపణలు చేసి హింసను ప్రోత్సాహించవద్దు వైఎస్సార్సీపీ దానికి పూర్తిగా వ్యతిరేకం అలాంటి హింసా సంఘటనలు జరిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం ఈ ఘటనపై ఎవరు మాట్లాడినా సంఘటనా పూర్వాపరాలు తెలుసుకుని మాట్లాడాలని మీడియా కూడా వాస్తవాలు ప్రచురించాలని అని వివరించారు. ఒక వేళ అది కక్షపూరిత చర్య అయితే మాత్రం నిష్పక్షపాతంగా చర్య తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నా జూన్ 9న జగన్ ప్రమాణస్వీకారం అనంతరం విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కూడా కానుంది. ప్రపంచ స్థాయిలో విశాఖ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అటువంటి వాతావరణాన్ని చెడగొట్టవద్దు. ఈ ప్రాంత శాంతిభద్రతలు కాపాడుకోవాల్సిన బాధ్యత అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఏ ప్రాంతంలో అధికారులు మార్పుల్లో అక్కడే అల్లర్లు జరిగాయి. ఎన్నికల కమిషన్ నియమించిన ఓ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల మేం గవర్నర్‌ని కలిసి ఫిర్యాదు చేశాం ఏదైనా ఫిర్యాదు వస్తే దాన్ని క్షుణంగా పరిశీలించకుండానే చర్యలు తీసుకుని అధికారులను మార్చారు ఏ ప్రాంతంలోనైతే జిల్లా అధికారులను మార్చారో ఆ ప్రాంతంలోనే అల్లర్లు చెలరేగాయి అని అన్నారు. జరిగిన సంఘటనలపై ముందస్తుగా కానీ ఆ తర్వాత కానీ ఆలోచన చేయలేదనే అంశంపై చర్యలు తీసుకోవాలని గవర్నర్ నికోరాం. ఆలాంటి సున్నితమైన సమయంలో ఒక అధికారిని నియమించే ముందు ఆ అధికారి పూర్వాపరాలు గురించి కూడా తెలుసుకోవాలని గతంలో ఆ అధికారి ఉద్యోగ బాధ్యతల్లో ఎలా పనిచేశారు. ఎటువంటి సంఘటనలు జరిగాయో కూడా పరిగణలోకి తీసుకోవాలి అలా చేయకపోవడం వల్ల తొందరపాటు నిర్ణయాల వల్ల ఈ అల్లర్లు జరిగాయని మేం చెప్పాం. ఆ అంశంపై గవర్నర్ తో పాటు కేంద్ర ఎన్నికల కమిషనకి కూడా ఫిర్యాదు చేశాం. అని ఆ తర్వాత వారు తీసుకున్న చర్యలు కూడా మీరంతా చూశారు రాబోయే ఐదేళ్ళ మళ్ళీ పరిపాలించాల్సింది. వైఎస్సార్సీపీ కాబట్టి, అలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదని మేం భావించాం అని అందరూ శాంతియుత వాతావరణంలో మెలగాలని మేం ఎప్పుడూ కోరుకుంటాం అని అన్నారు. 175సీట్లకు 175సీట్లు సాధించే దిశగా అడుగులు వేశాం అని సీట్లలో గెలుస్తాం అధికారులెవరైనా చట్టానికి లోబడి పరిపాలన చేయాలి కానీ పక్షపాత ధోరణితో ఉండకూడదు అని అన్నారు. జగన్ ప్రమాణస్వీకారం తర్వాత విశాఖ కేంద్రంగా పరిపాలనకి పునాదులు అలోచిస్తాం రుషికొండలో కట్టిన అధికారిక భవనాలు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వాటిని ఏం చేయాలో నిర్ణయిస్తాం ముఖ్యమంత్రి అధికారిక నివాసంగా ఉంచాలా లేదా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వాటిని ఏం చేయాలో నిర్ణయిస్తాం ముఖ్యమంత్రి అధికారిక నివాసంగా ఉంచాలా లేదా ముఖ్యమంత్రి పరిపాలన భవనంగా పెట్టాలా అనేది నిర్ణయం తీసుకుంటాం ఆ కట్టడాలను చూసి నాని ఎవరి సొంతం కాదు అని అన్నారు. ఆ భవనాలు బొత్స సత్యనారాయణ, జగన్మోహన్‌రెడ్డి భవనాలు కావని తెలిపారు. ఓడిపోతారని తెలిసే మహానాడు రద్దు టీడీపీ మహానాడును ఎవరైనా క్యాన్సిల్ చేస్తారా? అక్కడ విషయం లేదు కాబట్టి క్యాన్సిల్ చేశారు. నిజంగా వాళ్ళే గెలిచేటట్టయితే ఆ మహానాడును ఇంకా ఘనంగానూ చేసేవాళ్ళు కదా..?నిరసనదీపాలు టీడీపీ పెదిపోయి క్యాన్సిల్ చేసి ఉంటారు. అది వారి పార్టీ వ్యవహారం దానిపై నేను కామెంట్స్ చేయదలుచుకోలేదన్నారు. కేంద్రంలో మన రాష్ట్రంపై ఆధారపడే ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నాం ఒక బాధ్యత కలిగిన పార్టీగా పోరుడేగా కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వం రావాలనే కోరుకోవాలి కానీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మనపై మా పార్టీపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో రావాలని కోరుకుంటున్నాం … రాష్ట్రంలో 175 సీట్లకి 175 గెలుస్తామంటే ఉత్తరాంధ్రలో 34కి 34 సీట్లు వస్తాయని అర్థం విశాఖ రాజధానిగా మేం మేనిఫెస్టోలో పెట్టాం ప్రజాతీర్పును కోరామని టీడీపీ విశాఖ రాజధాని అనే అంశాన్ని తన మేనిఫెస్టోలో పెట్టలేదు ప్రజాతీర్పు వచ్చిన తర్వాత మేం న్యాయస్థానాలను కూడా కోరతాం … ప్రజాతీర్పు కూడా అనుకూలంగా ఉందని చెప్పి న్యాయపూరితంగా కోరదాం న్యాయస్థానాలను పద్ధి అడుక్కోవాలని మూస్తాం. పెద్ద మనసుతో ప్రజల అభిప్రాయాన్ని గమనించాలని విన్నపిస్తాం అభివృద్ధిని ఆటంకపరుస్తున్న రాష్ట్ర ద్రోహుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతామని వివరించారు. టీడీపీ వాళ్ళ భ్రమల్లో ఉంటే ఉండనివ్వండి తినబోతూ రుచి ఎందుకు…? మరో నాలుగు రోజులు పోతే ఫలితాలే వస్తాయి కదా? టీడీపీ వాళ్ళు భ్రమల్లో ఉంటే…ఉండనివ్వండి తినబోతూ రుచి ఎందుకు,…?మరో నాలుగు రోజులు పోతే ఫలితాలే వస్తాయి కదా? టీడీపీనే వస్తుందని ఎవరైనా భ్రమల్లో ఉంటే ఉండనివ్వండి దానికి మేమెందుకు కామెంట్ చేయాలి….? దేశంలో బ్రహ్మాండమైన సీట్లతో జూన్ 9న జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. 175కు దగ్గరగా వస్తాం…ఒకటే రెండు ఎమైనా తేడా ఉంటే నివి ఉండొచ్చు ఆ రెండూ సంభ్రమాలు పవన్ కళ్యాణ్ గెలుస్తారని మీరు అనుకుంటే లోకేష్ బాలకృష్ణ ఓడిపోతారా..?ఆ రిటైర్డ్ ఐపీఎస్ అధికారిపై ఏ ఒత్తిడి ఉందో…కొంతమంది ఒత్తిడితో ఆయన అలాంటి నిర్ణయాలు తీసుకున్నారని మేం అనుకుంటున్నాం అందుకే ఆ రిటైర్డ్ ఐపీఎస్ అధికారిపై ఫిర్యాదు చేశాం. దేశంలో ఎంత మంది సీనియర్ అధికారులు ఉండగా ఈ రిటైర్డ్ అధికారిని ఇక్కడ నియమించ వదం ఏంటి..?అతనికి ఏం అధికారం ఉంటుంది..? ఏం బాధ్యత ఉంటుంది?ఒక రిటైర్డ్ అధికారి ఇక్కడకు వస్తారు. మరో రిటైర్డ్ అధికారి ఇంటికి సెక్రెటేరి భోజనానికి వెళ్ళారు … వారిద్దరి పరిపాలనలో చర్చలు కనిపిస్తాయి……అనటు అలాంటి అనుమానాలకు ఆ అధికారి ఎందుకు తావివ్వాలి? అని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

## ముడిసరుకు రవాణా సమస్యల పరిష్కరించినందుకు ..

# ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్‌కు కృతజ్ఞతలు

7వ పేజీ తరువాయి..

అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ నుండి ఆర్ఐఎన్ఎల్ అవసరమైన ముడిసరుకు రవాణా సంక్షోభాన్ని పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన వాటాదారులందరికి, వారి సమిష్టి కృషికి ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్ తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్టేక్ హోల్డర్స్ అందరి సమిష్టికృషి ఆర్ఐఎన్ఎల్ కార్యకలాపాల కొన సాగింపును నిర్ధారించడంలో ఈప్రాంతంలో ఆర్థిక వృద్ధిని కొనసాగించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్ తన సందేశంలో జిల్లాపరిపాలన విభాగం (డిస్ట్రిక్ట్ అడ్మిని స్ట్రేషన్) ,విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌పట్టా నివసిస్తున్న సోదరులు, సోదరీమణులు, ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు అన్ని ట్రేడ్‌యూనియన్‌సభ్యులు, స్టీల్‌ఎగ్జిక్యూటివ్స్ ,అసోసియేషన్ (ఎస్ఇఎ), ప్రజాప్రతినిధులు, ఎన్‌జిఓలు, ఎంఎస్ఎంఇలతో పాటు సహ కార్మికులు, ఇతర వాటాదారులు, నిర్వాసితులైన వ్యక్తుల ఈ తీవ్రమైన ముడిసరుకు సంక్షోభాన్ని తక్షణమే పరిష్కరించడంలో ఆర్ఐఎన్ఎల్‌తో కలిసి పనిచేయడంలో సకాలంలో జోక్యం చేసుకున్నందుకు అతుల్‌భట్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ క్లిష్టమైన విషయంలో కస్టమర్లు, విక్రేతలతో (వెండర్స్) సహ అన్ని వాటాదారుల (స్టేక్ హోల్డర్స్) నుండి లభించిన నిరంతర మద్దతు ఆర్ఐఎన్ఎల్ యొక్క నిరంతరాయ మరియు సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి ఎంతో ముఖ్యమైనదని మరియు ఆర్ఐఎన్ఎల్ యొక్క విలువైన ఆస్తులు, ఉద్యోగాలు మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని కొనసాగించడంలో ఎంతగానో సహాయపడుతుందని ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్ చెప్పారు.ఈ సందర్భంగా భారతప్రభుత్వ కేంద్ర ఉక్కు శాఖా మంత్రిత్వశాఖకు, ఉక్కు మంత్రిత్వశాఖ అధికారులకు, సెయిల్ యాజమాన్యానికి ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి వారి నిరంతర మద్దతు , మార్గదర్శకత్వం అందించినందుకు అతుల్‌భట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్టేక్ హోల్డర్స్ 15 అందరి సమిష్టి కృషి ఆర్ఐఎన్ఎల్ కార్యకలాపాల కొనసాగింపును నిర్ధారించడంలో ప్రత్యేక సహకారం అందించినందుకు ఎపిఇపిడిసిఎల్ (ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్)కు ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్ అన్నారు. ఆర్ఐఎన్ఎల్ యొక్క తీవ్రమైన ముడిసరుకు సంక్షోభాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సానుకూల సమాచారాన్ని అందించి వరకు హైలైట్ చేసినందుకు యావత్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పాడేరు మోదకొండమ్మ ఉత్సవ తేదీల్లో మార్పు

7వ పేజీ తరువాయి..

ప్రకటించారు.ఎన్నికల కోడ్,144 సెక్షన్ అమలులో ఉన్నందున ఆలయకమిటీ ఉత్సవ కమిటీ అత్యవసర సమావేశం ఆలయ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన కమిటీ చైర్‌పర్సన్,ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవకమిటీ ఆలయ కమిటీ నెలా పదిహేను రోజులుగా ఎంతో శ్రమించి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు దాదాపుగా 98 శాతం పూర్తి చేసామని అయితే రాష్ట్రంలో ఎన్నికల కోడ్,144 సెక్షన్ అమలులో ఉన్నందున ఉత్సవాలకు ఖచ్చితంగా అన్ని శాఖ అధికారులు సహాయ సహకారాలు అందించాల్సి ఉన్న దృష్ట్యా అమ్మవారి ఉత్సవాలను తేదీలను మార్పు చేయడం ఉత్సవ కమిటీ,ఆలయ కమిటీ గ్రామ పెద్దలు ఏకగ్రీవ తీర్మాణంతో ఉత్సవాలు తేదీలను మార్పు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.తేదీలు మార్పు చేయడంతో ఉత్సవాలు మరింత ఘనంగా జరుపుకోవడానికి సమయం ఉండటంతో ఉత్సవ,ఆలయ కమిటీ నిరుత్సాహ పడకుండా ఇంకా ఉత్సహంగా జరుపుకోవడానికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు.ఉత్సవాలు మూడురోజుల పాటు అన్ని సాంస్కృతి కార్యక్రమాలు అమలు చేయడానికి అన్ని సిద్ధం చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు మాట్లాడుతూ ఎన్నికల నిబందనలు భాగంగా అనివార్య కారణాల వల్ల అమ్మవారి జాతర తేదీలను వాయిదా వేయడం జరిగిందని అయితే జూన్9,10,11 తేదీల్లో జరగనున్న ఉత్సవాలకు విద్యుత్ సౌండ్స్‌లైటింట్,జెయింట్ వీల్ కళాకారులు,వర్తకు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి మరింత ఘనంగా ఉత్సవాలు నిర్వహించడానికి సహకరించాలని సింహాచలం నాయుడు తెలిపారు.సమయం ఉన్నందున ఉత్సవాలకు విరాళాలు ఇవ్వని వారు ఉత్సవాలకు విరాళాలుఇచ్చి సహకరించాలని ఆయన కోరారు.పాడేరు మోదకొండమ్మ ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ మాట్లాడుతూ ఎన్నికలు లేకుండా ఉంటే ఇప్పటికే అమ్మవారి ఉత్సవాలు 12,13,14 తేదీల్లో అయిపోయి ఉండేవని అయితే ఎన్నికల కారణంగా ఆ తేదీలను వాయిదా వేయడం జరిగిందన్నారు.అయితే దోషం పోవడానికే ఎన్నికల కోడ్ కారణంగా నిర్ణయించిన తేదీలు మార్పు జరిగిందేమో అంటూ ఎవరికైనా రెండో వివాహం జరిపించాలంటే దోషంలో భాగంగా వేరేగా రెండో వివాహం జరిపిస్తారని ఈ దోషం పోవడానికే ఏమో అమ్మవారు ఆటంకం ఏర్పాటు చేసిందోమో మన చేతుల్లో లేదని ప్రత్యామ్నాయంగా అమ్మవారి ఉత్సవాలు తేదీలను జూన్ నెల 9,10,11 తేదీలు బాగున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ తెలిపారు.ఈ అత్యవసర సమావేశంలో ఉత్సవకమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్, కొమ్మోజి వెంకట రమణ.తమర్భ ప్రసాదనాయుడు,ఇమ్మిడిశెట్టి అనీల్‌కుమార్,ఉప్పల వెంకటరత్నం, రాజబాబు, వెయ్యాకులు సత్యనారాయణ,ముకుందరావు,ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు బూరెడ్డి నాగేశ్వరరావు, సాధనాల ఈశ్వరమ్మ,కెజియా రాణి,కొట్టగుల్లి పోతురాజు,దాసరి నాగు,బేరా నాని, శ్రీనాధు శ్రీనివాసరావు, కొణతాల సతీష్,త్రినాథ్,బాలన్నమాస్టార్,బాబురావుమాస్టార్,కుడుముల వెంకటరమణ, దిలీప్,ఇందల శ్రీను,ధర్మారావు, కమిటీ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పెందుర్తిలో హోరాహోరీ

7వ పేజీ తరువాయి..

ప్రాసెస్‌లో ఉన్నాయి. మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయి. దీనిపట్ల ఓటర్లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సంక్షేమ పథకాల ద్వారా 438 కోట్లతో నియోజకవర్గంలోని నిరుపేదల సంక్షేమానికి వెచ్చించడం ఆదీప్‌రాజ్‌కు కలిసివచ్చింది. అలాగే 89726మందికీ ప్రభుత్వం పథకాల ద్వారా మేలు జరిగింది. చాలా మంది మహిళలను సర్వే చేయగా పథకాలు అందించిన ప్రభుత్వానికి బాసటగా ఓటు వేసామని చెప్పడం విశేషం వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని పథకాలు ఉన్నాయో అన్నింటినీ సద్వినియోగం చేసుకుని పేదలకు అందించడం ఈ ఎన్నికల్లో అదీప్ రాజ్‌కు బాగా కలిసివచ్చిందని పబ్లిక్ టాక్ అలాగే పరవాడ పెందుర్తి మండలంలో పెద్ద సంఖ్యలో ఉన్న వెలమ సామాజిక వర్గం అదాప్‌కు అండగా నిలిచిందని సబ్బవరం మండలంలో మాత్రం అభ్యర్థులు ఇద్దరికి బాగుందని అంటున్నారు. అలాగే నియోజకవర్గంలో రెండవ స్ధానంలో ఉన్న కాపుసామాజిక వర్గం నుంచి పెద్ద ఎత్తున ఓట్లు పంచకర్ల రమేష్‌బాబుకు పోలైనట్లు తెలుసుస్తోంది ఇక జీవీఎంసీ 88వ వార్డులో అదీప్‌రాజ్‌కు పెద్ద సంఖ్యలో ఓట్లు పోలైనట్లు సమాచారం ఇక టిడిపి విషయానికి వస్తే తమ పార్టీ ఉనికి దెబ్బ తింటుం దని కేడర్‌లో చర్చ గట్టిగానే జరిగినట్లు తెలిసింది ఈకారణంగా ఆ పార్టీ ఓట్లు కొన్ని వైసీపీకి పడినట్లు భోగట్టా..

# ప్రపంచ హైపర్‌టెన్షన్ డే 2024

విశాఖపట్నం/ పిఎంపాలెం,మే 17
ప్రభాతవార్త




థీమ్ మీ రక్తపోటును కచ్చితంగా తెలుసుకోండి, నియంత్రించుకోండి, ఎక్కువ కాలం జీవించండి. శుక్రవారం ప్రపంచ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఆదేశాలు మేరకు విశాఖ జిల్లాలో డా.జిగదీశ్వరరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖా ధికారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో నెల రోజులు వరకు ప్రతి ఆరోగ్య కేంద్రాలలో ఉచిత రక్తపోటు స్క్రీనింగ్‌లను నిర్వహిస్తూన్నాట్లు తెలిపారు. 30 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా జిల్లావైద్య ఆరోగ్యశాక ధికారి కోరారు. అధిక రక్తపోటుతో కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడానికి అంకితంచేయబ డింది. అధిక రక్తపోటు అనేది సిస్టోలిక్ రక్తపోటు స్ధిరంగా 140 ఎంఎం హెజీ, డయాస్టోలిక్ రక్తపోటు స్ధిరంగా 90ఎంఎం హెచ్‌జీ కంటే ఎక్కువగా ఉండే పరిస్ధితిగా నిర్వచించబడింది. గుండెజబ్బులు, పక్షవాతం, మూత్రపిండ సమస్యలు, అకాల మరణం ప్రమాదాన్ని పెంచే అధిక రక్తపోటు చాలా మందికి అధిక రక్తపోటును క్రమం తప్పకుండా తనిఖీచేయడం సూచించినట్లయితే మందులు తీసుకోవడం ద్వారా రక్తపోటును నివారించవచ్చు నిర్వహించ వచ్చు. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు అధిక రక్తపోటు (బిపి) ప్రదాన కారణం. ఇది ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. ప్రతి ఏడాది అనేక మంది రక్తపోటు కారణంగా మరణిస్తున్నారు. వినాశకరమైన ఆరోగ్య ప్రభావాలను నివారించడానికి అధిక రక్తపోటుకు సరైన చికిత్స పొందాలని ప్రజలను ప్రోత్సహిస్తుంది. హైపర్‌టెన్షన్‌ను ముందస్తుగా రోగ నిర్ధారణ చేయడం సరైన నిర్వహణ చాలా విలువైన ప్రాణాలను కాపాడుతుంది. డా.సమత ఆర్ బిఎస్‌కె సమన్వయ కర్త విశాఖపట్నం వారు మాట్లాడుతూ ప్రపంచ రక్తపోటు దినోత్సవం యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే అధిక రక్తపోటు యొక్క తీవ్రమైన సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం తద్వారా నివారణ చర్యలను వెతకడం మీ రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా మీరు మీ రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు సమస్యల ప్రమాదాలన్ని తగ్గించవచ్చు ప్రపంచ హైపర్‌టెన్షన్ డే అనేది రక్తపోటును పర్యవేక్షించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచాడానికి రక్తపోటు నివారణ చికిత్సను ప్రొత్సహించడానికి ఒక అవకాశం, గుండె జబ్బులు స్ట్రోకహ మూత్రపిండ సమస్యలు అకాల మరణాలకు అధిక రక్తపోటు ప్రమాద కారకం అని కూడా ఇది రివైండర్

## అవగాహన ప్రచారాలు ..

హైపర్‌టెన్షన్ సంబంధిత ప్రమాద కారకాల గురించి వివరంగా చర్చించడానికి అవగాహన ప్రచారాల ను నిర్వహిస్తామని హృదయ సంబంధ వ్యాధులు, స్ట్రోక్స్, మూత్రపిండ వ్యాధులు మరిన్నింటి వెను ఉన్న అత్యంత సాధారణ కారకాలలో అధిక రక్తపోటు ఒకటి రక్లపోటు నిర్వహణ ముందస్తు రోగ నిర్ణారణ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వర్మ్క షాప్‌లు సెమినార్‌లు హైపర్‌టెన్షన్ ప్రమాదాలు, చికిత్స నిర్వహణ రోగనిర్ధారణ గురించి చర్చించడానికి ఆరోగ్య సంరక్షణ నిపుణులను ఆహ్వాని ంచడానికి వర్క్‌షాప్‌లు సెమినార్‌లను హోస్ట్ చేయడం బ్లడ్ ప్రెజర్ స్క్రీనింగ్‌లు. ఉచిత రక్తపోటు స్క్రీనింగ్ లను అధించడానికి క్యాంప్‌లు వంటి నిర్వహించడం ఇది వారి రక్తపోటును పర్యవేక్షించడానికి ప్రజలను తెలుపుతున్నారు. రక్తపోటు కేసులను మినహాయిండంలో సహాయపడుతుం ది. ఈ కార్యక్రమంలో డా.పూర్ణేం ద్రబాబు, డా.ఎస్‌జీవ నరాణి, బి.నాగేశ్వరరావు, డెమో .డా.జగదీష్ ప్రసాద్ ఇతర వైద్యాధికారులు, కార్యాలయం సిబ్బంది శ్రీ మోహన్,ఎన్ సీడి సిబ్బంది, టీబీ కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూములను రెండో రోజు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం,మే 17 ప్రభాతవార్త

రోజువారీ తనిఖీలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మ ల్లికార్జున శుక్రవా రం రెండోరోజు తనిఖీ చేశారు. అక్కడ భద్రతా పరమైన చర్యలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమ నించారు. విధుల నిమిత్తం కేటాయించి అన్ని విభాగాల అధికారులు, పోలీ స్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. పార్ల మెంట్, అసెంబ్లీ నియోజవర్గాల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తలుపులకు వేసిన నీళ్లను నిశితంగా పరిశీలించారు. అధికారులు, పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని భద్రతా ప్రమాణీలు పాటించాలని సూచించారు. వివిధ నియోజవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అనంత రం జిల్లా ఎన్నికల అధికారి ఆయా లాగ్ బక్స్ సంతకాలు చేశారు. ఆయన వెంట వివిధ అసెంబ్లీ నియోజవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.



# గంటాను కలసిన వంగలపూడి అనిత..

నక్కపల్లి, మే 17, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా టీడీపీ తరఫున బరిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత భీమిలి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావుతో అనితమ్మ పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ విషయాలపై కొంతసేపు చర్చించారు. అనంతరం గంటా శ్రీనివాసరావు నీవు అదృష్టవంతురాలు అంటూ అనిత మన అభినందించారు. కష్టపడ్డావ్ ప్రతిఫలం దక్కుతుంది అని చెప్పి ఆమెకు ఆశీస్సులు అందజేశారు.

# అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్త

## పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అదనపు కట్నం కోసం భార్యను వేధించడంతో బాధితురాలు పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల సమాచారం మేరకు రేవెళ్లపాలెం, మధురవాడకు చెందిన గాడి అనూష కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఆమెకు వంశీ కిషోర్‌తో 2020లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో ఆమె తల్లిదండ్రులు రూ.3 లక్షలు, 1 కేజీ వెండి, 5 తులాల బంగారు ఆభరణాలు కట్నంగా ఇచ్చారు. ఆమెకు 2 సంవత్సరాల వయస్సు గల గడు గుహన్ జస్విక్ అనే ఒక కుమారుడు జన్మించాడు. అనంతరం ఆమెను తన భర్త, అత్తమామలు, భర్త బావమరుదులు సందురపు శ్రీనివాస్, సందురపు శ్రీహరి అదనపు కట్నం కోసం వేధించారు. భర్త సోదరుడు గాడు పృధ్వి కిషోర్ ఆమెతో దురుసుగా ప్రవర్తించాడు. పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినా భర్త తీరు మారలేదు. దీంతో బాధితురాలు పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సిఐ రామకృష్ణ నేతృత్వంలోని సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంగవరం పోర్టు నుంచి ఎట్టకేలకు చేరిన నల్ల బంగారం

## -ఊపిరి పీల్చుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్

గాజువాక, మే 17, ప్రభాతవార్త

రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదాని గంగవరం పోర్ట్ కార్మికులతో చర్చలు జరిపిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కి రావాల్సిన కో కింగ్ కోల్, లైమ్ స్టోన్ శుక్రవారం ఉదయం 9గం.ల నుంచి ప్రారంభమైంది. ఏ షిఫ్ట్‌లో 4248 ఎంటి, బి షిఫ్ట్‌లో ఐదు గంటలకు 2300ఎంటి, మొత్తంగా ఈరోజు రాత్రికి 15000ఎంటి రావోచ్చని తెలిసింది. లైమ్ స్టోన్ 4200 మెట్రిక్ టన్నులు ఒక రేకు లోడై విశాఖఉక్కులో దిగిందని మరో 15 రోజుల్లో గంగవరం పోర్ట్ లో ఉన్న మూడు లక్షల 25 వేల టన్నుల సరుకును విశాఖ ఉక్కు తరలించనున్నారు. మరో కోకింగ్ కోల్ వెస్సెల్ 22వ తారీఖు నాటికి అమెరికా నుంచి 79 వేల మెట్రిక్ టన్నులు ప్లాష్ట్ కో కింగ్ కోల్ రానుంది. ఐసీసీ ద్వారా కొనుగోలు చేసిన ఇండోనేషియా కోకింగ్ కోల్ అర్ధ్ కోల్ 75000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినా షెడ్యూల్ ఇంకా ఇవ్వలేదు. ఇది అత్యవసర పరిస్థితుల కారణంగా సముద్రం మధ్యలో ఉన్న షిప్పును కొనుగోలు చేయడం జరిగింది. సెయిల్ యాజమాన్యానికి ఒక షిప్పు ఆర్ఐఎన్ఎల్‌కు ఇవ్వవలసిందిగా ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆదేశించారు. దానికి సెయిల్ యాజమాన్యం సమ్మతించిందని, సెయిల్ ఇప్పటికే 24000 మెట్రిక్ టన్నులు ఆరు రేకులు కష్టకాలంలో ఇవ్వడం జరిగింది. విశేషం ఏమిటంటే ఆదాని గంగవరం పోర్టు నుంచి రా మెటీరియల్స్ ప్రారంభించిన గంటకి షిప్పింగ్ ఆపరేటర్స్ చెల్లించవలసిన డబ్బులు ఇవ్వలేదని 1,40,000 ఎంటికి కోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. కోల్ కష్టాలు తీరాయని అనుకుంటున్న సమయంలో ఐరన్‌ఓర్ నిల్వలు తగ్గుతున్నాయి. ఐరన్ ఓర్ ఫైన్స్ నాలుగు లక్షల మెట్రిక్ టన్‌లో ఉంది. సైజుడ్ వోర్ అంతంత మాత్రం గానే ఉంది ఫైనాన్స్ విశాఖ ఉక్కు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నిర్వాకం వల్ల ఎన్ఎండిసి డిఫాల్ట్ అయి సప్లైని తగ్గించారు. ఉన్నత యాజమాన్యం దీనిపై దృష్టి సారించింది. మరో వారం రోజుల్లో సాధారణ ఉత్పత్తి దిశగా కంపెనీ నడిపేందుకు అవకాశాలు మెండుగా ఉన్నందున ఈనెల 17వ తారీకు వరకు జీతాలు చెల్లించని యాజమాన్యం త్వరితగతిన ఉద్యోగుల జీతాలు చెల్లించి పూర్తిస్థాయి ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యుడు గుర్తింపు యూనియన్ నేత వరసాల శ్రీనివాసరావు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. అలాగే గత నెల 15 రోజులుగా అదాని గంగవరం పోర్టులో దిగ్బంధంలో ఉన్న బొగ్గు నిల్వలు త్వరితగతిన ఆర్ఐఎన్ఎల్ విఎస్పీకి చేరాలని ఆకాంక్షించిన ఈ ప్రాంత ప్రజానీకానికి జిల్లా యంత్రాంగానికి కలెక్టర్, పోలీస్ కమిషనర్ వారి యంత్రాంగానికి హైకోర్టుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా ప్రతినిధులకుపోరాట కమిటీ తరపున వరసాల కృతజ్ఞతలు తెలిపారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూముల మూడంచెల భద్రతా ఏర్పాట్లు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత కల్పిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ పోలీస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జునతో కలిసి ఏ.యూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈవీఎంల స్ట్రాంగ్ రూములకు మొదటి అంచగా కేంద్ర పోలీసు సాయుధ బలగాలతో, రెండవ అంచగా ఎ.పి.ఎస్.పి సాయుధ బలగాలతో, మూడవ అంచగా సివిల్ పోలీసులతో పటిష్ట భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలని, పోలీసు ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ ఆదేశించారు. భద్రతాపరమైన చర్యలను, పరిస్థితులను పరిశీలించి, విధుల నిమిత్తం కేటాయించిన అన్ని విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తలుపులకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించారు. అధికారులు, పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అనంతరం అక్కడ గల లాగ్ ఆన్ రిజిస్టర్ నందు సంతకాలు చేశారు.

# మాచ్‌ఖండ్‌ను సందర్శించిన ఏపిజెన్‌కో డైరెక్టర్ హైడల్

ముంచంగిపుట్టు, మే 17, ప్రభాతవార్త



ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రాన్ని శుక్రవారం ఏపిజెన్ కో డైరెక్టర్ హైడల్ ఎంవివి సత్యనారాయణ సందర్శిం చారు. వించ్ మార్గంలో విద్యుత్ కేంద్రానికి వెళ్లి ప్రాజెక్టులో ప్రస్తుతం ఆధునీక రణ కోసం జనరేటర్ల పరీక్షలు జరుపు తున్న పరీక్షలు పరిశీలించారు. జనరేటర్లు వినియోగం, విద్యుత్ ఉత్పత్తి సమయంలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కంట్రోల్ రూంలో అధికారులతో సమావేశం అయ్యారు. ప్రాజెక్టులో నెలకొన్న పరిస్థి తులపై అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జోలాపుట్టు, డుడుమ జలాశయాల్లో నీటి నిల్వలు అడుగం టడంతో ఉన్న నీటిని ఏ విధంగా వినియోగిస్తున్నారో అనే దానిపై స్థానిక అధికారులతో చర్చించారు. అనంతరం సీలేరు కాంప్లెక్స్‌కు నీటిని అందించే జోలాపుట్టు జలాశయాన్ని పరిశీలించారు. ఏపిజెన్‌కో డైరెక్టర్ హైడల్ సత్యనారాయణ ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ ఉన్నందున మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు సీలేరు కాంప్లెక్స్ సీఈ బొడ్డు శ్రీధర్, ఎస్ఈ సివిల్ కెకె వి.ప్రశాంత్ కిశోర్, ఎస్ఈ హెచ్‌పీసీ స్వామినాయుడు, ఎస్ఈ విద్యుత్ సౌధ, చంద్రశేఖర్ రెడ్డి, మాచ్‌ఖండ్ ఎస్ఈ ఎ.వి. సుబ్రహ్మణేశ్వరరావు, ఈఈ జనరేషన్ బి.గోవిందరాజులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి కేసులో సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు

## వ్యక్తిగత గొడవలకు రాజకీయ రంగు పులిమితే చర్యలు తప్పవు : డిసిపి సత్తిబాబు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కంచరపాలెం పరిధిలోని బర్మా క్యాంపు నూకాంబిక ఆలయం వద్ద మహిళలపై జరిగిన దాడి కేసులో సంఘటన స్థలాన్ని డిసిపి మేకా సత్తిబాబు, ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి శుక్రవారం ఉదయం సందర్శించారు. జరిగిన విషయంపై వారు స్థానికులతో మాట్లాడి ఆరా తీశారు. సుంకర నూకరత్నం, ఆమె తల్లి ధనలక్ష్మి, మణికంఠపై సమీపంలో ఉన్న లోకేష్ కుటుంబంతో గొడవ జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లోకేష్, పై ముగ్గురిపై దాడి చేయగా గాయాలతో వారు ఆసుపత్రి పాలైన సంగతి విధితమే. అయితే దీనిపై రాజకీయ ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో డిసిపి, ఏసిపిలు స్వయంగా సంఘటన స్థలంలో స్థానికులను విచారించారు. ధనలక్ష్మి, ఆమె కుమార్తె నూకరత్నం నిత్యం మద్యం సేవిస్తూ చుట్టుపక్కల వారిని ఇబ్బందులకు గురి చేయడంతో పాటు బీరు సీసాలతో దాడులు చేస్తూ వేధిస్తూ ఉంటారని స్థానికులు చెప్పారు. బుధవారం రాత్రి ధనలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా మద్యం సేవించి తల్లి, కుమార్తె లోకేష్ ఇంటిపై గొడవకు దిగి, వారి ఇంటిపై పూలకుండీలు తోసేసి, బీరు సీసాలు విసిరారని అక్కడివారు అధికారులకు చూపించారు. దీని తర్వాతనే లోకేష్ అక్కడికి వచ్చి ధనలక్ష్మి, నూకరత్నం, మణికంఠపై కర్రతో దాడి చేశారని చెప్పారు. నిత్యం స్థానికులతో తల్లి కుమార్తె గొడవ పడుతూ ఉంటారని, 2014లో వీరిని గ్రామ బహిష్కరణ చేశారని, మూడేళ్ల క్రితం మరలా ఇక్కడకు వచ్చారని వారు పేర్కొన్నారు. వీరి వేధింపులు భరించలేక ధనలక్ష్మి ఇంటి సమీపంలో ఉన్న కన్నా కుటుంబం ఇల్లు అమ్మేసుకొని వెళ్లిపోయారని చెప్పారు.బుధవారం రాత్రి జరిగిన గొడవలో రాజకీయ ప్రమేయం లేదని, ధనలక్ష్మి కుటుంబం చేసే న్యూసెన్స్ వలన తాము అంతా చాలా ఇబ్బందులు పడు తున్నామని స్థానికులు డీసీపీ, ఏసిపి ముందు మొరపెట్టుకున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనం తరం డిసిపి సత్తిబాబు మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటనలో రాజకీయ ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో ఇక్కడికి వచ్చి స్థానికులను విచారించానన్నారు. అయితే ఇందులో రాజకీయ ప్రమేయం లేదని ఆరోజు రాత్రి గొడవ జరిగినప్పుడు ఉన్నటువంటి వారు చెబుతున్నారని వెల్లడించారు. తల్లి ధనలక్ష్మి, కుమార్తె నూకరత్నం నిత్యం స్థానికులతో గొడవలు పడుతూ ఉంటారని స్థానికులు చెప్తున్నా రన్నారు. ఈ నేపథ్యంలోనే వారిపై దాడి జరిగిందని ఆయన చెప్పారు. అలాగే కేజీహెచ్‌లో గాయాలతో చేరిన వారు ఎమ్మెల్సీ రిపోర్టు ఇచ్చినప్పుడు రాజకీయ ప్రమేయం ఉందని చెప్పలేదని గుర్తు చేశారు. ఇక నుండి వ్యక్తిగత గొడవలకు రాజకీయ రంగు పులిమిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో కంచరపాలెం ఎస్సై దివ్యభారతి ఉన్నారు.

# 'ఖరీఫ్' విత్తనాలకై ప్రతిపాదనలు

## కొయ్యూరు మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి

కొయ్యూరు, మే17, ప్రభాతవార్త



2024-25సంవత్సర ఖరీఫ్‌సీజన్‌కు సంభంధించి రైతులకు కావాల్సిన విత్తనాలకై ప్రతిపాదనలు, ప్రణాళికలు తయారుచేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఇందులోభాగంగా 1060 క్వింటాళ్ల వరివిత్తనాలు రైతులకు సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్దంచేసినట్టు ఆమె వివరించారు. ఇందులో ఆర్‌జివిల్ 2537రకం సాగుచేసి చాలాఏళ్లు గడుస్తుంది కాబట్టి ఈ విత్తనం స్థానే ఎంటియు1318, ఎంటియు 1262 రకాలను కూడా ఈ ఏడాది రైతులకు అందించేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఒకేరక విత్తనం ప్రతీఏడాది విత్తడంవలన పురుగులు, తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉంటుందికాబట్టి విత్తన రకాన్ని మార్చాల్సిందిగా రైతులకు ఎఒ ఉమాదేవి సూచించారు. అంతేగాక పచ్చిరొట్ట, పిల్లిపెసర విత్తనాలను కూడా 90శాతం రాయితీపై అందించనున్నట్టు తెలిపారు. ప్రతీరైతు విత్తిన విత్తనశాతాన్ని, గ్రామస్థాయిలో విత్తన శాతాన్ని తెలుసుకోవాలని ఆమె అన్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రతీవిత్తన లాటు శాతాన్ని పరిశీలించిన పిదప రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. హెక్టార్ల విస్తీర్ణంగల కలిగిన రైతులకు, సన్నకారురైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రైతులవద్ద విత్తనాలను కూడా వినియోగించుకోవచ్చునని ఆమె వివరించారు. రైతులు సాగుకుదిగిన తరువాత స్థానిక గ్రామవ్యవసాయ విస్తరణాధికారిను సంప్రదించి సాగుచేసిన రకం, విస్తీర్ణం, సర్వేనెంబర్లు తదితర వివరాలతో ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు.

# శ్రీఎర్రగౌండమ్మతల్లి జాతర వాయిదా



## జూన్ 6,7,8,9 తేదీల్లో నిర్వహణ - ఉత్సవకమిటి

కొయ్యూరు, మే17, ప్రభాతవార్త

తొలుత ఈనెల24నుండి 27వరకు నిర్వహించాలని భావించిన మండలంలోని నడింపాలెం, శరభన్న పాలెం గ్రామాలమద్య వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఎర్రగౌడమ్మతల్లి జాతరను అనివార్యకారణాలతో జూన్6 నుండి 9వరకు నిర్వహించేందుకు నిర్ణయించినట్టు ఉత్సవకమిటి సభ్యులు ఒకప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున ఈ మేరకు జాతర నిర్వహణను వాయిదా వేసినట్టు ఉత్సవకమిటి సభ్యులు వివరించారు. అనివార్యమైన ఈ మార్పును భక్తులు గమనించి, జాతరకు అధికసంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కమిటిసభ్యులు కోరుతున్నారు.

# కాసేపు 'ధీమా'..మరికాసేపటికే 'డైలామా'..!

## పోలింగ్‌సరళిపై లెక్కలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నేతలు

కొయ్యూరు, మే17, ప్రభాతవార్త




జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంభంధించి జరిగిన పోలింగ్‌సరళినిబట్టి తామే ఖచ్చితంగా గెలుస్తామని చెబుతున్న కొంతమందినేతలు, మరికాసేపటికే ప్రతికూల లెక్కలతో డైలామాలో పడిపోతూ ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్టు కనబడుతోంది. ఈనెల 13న మండలంలోని 56పోలింగ్‌బూత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో మండలంలోని 43,178మంది ఓటర్లకుగాను 29,001మంది ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలతో పోలిస్తే పాడేరు నియోజకవర్గంలో పోలింగ్‌శాతం ఈ దఫా తక్కువే అయినప్పటికీ నియోజకవర్గంలో గతంకంటే ఈదఫా పోలింగ్ శాతం పెరిగిందని అధికారులు ప్రకటించారు. కాగా ఈ పోలింగ్‌సరళినిబట్టి ప్రధానపార్టీలైన వైసిపి, కూటిమి నేతలు తమ అభ్యర్ధుల గెలుపుఓటములపై అంచనాలెక్కలు కట్టడంలో నిమగ్నమయ్యారు. ఈ లెక్కల్లో తమకు అనుకూలత కనిపించినప్పుడు ధీమా వ్యక్తంచేస్తూ, ప్రతికూలత కనిపించగానే డైలా మాలో పడిపోవడం అదే నేతల వంతైంది. మండలంలోని 33పంచాయితీల్లోని 56పోలింగ్‌బూత్‌లలో పోలైన ఓటింగ్‌ను బట్టి, సరళినిబట్టి అంచనాలు వేస్తున్నారు. మారుమూల బూత్‌లలో స్వతంత్ర్యఅభ్యర్ధి వంతల సుబ్బారావుకు ఎక్కువగా ఓట్లు పోలవడంతో కూటిమినేతలు సంబరపడుతూ గెలుపుపై దీమా వ్యక్తంచేస్తున్నారు, అలాగే కాంగ్రెస్ అభ్యర్ధి శతకబుల్లిబాబుకు పడిన ఓట్లు కూడా పరోక్షకంగా తమకు లాభిస్తాయని కూటమినేతలు భావిస్తున్నారు. అయితే అదే సమయంలో కొన్నిబూత్‌లలో ఓటింగ్ ఏకప క్షంగా వైసిపికి అనుకూలంగా పడిందని లెక్కలుకడుతూ కూటమినేతలు నిరాశకు లోనవుతున్నారు. అలాగే వైసిపినేతలు కూడా తమకు అనుకూలంగా ఓటింగ్‌జరిగిన బూత్‌లను లెక్కేసేసమయంలో అనందం వ్యక్తం చేస్తూ, తమకు ప్రతికూల బూత్‌లను లెక్కకట్టే సమయంలో గెలుపుపై ఢీలా పడిపోవడం కనిపిస్తోంది. తమ పార్టీకి చెందిన కొంతమంది మండలస్థాయి నేతల పనితీరుపై కూడా వైసిపినేతలు అనుమానం వ్యక్తం చేస్తూ గెలుపుధీమాను ప్రదర్శించలేకపోతున్నారు. మొత్తంమీద గెలుపుపై స్పష్టతరాక వైసిపి, కూటమి నేతలు పైపైన గంభీరత ప్రదర్శిస్తూ లోలోన ఆందోళన చెందుతున్నట్టు కనబడుతోంది.

# టెంపుల్ జ్యువెలరీ కలెక్షన్ పవిత్రం ఆవిష్కరణ

ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త

పిఎంజె జ్యువెల్స్ తన మరో సరికొత్త కళాఖండాన్ని ఆవిష్కరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. భారతీయ దేవాలయాల దివ్య హస్తకళకు చిహ్నంగా పవిత్రం పేరుతో ఈ కలెక్షన్‌ను రూపొందించింది. ఈ ఆవిష్కరణ దక్షణ భారతీయ ఆర్కిటెక్చరల్ అద్భుతాల వైభవం నుంచి ప్రేరణ పొంది రూపొందించబడిందన్నారు. ఈ సేకరకరణలోని ప్రతిభాగం పవిత్రమైన మైలాంశాలతో పాటు ఆధ్యాత్మిక గౌరవం యొక్క సారాంశాన్ని కలిగి ఉంటుందని నూతనంగా ప్రారంభించబడిన ఈ సేకరణ దేశంలోని అన్ని పిఎంజె స్టోర్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా పిఎంజె జ్యువెల్స్, మర్చండైజింగ్ హెడ్ నీరవ్ వల్లా మాట్లాడుతూ ఎంతో ఎదురుచూస్తున్న మా టెంపుల్ జ్యువెలరీ కలెక్షన్ పవిత్రంను లాంచ్ చేయడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

# డిజిటలైజేషన్ ఫ్యూహాన్ని మెరుగుపరిచిన స్కోడా

ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా తన సరికొత్త కాంపాక్ట్ ఎస్ యు విని విడుదల చేస్తున్నట్లు ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. తన ఫైప్ లైన్లో ఉత్పత్తి చర్యల స్ట్రింగ్‌ను కలిగి ఉండగా భారతదేశంలో తన కొత్త యుగంలో భాగంగా తన నెట్ కంపెనీ వర్క్ వినియోగదారులను ఆకర్షించేలా చేయడంపై దృష్టి సారించిందని డిజిటలైజేషన్ వ్యూహాన్ని మెరుగుపరిచిన అనంతరం బ్రాండ్ ఇప్పుడు డీలర్ షిప్పు, సేల్ కేంద్రాలు, ఇతర కస్టమర్ టచ్‌పాయింట్లు వంటి తన భౌతిక ఆస్తులలో కొత్త కార్పొరేట్ గుర్తింపును అమలు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. ఈ ప్రకటన గురించి స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ ప్రపంచ స్థాయి కార్లను తయారు చేయడంతో పాటు మా ప్రయత్నాలు ఎల్లప్పుడూ వినియోగదారులు, అభిమానులు, మా కుటుంబాలు, వాటికి సంపూర్ణమైన అన్నింటిని ఆవరించే సుసంపన్నమైన అనుభవాన్ని అందించడంపై దృష్టి సారించాయన్నారు.

# విశాలాక్షినగర్ రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు పరిధిలోగల విశాలాక్షినగర్ నుండి హనుమంతవాక వైపుగా వెళ్లే మెయిన్ రోడ్డులో గత కొన్ని రోజులుగా మురుగునీరు రహదారిపైకి ప్రవహిస్తుండడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజులు గడుస్తున్న మురుగునీరు సమస్య జీవీఎంసీ అధికారులు పరిష్కరించక పోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హనుమంతవాక నుండి కైలాసగిరి రోడ్డు విస్తరణ, కాలువ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కాలువలు పూర్తిగా ఎక్కడ అక్కడనే మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రధాన రహదారిపైకి మురుగునీరు చేరుతుంది. దీంతో స్థానికులు ఇబ్బందులను గురవడమేకాకుండా, తీవ్ర దుర్గంధం వ్యాపించడంతో చుట్టు ప్రక్కల నివాసితులు రోగాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# వివాహాలకి ప్రత్యేక శ్రేణి ప్లాటినం లవ్ బ్యాండ్‌లు

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

వివాహ వేడుకలసీజన్ సందర్భంగా వివిధ రకాలైన ప్లాటినం ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పల్లవి శర్మ చెప్పారు. ప్లాటినంతో ఎంగేజ్‌మెంట్ రింగ్‌ల తాజా ట్రెండ్‌లపై ఆమె మాట్లాడుతూ సాధారణ ప్లాటినం లవ్ బాండ్స్‌తో పాటు వివాహ సందర్భంగా ప్రత్యేక లవ్‌బ్యాండ్లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఎంగేజ్‌మెంట్ రింగ్ ఎంపికల విషయంలో మీకు ఇష్టమైన సెలబ్రిటీల నుంచి ప్రేరణ పొందవచ్చునన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు తమ చిరస్మరణీయమైన ఏ ధా క్షణాల కోసం ప్లాటినమ్ తీర్చిదిద్దిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను చాలా కాలంగా ఇష్టపడుతున్నారన్నారు. ప్లాటినం 95శాతం స్వచ్ఛమైన మన్నికైనది మాత్రమే కాకుండా దీర్ఘకాలం నిలిచి ఉంటుందన్నారు.ప్లాటినం లవ్ బ్యాండ్‌లు శాశ్వతమైన ప్రేమ నిబద్ధతను సూచిస్తాయని ఇవి ప్రభావితంచేవిధమైన వ్యక్తుల యొక్క అంతరంగాల అభిరుచులను ప్రతిబింబిస్తు చదన్నారు. సెల బ్రిటీల తరహగా వారి సహజమైన తెల్లటి మెరుపు కోసం ప్లాటినంలో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను ఎంచుకుంటారని తెలిపారు.

# బివిపి చలివేంద్రం ప్రారంభం

జగదాంబ, మే 17,ప్రభాతవార్త



జాతీయ స్థాయి సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ, భారత్ వికాష్ పరిషత్ ఝాన్సీ లక్ష్మీబాయివారి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం వాగ్ధేవి పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం పాదచారులకోసం చల్లని మజ్జిగ వితరణ చేసే చలివేంద్రాన్ని బివిపి ప్రాంత్ అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సగటు మనిషికి దాహార్తిని తీర్ధంలో ఎండ నుంచి ఉపశమనాన్ని కలిగించడంలో చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చలివేంద్రం ధర్మకార్యంతో సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సంయుక్త సంస్థల కార్యవర్గ సభ్యులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

# పశువులు వ్యాధులు బారినపడకుండా ముందస్తు వ్యాక్సిన్లు వేయించాలి

## - డా.తరుణ్‌కుమార్

రాజవొమ్మంగి, మే 17, ప్రభాతవార్త




సీజను ప్రారంబమవుతున్న రీత్యా పశువులు జబ్బవాపు, గొంతువాపు వ్యాధులకు గురికాకుండా ముందస్తు వ్యాక్సిన్లు వేయించాలని రాజవొమ్మంగిపశువైద్యాదికారి డా.తరుణ్‌కుమార్ తెలియజేస్తున్నారు. నల్లజాతి పశువులకు గొంతువాపు, తెల్లజా తి పశువులకు జబ్బవాపు వ్యాధులు వస్తాయన్నారు. ప్రస్తుతం గొంతువాపుకు హెచ్.యస్ వ్యాక్సిను, జబ్బవాపుకు బిక్యూవ్యాక్సిన్‌ల శాంపిల్స్ రావడంతో కొన్ని పశువులకు వేయడం జరిగిందన్నారు. గొంతువాపుకు గురయిన పశువుల్లో గొంతు వాపుతో నోటి నుండి సొంగ కారుతూ మేత మేయకపోవడంతో బాటు పశువు రోజురోజుకూ నీరసంగా ఉంటూ చనిపోతుంది. జబ్బవా పు వ్యాధి బారిన పడితే కాలుదగ్గర వాపు వచ్చి నడవలేని పరిస్థితి ఏర్పడిన పిదప చనిపోయే అవకాశం ఉంటుందని డా.తరుణ్‌కుమార్ వెల్లడించారు. మండలంలో 2,800 నల్లజాతి పశువులు, 9 వేలు తెల్లజాతి పశువులు ఉన్నాయన్నారు.

# సచివాలయాల్లో అత్యవసర సేవలు కొనసాగింపు

## పథకాలతో ముడిపడిన సేవలు నిలుపుదల : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మే 17, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో సచివాలయాల ద్వారా అత్యవసర సేవలను ప్రజలకు అందించడం జరుగుతుందని రాజవొమ్మంగియంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు అన్నారు. పథకాలతో ముడిపడిన సేవలు మాత్రం నిలుపుదల జరిగిందన్నారు. రాబోయే విద్యాసంవత్సరంలో విద్యాభ్యా సానికి సిద్ధమవుతున్న విద్యార్ధులకు అవసరమైన ఆధాయ, కులద్రువపత్రాల కోసం సచివాలయంలో అర్జీ చేసుకోవచ్చునని తహశీల్ధారు డి.వి.సత్యనారాయణ అన్నారు. జనన, మరణ ధ్రువపత్రాలు కోసం అర్జీలు చేసుకోవచ్చునని వెల్లడించారు. త్రాగునీరు, విద్యుత్ సేవలు నిలుపుదల వంటి సమస్యలుపై సచివాలయ అధికారులు దృష్టి తీసుకుని రావాలన్నారు. పథకాలతో ముడిపడిన పించన్లు, రేషన్‌కార్డులు, ఇతర పథకాల కోసం ఎన్నికల కోడ్ రీత్యా సచివాలయాల్లో స్వీకరించబడవని అన్నారు.

# మండలంలో 68.3 మి.మీ వర్షపాతం నమోదు

## ఇన్‌చార్జి ఏయస్ఓ చైతన్య

రాజవొమ్మంగి, మే 17, ప్రభాతవార్త

ఈనెలలో మండలంలో 68.3 మీ.మీ వర్షపాతం నమోదు అయ్యిందని ఇన్‌చార్జి రాజవొమ్మంగి మండల ఏయస్ఓ చైతన్య తెలిపారు. ఒకటో తేదీనుండి 17 తేదీలోపు కేవలం ఏడు రోజుల్లో వర్షం కురిసిందన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. 8తేదీన 13.4 మి.మీ, 10న 3.0 మి.మీ, 11న 7.2 మి.మీ, 12న 18.8 మి.మీ, 13న 9.2 మి.మీ, 14 తేదీన 7.2 మి.మీ, 17 న 2.0 మి.మీ వర్షపాతం నమోదు అయ్యిందన్నారు.

# 50 కిలోలు జీలుగ విత్తనాలు అమ్మకానికి సిద్ధం

## మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి, మే 17, ప్రభాతవార్త

పొలాల్లో భూసారం పెంపుదల దోహదపడే పచ్చిరొట్ట (జీలుగ) విత్తనాలు 50 క్వింటాళ్ళు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు తెలిపారు. 10 క్వింటాళ్ళు విత్తనాలు కోసం గిరిజనులు రూ.80లు చెల్లించాలన్నారు. గిరిజనేతరులు 10 కిలోలు విత్తనాలకురూ.440లు చెల్లించాలన్నారు. వ్యవసాయ సాగుకు ముందు భూమిలో పచ్చిరొట్టను పెంచి ఎదిగిన తదుపరి దున్నితే పొలంలో భూసారం పెరుగుతుందన్నారు. రైతులు ఈవిత్తనాలను వినియోగించుకోవాలన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

విశాఖపట్నం,మే 17 ప్రభాతవార్త



జిల్లాలోని స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఛీఫ్ ఎలక్టో రల్ అధికారి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమారి మీనా జిల్లా కలెక్టర్లు, సీపీలను, ఎస్పీలను అదేశించారు. ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం సాయంత్రం సాధారణ ఎన్నికలు -2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంలు, వీవీప్యాట్‌ల సురక్షిత నిల్వ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎంలు, వీవీప్యాట్లను కౌంటింగ్ కేంద్రాల్లో సురక్షితంగా ఉండేందుకు స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మరింత పట్టిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఒకే ప్రవేశం నిష్క్రమణ ఉండాలని అన్ని ఇతర తలుపులు, కిటికీలను సీలు వేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లకు డబుల్ లాక్‌సిస్టమ్ ఉండాలని వాటికీలు ఆర్ఓ, ఏఆర్ఓ వద్ద ఉంచాలని అన్నారు. అలాగే పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ప్రధాన కార్యాలయం కాకుండా వేరే జిల్లాలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్ల ఏర్పాటుచేసినట్లు యితే వాటి కీలన్నీ సంబంధిత ఏఆర్ఓ వద్ద లాక్-2 యొక్కె అన్ని కీలు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు జిల్లా ఎన్నికల అధికారి ద్వారాస క్రమంగా నామినేట్ చేయబడిన అధికారుల వద్ద ఉంచాలని స్పష్టం చేశారు. స్ట్రాంగ్‌రూమ్‌ల మెయిన్ స్విచ్ స్ట్రాంగ్‌రూమ్‌ల వెలుపల అమర్చాలని షార్ట్ సర్క్యూట్‌ను నివారించడానికి స్ట్రాంగ్ రూమ్‌లను సీల్ చేసిన తర్వాత మిద్యుత్‌ను డిస్‌కనెక్ట్ చేయాలని తెలిపారు. అగ్నిమాపక పరికరాలతో పాటు తగిన ఫైర్ అలారం వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని వివరించారు. ఈవిఎంలు వీవీప్యాటులు నిల్వ చేయబడే స్ట్రాంగ్‌రూమ్‌ల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా తగిన జనరేటర్లను ఏర్పాట్లు చేయాలని మూడంచెల భద్రతా వ్యవస్థను స్ట్రాంగ్‌రూముల వద్ద కౌంటింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపట్టవలసిన అంశాలపై జిల్లా కలెక్టర్లను సీపీలకు, ఎస్సీలకు పలు అదేశాలు జారీచేసారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిసనర్ ఫక్కీరప్ప, డిసిపి సత్తిబాబు, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఇతర నాయకులు పాల్గోన్నారు.

# రక్తపోటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆనందపురం, మే 17, ప్రభాతవార్త



రక్తపోటు పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్ని అనారోగ్యాలకు కారణం అవుతున్న రక్తపోటు ప ట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరో గ్యాధికారి గంగునాయుడు సూచి ంచారు ఆనందపురంలో శుక్ర వారం ప్రపంచ రక్తపోటు దినో త్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ రక్తపోటు పెరిగినా తగ్గిన ఆరోగ్య సమతుల్యత దెబ్బతిం టుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఎప్పటి కప్పుడు తనిఖీలు చేయించుకొని క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేసి ప్రతిజ్ఞ చేయించారు ఈకార్యక్రమంలో వైద్యాధికార సహనాజ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రిన్‌సిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విన్నర్ తన్వీ రిషిక

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త




విశాఖ నగరానికి చెందిన తన్వి రిషిక ఇటీవల కేరళలో జరిగిన జూనియర్ మోడల్స్ ఇంటర్నేషనల్ కార్యక్రమంలో ప్రిన్‌సిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విన్నర్ నిలిచింది. ఈసందర్భంగా శుక్రవారం నగరంలోని పౌరగ్రంధాలయంలతో ఆమెకు కుటుంబ సభ్యులు పలువురు అభిమానులు ప్రత్యేక అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చిన్నారి తన్వి రిషిక మాట్లాడుతూ ఇప్పటికే తాను చాలా ఫ్యాషన్ షోల్లో విజేతగా నిలిచానని నా తల్లిదండ్రులు నాకు చాలా బాగా ప్రోత్సాహం కల్పిస్తారన్నారు. రిషిక తండ్రి సురేష్‌కుమార్ మర్చెంట్ నేవీలని ఉద్యోగికాగా తల్లి ప్రసన్నరేణుక బాధ్యతల గల మహిళగా ఉంటూ నన్ను వెనుక ఉండి అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా ఆయా చిన్నారి తన్వి రుషికను ప్రత్యేకంగా అబినందించారు భవిష్యత్తులో మరిన్ని షోల్లో పాల్గొని విజేతగా నిలవాలన్నారు. తన్వి తల్లి ప్రసన్న రేణుక మాట్లాడుతూ విశాఖలో నిర్వహించిన ఆంధ్రా ఫ్యాషన్ పోటీల్లో కూడా విజేతగా నిలిచిందని తెలిపారు. వచ్చే రోజుల్లో మంచి ఫ్యాషనర్‌గా ఎదగాలినికోరారు. ఈ సందర్భంగానే పలువురు తన్వి ని ప్రత్యేకంగా సత్కరించారు.

# ఆరోగ్య సురక్ష శిబిరంలో 200మందికి పరీక్షలు

ఆనందపురం, మే 17, ప్రభాతవార్త




మండలంలోని కుసులవాడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 200మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. కేజీహెచ్ నిపుణులు అఖిల్, శ్రావ్యలతో పాటు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఎం గంగునాయుడు సహనాజ్ సాధియా రోగులను పరీక్షించారు రక్తహీనత వాతర కీళ్ల నొప్పులు రక్తపోటు షుగర్ వంటి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక రోగులను పరీక్షించి వారికి మందులను అందించడంతో పాటు ఆరోగ్య సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాధిమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగునాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వారికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి, పర్యవేక్షకులు పార్వతమ్మ, కృష్ణమోహన్ కార్యదర్శి జీవన లత, టీవీ సూపర్ వైజర్లు వీరబ్రహ్మం సురేష్ ఆరోగ్య కార్యకర్తలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలి

విశాఖపట్నం,మే 17 ప్రభాతవార్త



స్టీల్ ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు మిత్రపక్షాల ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ ఈడి(వర్క్స్) కార్యాలయంలో వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో పెద్ద ఎత్తున జీతాలు చెల్లించాలని పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేయాలని నినాదాలు చేశారు. ధర్నా అనంతరం ఈడి (వర్క్స్) సోబ్తి కి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి జి.అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉద్యోగులకు జీతాలు ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు చెల్లించాలని చట్టం చెబుతోందని ఆయన అన్నారు. కానీ యాజమాన్యం దానికి విరుద్ధంగా గడచిన మూడు మాసాలుగా సకాలంలో జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగుల జీతాల కోసం కేవలం 90కోట్లు చెల్లించకుండా కావాలనే యాజమాన్యం కుంటి సాకులు చెబుతుందని ఆయన వివరించారు. దీనిపై స్టీల్ సిఎండి ఇచ్చిన ఏ మాటకు నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. తక్షణమే జీతాలు చెల్లించుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ యాజమాన్యం వైఖరిని అడ్డుకోవాల్సిన గుర్తింపు యూనియన్ తన బాధ్యతను మరచి వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. తన అసమర్థతను అన్ని సంఘాల పైన బాధ్యతను నేడుతోందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి బహాటంగా మద్దతు ఇచ్చి ఐఎన్‌టియుసి నోరుమెదని ఆయన అన్నారు. కనుక ఈ పరిస్థితిని అధిగమించడానికి భవిష్యత్తులో ఆందోళనలను తీవ్రతరం చేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్ మాట్లాడుతూ దీనిని పూర్తిస్థాయిలో నడవడానికి అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలు అనేకంఉన్నవీటిని పరిగణలోకి తీసుకోవడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనికి గల భూములు రాష్ట్రపతి పేరులో ఉన్నాయని వీటిని కర్మాగారం పేరున మార్చితే దీని విలువ పెరుగుతుందని తద్వారా దీనిని రక్షించవచ్చునని ఆయన తెలిపారు. ఈ పచ్చని చెట్టును నరికి వేయాలని ప్రభుత్వ ఆలోచన విధానం మారాలంటే ప్రభుత్వంపై పోరాటాలని మరింత తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ మిత్రపక్షాల నాయకులు డి.వి.రమణారెడ్డి, డి.సురేష్‌బాబు, సిహెచ్ సన్యాసిరావు స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు,. గంగాధర్, నీలకంఠ, మరిడయ్య, పుల్లారావు, టి.వి.కెరాజు బి.మహేష్, వి.మురళి, రాజు తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్షుకార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో వైట్‌థాన్ వాక్ టి-షర్టు ఆవిష్కరణ

ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త



ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌లో శుక్రవారం వైట్‌థాన్ రన్ కార్యక్రమానికి సంబంధించి టి-షర్టు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఐఎంఎ ప్రెసిడెంట్ బాపారావు, సెక్రటరీ బాలకృష్ణ రాయ్, వైజాగ్ రన్నర్స్ సొసైటీ ప్రెసిడెంట్ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి ప్రతినిధులు డా॥ వీరేందర్ సచ్‌దేవా, విశాఖ క్యాంపస్ హెడ్ బాక్సింగ్ కోచ్ సీరా జయరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్‌కు సంబంధించి అవగాహన కల్పించుటకు గత రెండు ఏళ్లగా వైట్‌థాన్ పేరిట పరుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పిల్లలలోని రెటినోబ్లాస్టోమా వ్యాధి సాధారణ లక్షణాలపై ప్రజలకు ముఖ్యంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. రెటినోబ్లాస్టోమా సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే పిల్లల ప్రాణాలు, కన్ను మరియు దృష్టిని కాపాడవచ్చునన్నారు. కంటి క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలానే వైట్‌థాన్ రన్‌లో పాల్గొనే అవకాశం అందరికీ కల్పించినందుకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 26వ తేది ఆదివారం ఉదయం 5:30 గంటలకు ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద వైట్‌థాన్ రన్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

## దరఖాస్తు చేసేందుకు చివరితేదీ ఈనెల 28న - పరీక్ష జూన్ 2వ తేదీన

జగదాంబ, మే 17,ప్రభాతవార్త

ఎంబిఎ, పిజిడిఎం ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకోసం ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఎఐఎంఎ) ఆధ్వర్యంలో జరగనున్న మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎంఎటి)కు దరఖాస్తులు ఆహానిస్తున్నారు.ఈ టెస్ట్ విశాఖపట్నంలో జూన్ 2వ తేదీన జరగనుంది. ఈ జాతీయస్థాయి ప్రవేశపరీక్ష భారతదేశంలో 600కు పైగా బి పాఠశాలలకు తలుపులు తెరుస్తుంది. అభ్యర్థులు ఈనెల 28వ తేదీలోపు రిజస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఏదైనా విభాగంఓ గ్రాడ్యుయేట్,గ్రాడ్యుయేట్ చివరి సంవత్సరం విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుంరూ.2,100 కలదు.రూ.1200 అదనపు రుసుముతో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఎంఐటి 2.0ను పరిచయం చేస్తుంది. ఇది వ్యాపారం, ఆర్థిక థోరణుల వంటి కొత్త విభాగాలను కవర్ చేస్తుంది. సమకాలీన పరిశ్రమ పద్దతులు, పెరుగుతున్న విద్యా అవసరాలతో సమలేఖనం చేయబడిన నిర్వహణ విద్యపై తాజా దృక్పథాన్ని అందించే కొత్త యుగం ప్రవేశపరీక్ష ఇదే.ఈ పరీక్ష కంటెంట్ ఫోకస్ సహా వివిధ అంశాలను కలిగి ఉంటుంది. 120 నిమిషాల్లో 150 ప్రశ్నలతో కూడిన స్ట్రీమ్‌లైన్ ఎగ్జామ్ స్ట్రక్చర్, అభ్యర్థులకు మరింత సమర్థవంతమైన పరీక్షా అనుభవాన్ని అందిస్తుంది.పేపర్ బేస్డ్ టెస్ట్ (పివిటి), కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటి), ఇంటర్నెట్ బేస్డ్ టెస్ట్ (ఐబిటి)తో సహా వివిధ మోడ్‌ల ద్వారా నిర్వహించనున్నారు. అభ్యర్థులకు తమకు అనుకూలమైన మోడ్‌ను ఎంచుకోవచ్చు. ఇప్పు డే హెచ్‌టిటిపిఎస్: //ఎంఎటి.ఎఐఎంఎ.ఇన్/.నమోదు చేసుకోవాలి.

**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

VMRDA

**పత్రికా ప్రకటన**

**ఆన్‌లైన్ నెం. 1167/0087/LP/VMRDA/2023, తేది. 17-05-2024**

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా M/s. Sri Alakananda Townships Pvt. Ltd., వారు విశాఖపట్నం జిల్లా, కశింకోట మండలం, గుటులపాలెం గ్రామం నందలి సర్వే సంఖ్య 20P; మరియు తాళ్లపాలెం గ్రామం నందలి సర్వే సంఖ్యలు 91P,93P లో ఎకరములు 10.8083 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1167/0087/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

## ఆస్తమాపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, మే 17, ప్రభాతవార్త



చెట్టంత మనిషిని సైతం ఊపిరి కోసం ఉక్కిరిబిక్కిరి చేసి ముప్పు తిప్పలు పెట్టి దీర్ఘకాల శ్వాసకోశ జబ్బు ఆస్తమా ఈ ఆస్తమాలో ఉన్న వాళ్ళు ఎక్కడ కుర్చోలేరు అలాని స్తిమితంగా నిలవలేరు. మనదేశంలో 30 మిలియన్ల మంది ఈ ఆస్తమాతో బాధపడుతున్నారు. ఇది పిల్లల్లో, పెద్ద వాళ్లను కూడా వస్తుంది ఆస్తమా వారోత్సవాల సందర్భంగా డి పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా, కన్వీనర్ డా.కుప్పిలి సురేష్‌బాబు సమాజ సేవలో భాగంగా ఆస్తమాపై అవగాహనను ఏర్పరి చారు. ఈ ఆస్తమాకు కారణాలు ఏమనగా ఇది వంశపారం పర్యంగా వచ్చును, మారుతున్న జీవనశైలి, జన్యుపరమైన కారణాల వలన, ముఖ్యంగా ఎలర్జీ వలన విపరీతమైన కాలుష్యం వలన, ఎలర్జీ కారకాలు అనగా దుమ్ము,ధూళి పెంపుడు జంతువుల రోమాలు, కీటకాల వలన, వాతావరణ మార్పులవలన సంకోచించిన గాలి నాళాలలో పోవడము ఇబ్బంది గా ఉంటుంది, కొన్ని మందుల వల్ల కూడా ఆస్తమా వస్తుంది. ఆస్తమా పిల్లల్లో వస్తే శారీరక మానసిక ఎదుగుదల దెబ్బతింటుంది. సిఒపిడి వలన సిస్టిక్ ఫైబ్రోసిస్ వలన వైరల్ ఇన్ఫెక్షన్స్ సైనసైటిస్, గొంతు ఇన్ఫెక్షన్స్, ముక్కు కారడం మొదలైనవి లక్షణాలు ఏమనగా ఛాతి పట్టడము బరువుగా ఉండడం, ఎడతెరిపి లేని దగ్గు, కఫము ఆయాసము, ఊపిరి తీయడంలో ఇబ్బందిగా ఉండటం, శ్వాస తీసుకున్నప్పుడు పిల్లి కూతలు శబ్దాలు రావడం, పెద్దవాలలో ఉద్రేకం గురైనప్పుడు ఆస్తమా మరింత ఎక్కువ అవ్వును, దీనిని హైపర్ వెంటిలేషన్ సిండ్రోమ్ అంటారు. ఈ ఆస్తమాకు జబులు తొందరగా మరింత ఎక్కువగాను అవును. ఆగును, కొన్ని రకాల మందుల వల్ల కూడా ఎక్కువగును, దీనిని నిర్ధారణ పరీక్షలు ఏమనగా స్పిరోమెట్రీ లేదా పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, ఛాతి ఎక్స్రే లేదా సిటి స్కాన్, కొన్ని రకాల రక్త పరీక్షలు, చికిత్స జాగ్రత్తలు ఏమనగా ముఖ్యంగా ఎలర్జీ కారకాలైన దుమ్ము ధూళికి దూరంగా ఉండాలి, తినే వాటిలో వేసే కలరింగ్ ఏజెంట్స్ వల్ల కూడా ఇది ఎక్కువగును, ధూమపానం చేసే వారిలో ఇంకా ఎక్కువ, దోమల మందులు అనగా మస్కిటో కాయిల్స్ వాడకూడదు, మానసిక శారీరక ఒత్తిడులకు దూరంగా ఉండాలి, బయటకు వెళ్ళినప్పుడు మాస్కులు కచ్చితంగా ధరించాలి, ముఖ్యంగా పెయింటింగ్స్ వేసే వాళ్ళు, కర్మాగారాలలో పని చేసేవారు, ఆస్తమా ఉన్నప్పుడు వారు ఉద్యోగాన్ని వేరే దగ్గర మార్చుకోవాలి, పిజ్జాలు బర్గర్లు తినకూడదు, సమతుల ఆహారం. తీసుకోవాలి, జీవనశైలి మార్పులు చేసుకోవాలి, క్రిమి కీటకాలకు దూరంగా ఉండాలి. సీజన్ మార్పులకు అనుగుణంగా వ్యాక్సిన్లను తీసుకోవాలి, ఇన్ఫెక్షన్లకు కూడా దూరంగా ఉండాలి ముఖ్యంగా చలికాలంలో వచ్చే ఫ్లూ నిమోనియా అలాంటి వ్యాధులకు టీకాలు తీసుకోవాలి దీనిపై ఎటువంటి భయాందోళనలకు గురి కావాల్సిన పనిలేదు ప్రారంభమైన గుర్తిస్తే దీన్ని చికిత్స చేయడం చాలా సులభమని పై విధంగా అవగాహన కల్పించారు.

## కొమ్మాది తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం/భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త

18న శనివారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు కొమ్మాది సబ్ స్టేషన్ నందు గల ఎన్టీఆర్ ఫీడర్ పై మరమ్మత్తుల నిమిత్తం పీహెచ్‌సి సెంటర్ కొమ్మాది, చైతన్య ఇంజినీరింగ్ కాలేజ్, చైతన్య టెక్నో స్కూల్, కె2 కాలనీ, కె1 కాలనీ, కె3 కాలనీ, నవోదయ స్కూల్, డిఆర్‌కె టౌన్ షిప్, అప్పలరాజు నగర్, సాయి చంద్ర లేఅవుట్, గాయత్రి కాలేజ్ కో-ఎడ్యుకేషన్, అష్టలక్ష్మి టెంపుల్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## మృతిని కుటుంబానికి న్యాయం చేయాలి

### బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, మే17, ప్రభాతవార్త



గాజువాక స్వతంత్ర నగర్ గంగవరం పోర్టు రోడ్డులో గురువారం సాయంత్రం ఏడు గంటల సమయంలో అనుమానాస్పదంగా వద్దాది ఉమా మహేశ్వరరావు మృతి చెందారు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి గురువారం కేజీహెచ్ ఆసుపత్రికి పంపారు. పోస్టుమార్టం అనంతరం తల్లి నాగమణి కుటుంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగించారని చెప్పారు. మృతిని మేనత్త కుమారుడు సాలాపు సాయి మాట్లాడుతూ ప్రాథమికంగా పోలీసులు డాక్టర్లు రోడ్డు ప్రమాదం వలన మరణించినట్లు చెప్పారని అన్నారు. బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ గంగవరం పోర్టు రోడ్డులో భారీ లోడు వాహనాల వలన, విపరీతమైన కాలుష్యం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అధికారులు ఎన్ని సార్లు అర్జీలు పెట్టినా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన వారిని విచారణ జరిపి వెంటనే పట్టుకొని మృతుడు వద్దాది ఉమామహేశ్వరరావు తల్లి నాగమణికి న్యాయం చేయాలని కోరారు. సౌత్ ఏసిపి త్రినాథ్ కి గాజువాక ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ సిఐలు వెంటనే విచారణ జరిపి ప్రమాద కారకులను పట్టుకోవాలని అన్నారు. పాతకర్నవానిపాలెం స్వతంత్ర నగర్ ప్రజలు అంతిమ క్రియల్లో పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలను తనిఖీ చేసిన ఎంపీపీ బంధం శ్రీదేవి

### వైద్యాధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

రంపచోడవరం, మే 18, ప్రభాతవార్త




మండలంలోని వివిధ పీహెచ్‌సీలను శుక్రవారం రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి తనిఖీ చేశారు. వాడపల్లి, సీతపల్లి, నర్సాపురం, పీహెచ్‌సీలకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ అయిన ఎంపీపీ, కమిటీ సభ్యుల అనుమతి లేకుండా హెచ్‌డిఎస్ నిధులను ఇష్టాను రాజ్యంగా మెడికల్ ఆఫీసర్లు ఖర్చు చేయడం జరిగిందని ఆగ్రహించారు. ఖర్చులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, క్యాష్ బుక్ గాని బ్యాంకు పాస్ బుక్ గాని బ్యాంకు ఖాతా స్టేట్మెంట్ గాని అందుబాటులో లేకపోవడం, నిర్దిష్ట సమయంలో నిర్వహించవలసిన హెచ్.డి.ఎస్ సమావేశాలు నిర్వహించలేదని విలేకరుల సమావేశంలో తెలిపారు. పలు పీహెచ్‌సీలలో అందుతున్న వైద్య సదుపాయాలపై స్థానిక సర్పంచ్ వడగల ప్రసాద్ తీవ్ర అసంతృప్తి వ్యక్త పరిచారని తెలిపారు. పీహెచ్‌సీల్లో హెచ్.డి.ఎస్ బోర్డులు భారీగా దుర్వినియోగమైనట్లుగా హెచ్‌డిఎస్ కమిటీపై ఉన్న శ్రద్ధ తేటతెల్లమవుతుందని అన్నారు. హెచ్‌డిఎస్ కమిటీని విస్మరించి వారికి విలువ లేకుండా చేసి ఇష్టానుసారంగా ఖర్చు చేసిన నిధుల విషయంలో పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని వైద్యాధికారులపై తగిన చర్యలు తీసుకునే విధంగా పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

### పశుసంవర్ధక శాఖ జెడి నరసింహులు

అరకులోయ, మే 17, ప్రభాతవార్త



మూగజీవులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పశువు సంవర్ధక శాఖ సిబ్బందికి ఆ శాఖ జెడి నరసింహులు సూచించారు. శుక్రవారం అరకు రైతు భరోసా కేంద్రంను సంద ర్శించిన ఆయన అక్కడి రికార్డులను పరిశీలించారు. అనంతరం అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి మండలాల పశుసంవర్ధక శాఖ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడి నర సింహులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మూగజీవులకు వ్యాక్సినేషన్ చేసి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవలసిన బాధ్యత మీదేనని, పశు బీమా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్లను పరిశీలించి అధికారులు సూచించిన ప్రకారం అది అందజేయాలని ఆయన అన్నారు. రికార్డులను అప్డేట్ చేస్తూ విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చేసిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి రాజా రవికుమార్, వైద్యులు గణేశ్వర రావు, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సపోటా పంటతో ఆర్థిక లాభాలు

డుంబ్రిగుడ రూరల్, మే 17, ప్రభాతవార్త



మండలంలోని కుర్రాయి పంచాయతీ సాయినగర్, జాకర వలస, గత్తర జిల్లుడ, బొందు గుడ తదితర గ్రామంలో గత 15సం.ల క్రితం స్వచ్ఛంద సంస్థ అందించిన సపోటా మొక్కలు నాటుకోవడంతో పంట దిగుబడి వచ్చి సపోటా పంటల ద్వారా గిరిజన రైతులు ఆర్థిక లాభాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది గత ఏడది అధిక దిగుబడి వస్తుందని గిరిజన రైతులు అంటున్నారు. ఏడాదికి ఎకరానికి రూ.30వేల నుంచి రూ.40, వేల వరకు ఆదాయం వస్తుందని గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంటను పాడేరు ఐటీడీఏ ద్వారా కొనుగోలు చేస్తే మరింత లాభాలు వస్తుందని రైతులు కోరుతున్నారు. శుక్రవారం అరకు వారపు సంతలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుచేసి కొనుగోలు చేస్తే గిరిజన రైతులకు మరింత ఆర్థిక లాభాలు వస్తుందని గిరిజన రైతులు ఆస భావం వ్యక్తం చేస్తున్నారు. మండల గుప్తంగా సుమారు 220 ఎకరాల్లో సపోటా పంటను సాగుబడి చేస్తున్నారు. పాడేరు ఐటీడీల ద్వారా ప్రోత్సహించి సబ్సిడీపై ఫైన్ ఆపిల్, జామ, నేరడి, నారింజ, వంటి పండ్ల మొక్కలు అందించాలని గిరిజన రైతులు కోరుకుంటున్నారు.

## రక్తపోటు పట్ల అప్రమత్తంగా వుండాలి

### జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.హేమంత్

అనకాపల్లి, మే 17, ప్రభాతవార్త




రక్తపోటు (బి.పి) పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో వుండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఏ.హేమంత్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మే 17న ప్రపంచ రక్తపోటు దినం సందర్భంగా జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో సమాజంలో రక్తపోటు బాధితుల సంఖ్య పెరుగుతున్నదని చెప్పారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లోపించడం, ఫాస్ట్ ఫుడ్స్ కారణంగా చిన్న వయసులోనే రక్తపోటుకు గురవుతున్నారన్నారు. 30సం.లు దాటిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా రక్తపోటు (బి.పి) పరీక్షలు చేయించుకోవాలన్నారు. తగిన మందులు వాడాలని, నడక, వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసంక్రమిత వ్యాధుల నివారణ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు. డాక్టరు సలహా ప్రకారం తగిన చికిత్స తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కేంద్ర ఆసు పత్రి సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులచే జిల్లా ఆసుపత్రి నుండి నెహ్రూచౌక్ వరకు రక్తపోటు పై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుటుంబ వైద్య విధాన సమన్వయ కర్త డా.వీరజ్యోతి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ శివరామకృష్ణ, ఎపిడమాలజిస్ట్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## జగనన్న పై నమ్మకంతోనే అధికంగా పోలైన ఓట్లు

### ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాఖపట్నం,మే 17 ప్రభాతవార్త

ఏపీలో ఎప్పుడు లేని విధంగా ఓట్లశాతం పెరిగిందని కేవలం జగనన్న పై నమ్మకంతోనే ఓటర్లు బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి అన్నారు. శు క్రవారం ఎమ్మెల్సీ క్యాంపుకార్యాలయంలో జరిగిన విలేకరులసమావేశంలో ఆమె మాట్లాడుతూ 2019 లో వైసీపీ ఒక రికార్డుని ఈ సారి ఓటర్లు ఉదయం నుండి బయలకు వచ్చి పెద్ద పెద్ద లైన్లల్లో నిలబడిమరి ఓట్లు వేశారని వారికి ధన్యావాదములు అని తెలిపారు. ప్రజలు తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అందుకే మహిళా ఓటర్లు ఎక్కువ శాతం పోలైయ్యాయని ఆమె తెలియజేశారు. జగన్ మహిళాపక్షపాతి అని మరోసారి రుజువైందని చెప్పారు. మహిళలను రక్షించుకోవడంలో జగన్‌పాలన నిదర్శనమని జనగ్ అంటే ఒక సునామి సృష్టించారని తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి విజయం తప్పకసాధిస్తారని ఆమె ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. కూటమి అంటూ బీజేపీ నాయకురాలు పురందేశ్వరి తో కలసి అధికారులను బదిలీచేశారని ఇప్పుడు ఈసీ కొత్తగా వచ్చిన అధికారుల సరిగ్గా పనిచేయక మొట్టికాయలు వేస్తూన్నారని ఆమె తెలిపారు. ఇన్ని చేసిన కూటమి గెలవదని అభద్రతాభావం ఏర్పడిందని దీంతో వారు ఏమి చేస్తూన్నారో వారికే తెలియడం లేదని ఆమె తెలియజేశారు. వైసీపీ నాయకులపై కూటమి ఓటమి చెందుతామని దాడులకు పాల్పడుతున్నారని ఎన్నికల కోడ్ ఉందని ప్రజలపై దాడులు చేస్తూంటే ప్రజలు చూస్తూన్నరని 2019కి ముందు మంచి పరిపాలన అందించకే ఓటర్లు బుద్ధి చెప్పారని తిరిగి 2024లో కూడా బుద్ధి చెప్పుతారని ఆమె తెలిపారు. నర్సీపట్నంలో అయ్యన్న పాత్రుడు మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారని అయ్యన్న కుటుంబంలో మహిళలు ఉన్నారు కదాఅని చంద్రబాబునాయుడు కుటుంబంలో కూడా మహిళలు బయటకు వచ్చి ప్రచారాలు చేశారని వారిని ఎవరైనా కించపరిచినట్లు మాట్లాడితే బాధపడరా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు దాడులు అపాలని ఆమె హితవు పలికారు. దాడులు చేసినవారిపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓట్ల లెక్కింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు, మే17, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలలో పోలైన ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, అడిషినల్ ఎస్పీ ధీరజ్లతో కలిసి స్ట్రాంగ్ రూంలను శుక్రవారం తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపు గదులను పరిశీలించి, అభ్యర్థులకు, ఏజెంట్లకు పరిశీలనకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు, బారికేడింగ్లు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఇవిఎంలు, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు భద్ర పరిచిన స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేసి తలుపులకు వేసిన సీళ్లను పరిశీలించారు. అక్కడ లాగ్ బుక్లలో సంతకాలు చేశారు. ఎక్కడ ఎక్కడ మెష్లు ఏర్పాటు చేయాలో ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భద్రతా సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. భద్రతా చర్యలు పరిశీలించి తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్. ఎం.రాజు, డి.ఇ. అనుదీప్, సి.ఐ.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ పాడేరు మోదకొండమ్మ అమ్మవారి సింహద్వారం ప్రారంభం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, మే17, ప్రభాతవార్త





ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యాదేవత, మన్యం ప్రజలు ఇలవేల్పు, పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సింహద్వారాన్ని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, ఆలయ కమిటీ ప్రతి నిధులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే భాగ్య లక్ష్మి ప్రారంభించారు. పిన్ యూనివర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మీసాల దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సింహ ద్వారం ప్రారంభోత్సవం అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అమ్మవారి ప్రారంభోత్స వం తన చేతుల మీదుగా జరగడం ఈ శుభకార్యానికి మీసాల దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. మీసాల దుర్గాప్రసాద్ కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు. అమ్మవారి సేవలో తనకు భాగస్వామ్యం కల్పించినందుకుగాను సింహా ద్వారా దాత మీసాల దుర్గాప్రసాద్ ఆలయ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి కార్యక్రమాల్లో తాను ఎప్పుడూ భాగమయ్యేందుకు కృతనిశ్చయుడినై ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, సిహెచ్ రమాదేవి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కొమ్మోజి వెంకటరమణ, యాదగిరి శ్రీనివాసరావు, రాజబాబు, తమర్భ ప్రసాద్ నాయుడు, ఉప్పల వెంకటరత్నం, లకే ఈశ్వరమ్మ, సాధనాల ఈశ్వరమ్మ, కిల్లు సూర్యాకాంతం, లకే రత్నాబాయి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, శత్యవరపు సునీత, గాయిత్రీ దేవి, ధర్మారావు, పోతురాజు, బేరా నాని, దాసరి నాగు, దిలీప్, ఇందల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావును కలిసిన పేట టీడీపీ నాయకులు

నక్కపల్లి/పాయకరావుపేట, మే 17, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావును పాయకరావుపేట నియోజకవర్గం చెందిన టీడీపీ ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా విశాఖపట్నంలోని ఆయన ఇంటి వద్ద కలిశారు. పాయకరావుపేట నియో జకవర్గంలో జరిగిన ఎన్నికల పోలింగ్ విషయాలను ఆయనతో పేట నాయకులు కొంతసేపు మాట్లాడారు. విజయం అనితను వరిస్తుందని కూటమి కష్టపడి పని చేశారని గంటాకు పేట నాయకులు చెప్పారు. ఆయనను కలసిన వారిలో టీడీపీ జిల్లా, మండల పార్టీ నాయకులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), గొర్ల రాజబాబు, మద్దూరి నారాయణ రావు, మీగడ సత్య నారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ( కేవీ) తదితరులు ఉన్నారు.



## నేడు ఉచిత వైద్య పరీక్షలు

గొలుగొండ, మే 17, ప్రభాతవార్త



చీడిగుమ్మల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద హోమి బాబా క్యాన్సర్ స్క్రీనింగ్ సౌజన్యంతో వైద్య పరీక్షలు చేసేందుకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చీడిగుమ్మల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా.ధనుంజయ్ తెలిపారు. ఈ శిబిరంలో ముఖ్యంగా గర్భాశయ, నోటి, రొమ్ము క్యాన్సర్ క్యాన్సర్‌కి సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని డా.ధనుంజయ్ తెలిపారు. కావున ప్రజలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12గం. జరిగే ఈ మెడికల్ క్యాంపును ఉపయోగించుకోవాలని డా.ధనుంజయ్ తెలిపారు.

## ఆవ కాలువ గట్టును పటిష్టం చేసి ముంపు నుంచి రక్షించండి

మునగపాక, మే 17, ప్రభాతవార్త



ఆవకాలువ గట్టును పటిష్టం చేసి పంట పొలాలు, జగనన్న కాలనీ ముంపు బారినుండి కాపాడాలని మునగపాక రైతులు, కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు. జగనన్న కాలనీ సమీపంలో ఉన్న పొలాల పై భాగమున ఒక ఆవ కాలువ ఉంది. ఆ ఆవ కాలువలో పనికి ఆహారపధకం క్రింద మట్టి పనులు చేస్తున్నారు. ఆ కాలువ ఉధృతంగా పారేటప్పుడు ఒక గట్టు వైపు వైపు మట్టి రెండో గట్టు వైపు పెద్ద మేట్‌ల వేసేస్తోంది. ఈ ప్రాంతంలో గట్టు బలహీనంగా ఉన్న కారణంగా గండి కొట్టి పొలాలు ముంపుకు గురి కావడం తరచుగా జరుగుతుంది. ఈ విషయమై సంబంధిత అధికారులకు అనేక సార్లు రైతులు ఫిర్యాదు చేశారు. గత ఏడాది వ్రాత పూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన 15 రోజులుకి అధికారులు రెస్పాన్డ్ అయ్యారు. అయితే అప్పటికే గెడ్డ నీరు ప్రవేశించడంతో పనులు మొదలు పెట్టలేదు. మరల ఈ సంవత్సరం పనికి ఆహార పథకం ద్వారా మట్టి పనులు ప్రారంభం అయ్యాయి. అయితే ఆవ కాలువ గట్టు ఒకవైపు మాత్రమే ఎత్తు చేస్తూ, గండి కోతకు గురి అవుతున్న రెండవ గట్టు పటిష్టం చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. విషయాన్ని ఏపీవో దృష్టికి తీసుకువెళ్లినా ఆయన స్పందించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే నెల నుంచి వర్షాకాలం ప్రారంభం అవుతుందని, ఈ ఏడాది వర్షపాతం నమోదు గరిష్ట స్థాయిలో ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరలా గట్టు గండి కొట్టి పంట పొలాలు ముంపుకు గురి అవుతాయని, అలాగే జగనన్న కాలనీ కూడా ముంపుకు గురి అవుతుందని ఇందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని రైతులు, కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

## గంటను కలిసిన పద్మనాభం మాజీ మండల పార్టీ అధ్యక్షులు కె.నగేష్ కుమార్

భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంట శ్రీనివాసరావును పద్మనాభం మాజీ మండల పార్టీ అధ్యక్షులు కె.నరేష్, అనంతరం టీడీపీ నాయకులు కలిశారు. పద్మనాభం మండలంలో తెలుగుదేశం పార్టీకి 22 పంచాయితీలలో 5000 పైన భారీ మెజార్టీ వస్తుందని గంటాకు తెలిపారు. ఈ సందర్భంగా గంటా వారిని అభినందించారు. గంటను కలిసిన వారిలో కె.నగేష్ కుమార్ అనంతవరం టీడీపీ నాయకులు సిద్ధ నాది వెంకటరావు లోకవరపు గోవింద, అప్పారావు ఉన్నారు.

## పద్మనాభం మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భీమునిపట్న, మే 17, ప్రభాతవార్త

ఈనెల 18న శనివారం ఉదయం 8గం. నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు 33/11కెవి సబ్‌స్టేషన్ పద్మనాభంకి సంబంధించిన 11కేవీ, రెడ్డిపల్లి ఫీడర్ నిర్వహణ, చెట్ల నరికివేత, లైన్ మరమ్మత్తుల పనిని చేపట్టాలని ప్రతిపాదించుటచే చేరికందం, రెడ్డిపల్లి, పొట్నూరు, నరసాపురం, తునివలస, చిన్నాపురం, నేరలవలస, కోయపేట, బద్రిపేట, సుంకరిపేట, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగునని కావున వినియోగదారులు అందరూ గమనించి సహకారం అందించవలసిందిగా ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు కోరారు.

## ఘనంగా ఊంజల్ సేవ

అనకాపల్లి, మే 17, ప్రభాతవార్త



స్థానిక శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల 192వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంనకు దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో వేగి నాగేశ్వరరావు అనురాధ దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి, శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెతకం శెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తలపిస్తున్న ఇందిరా మార్కెట్

### దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు


నర్సీపట్నం, మే 17, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలోని ఇందిరా కూరగాయల మార్కెట్ డంపింగ్ యార్డును తలపిస్తోంది. చెత్త చెదారం పేరుకుపోవడంతో పాటు దుర్వాసన వెదజల్లుతుంది. ఈ చెత్తలోనే పశువులు సంచరిస్తున్నాయి. దీంతో మార్కెట్‌కు వచ్చే వారు అనేక అవస్థలు పడు తున్నారు. వర్షం పడితే పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని, ఇందిరా మార్కెట్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించకపోగా సమీపంలో వున్న బొంతువీధి, అబీద్ సెంటర్, తదితర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది సేకరించిన చెత్తను తీసుకువచ్చి మార్కెట్లో పడేస్తున్నారు. కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో చెత్తాచెదారం కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తున్నది. పందుల గుంపులు ఇక్కడ తిష్ఠవేయడంతో పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ఈ సమస్యకు తోడు ఈగలు, దోమలు పెరిగిపోయి చుట్టుపక్కల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాగా మార్కెట్లో నడక మార్గం బురదమయంగా మారింది. పారిశుధ్యలోపం, దుర్గంధంతో వినియోగదారులు ముక్కులు మూసుకోవాల్సి వస్తున్నది. మార్కెట్కు పక్కనే వున్న ఎన్టీఆర్ మినీ స్టేడియం, సాయిబాబా గుడి ఆవరణకు వరకు దుర్వాసన వస్తున్నదంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందో అర్థం చేసుకోవచ్చని క్రీడాకారులు, భక్తులు అంటున్నారు. మునిసిపల్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కూరగాయల మార్కెట్లో చెత్తను డంపింగ్ చేయకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు ప్రారంభం

నర్సీపట్నం, మే 17,ప్రభాతవార్త




నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పీ.దయమంతి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత కథలు చదివించారు. కొమరవోలు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఎస్ఎ (సోషల్) సీహెచ్.రాంకుమార్ విద్యార్థులకు పుస్తక పఠనం వలన ప్రయోజనాలు, అందించే జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని ఎలా ఇస్తుందో వంటి విషయాలను వివరించారు. డబ్ల్యూడబ్ల్యూ పీసీ సీహెచ్.భవానీ జీకే పుస్తకాల వలన నాలెడ్జిని, ప్రపంచంలో జరిగే వివిధ సంఘటనలు తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం రావు పిల్లలకు న్యూస్ పేపర్ చదివే విధానం వివరించి, విద్యార్థుల హాబీస్ తెలుసుకున్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ రిక్రియేషన్ గేమ్ ఆడించి విద్యార్థులను ఉత్సహ పరిచారు.

## చిన్న నాగయ్యాపాలెంలో ఊరు పండుగ సమావేశం

### సమావేశంలో పాల్గొన్న భీమిలి సిఐ రమేష్, ఎస్ఐ హరీష్

భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం చిన్ననాగయ్య పాలెం గ్రామంలో గల వస్తున్నటువంటి పండుగ దృష్ట్యా ఆ గ్రామంలో పెద్దలందరూ కూడా కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పండుగకి సంబంధంలేని ఎటువంటి బయటి వ్యక్తులు వచ్చి గ్రామంలో ఉన్న ప్రశాంతమైన వాతావరణాన్ని పాడు చేసే సందర్భాలు ఇదివరలో ఉన్నాయి కాబట్టి అలాంటి వ్యక్తులు ఎవరిని కూడా గ్రామ పండుగ లోనికి రానియ్యకుండా చూసి పండుగని ప్రశాంతమైన వాతావరణంలో చేయాలని అందరికీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్ మాట్లాడుతూ మీరు ఎంతో ఆనందంతో జరుపుకునే ఈ పండుగలో ఎటు వంటి గొడవలు ఇబ్బందులు ఎదురవుకుండా జరగాలని ఒకవేళ అలా జరిగినట్లు అయితే వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియచేయాలని చెప్పారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం



గరుగుబిల్లి, మే 17, ప్రభాతవార్త

మండలంలోని తోటపల్లి గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు వైశాఖ శుద్ధ ఏకాదశి నుంచి వైశాఖ శుద్ధ పౌర్ణమి వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు. ఈ నెల 19 నుంచి 23 వ తేదీ వరకు పాంచాణిక దీక్షతో ఆలయ అర్చకులు నిర్వహిస్తారన్నారు. ఈ నెల 19న సాయంత్రం 6.30 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. కాబట్టి భక్తులు కార్యక్రమాలు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# బెట్టింగ్‌ల హెూరు!

శృంగవరపుకోట, మే 17, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబందించి ఎస్.కోట నియోజకవర్గంలో బెట్టింగ్‌లు హోరు జోరుగా సాగుతున్నట్లు సమాచారం. ఈ బెట్టింగ్‌లు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు, టీడీపీ అభ్యర్థి కోళ్ళ లలితకుమారి గెలుపులపై జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరు బెట్టింగ్ వ్యాపారులు రియల్టర్లు కలిసి కోళ్ల గెలుపుపై ఒకపక్క లక్షకు లక్ష రూపాయలు మరోపక్క లక్షకు 80 వేల రూపాయలు ఇలా లక్షల్లో బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం అదేవిధంగా కడుబండి గెలుపుపై కూడా లక్షల్లో బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు గెలుపుపై మరోవైపు మెజారిటీపై బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం. ఇక బెట్టింగ్‌లు కాసుకుంటున్న ఇద్దరూ ఒక నమ్మకమైన వ్యక్తి దగ్గర ఇరువైపులా రాసుకున్న పందెం పత్రాలు, నగదును ఉంచుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో ఇటు పట్టణ ప్రాంతాలతో పాటు అటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా కోళ్ళ, కడుబండి గెలుపులపై బెట్టింగ్‌లు బారీ ఎత్తున జరిగినట్లు సమాచారం.

# ఓవర్‌లోడుతో స్పీడుగా వెళ్లే వాహనాలపై కేసులు : ఎంవిఐ

సాలూరు, మే 17, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పి.టి.ఒ మల్లికార్జునరావు ఆదేశాల మేరకు సాలూరు మండలంలో శుక్రవారం ఉదయం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఓవర్ స్పీడ్ అలాగే లోడుతో వెళుతున్న వాహనాలకు కేసులు నమోదు చేశామని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.వి.ఎస్.ప్రసాద్ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం భారీ వాహనాలపై అనుమతికి మించి ఓవర్ లోడ్ అలాగే లోడ్‌పై టార్బన్ లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. అంతేకాకుండా ఓవర్ స్పీడ్‌గా వెళ్ళే వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించామని తెలియజేశారు. సహయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, రమేష్‌కుమార్, కాశీరాంనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# జిందాల్ కంపెనీ మూత



కొత్తవలస, మే 17, ప్రభాతవార్త

మండలంలోని జిందాల్ కర్మాగారం శుక్రవారం మూత పడింది. కంపెనీలో సుమారు 410 మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డు పడ్డారు. ఉదయం నుంచి కంపెనీ కార్మికులు ఆందోళన చేపట్టారు. కార్మిక నాయకులు మధ్య చర్చలు జరుగుతున్నాయి. చర్చలు ఫల ప్రదం కాకపోవడంతో సోమవారానికి వాయిదా పడ్డాయి. యాజమాన్య ప్రతినిదులు దినేష్‌శర్మ, గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపు, ముడిసరుకు కొరత కారణంగా కంపెనీ మూత పడినట్లు వారు తెలిపారు.

# ఖరీఫ్ పంటకు రైతులకు అవగాహన సదస్సు

బొబ్బిలి, మే 17, ప్రభాతవార్త

డివిజన్ పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు రైతులకు పారిది రైతు భరోసా కేంద్రంలో అవగాహన సదస్సు డివిజనల్ అగ్రికల్చర్ అధికారి మజ్జి శ్యామ్‌సుందర్ తెలియజేశారు. వరినాట్లు వేసే ముందు తప్పనిసరిగా పచ్చిరొట్ట విత్తనాలైనా జిగురు కట్టెజనుం పిల్లిపెసర తప్పనసరిగా వేయాలని అన్నారు. వేసవి దుక్కిదున్నుకుని పదనుమీదవాడు కొన్నచో పంటమీద ఎరువులు వాడకం తగ్గుతుందన్నారు. మట్టి స్థితి గతులు మార్చడం చౌడు భూములను సారవంతం చేయడం ఈ పచ్చిరొట్ట విత్తనాలు ఉపయోగించడం జరుగుతుందన్నారు. రైతులకు కావలసిన విత్తనాలు ప్రభుత్వం ద్వారా పంణీకు సిద్దంగా ఉన్నాయన్నారు.అనంతరం సేంద్రీయ వ్యసాయంపై , విత్తన శుద్ధి రైతులకు జాగ్రత్తలు తెలియ జేసారు. వ్యవసాయ సహాయకరాలు రేజేటి ఉష తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాల సాగు - నేలతల్లికి మేలు

పాచిపెంట, మే 17, ప్రభాతవార్త



నేలలో పోషకాలు క్షీణించకుండా భూసారాన్ని కాపాడుకోవడానికి ఏకైక మార్గం నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలు సాగు చేయడం నేలతల్లికి మేలని రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ హేమ సుందర్ అన్నారు. మండలంలో శుక్రవారం మాతమూరు, పాంచాలి గ్రామాలలో ప్రకృతి సేద్య ఖరీఫ్ ప్రణాళికను వివరించారు. నవధాన్యా పచ్చిరొట్ట విత్తనాలు సాగు చేసి భూమిలో కలియదున్నాలని తెలిపారు. నవధాన్యాలు కట్టే జనుము జీలుగా పిల్లి పెసర మినుము ఉలవలు తోటకూర గోంగూర కొత్తమీర, బీర బొబ్బర అలసంద రాగులు, కొర్రలు వంటి పలు చిరుధాన్యాలు కాయధాన్యాలు అకుకూరలు అన్ని రకాలను కలిపి ఎకరానికి సుమారు 15 కిలోలు చల్లుకుని పూత దశలో కలియ దున్నకుంటే నేలలో జీవ వైవద్యం పెరిగే పలు రకాల వేరు వ్యవస్థ వలన జీవ ద్రవ్యం ఏర్పడి సేంద్రీయ కర్బన శాతం పెరగడం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖ రాజు, మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, పాల్గొన్నారు.

# సెంచూరియన్‌లో ముగిసిన 72గం.ల బూట్ క్యాంప్


నెల్లిమర్ల, మే 17, ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్ధులకు బూట్ కా ్యంప్ నిర్వహించారు. దాదాపు నిర్విరామంగా 72 గంటల పాటు సాగిన ఈ బూట్ కా ్యంప్‌లో 180 మంది విద్యార్దులు వివిధ అంశాలపై ప్రోజెక్టులు తయారుచేశారు. శుక్రవారంతో ముగిసిన ఈ కార్యక్రమంలో వెబ్ టెక్నాలజీస్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్ ్స,డేట బేస్ మేనేజ్‌మెంటు సిస్టమ్‌లకు సంబంధించి ప్రొజక్టులు తయారు చేశారు. వాటిలో గ్రీన్ హౌస్ ఆటోమేషన్, టెర్రయిన్ రికగ్నిషన్ యూజింగ్ డీప్ లెర్నింగ్, వేరబుల్ ఫిట్ నెస్ ట్రాకర్, ఆఫ్ లైన్ లాంగ్వేజ్ ట్రాన్సలేటర్, కాఫీ కనెక్ట్,ప్లేస్మెంట్ డ్యాష్ బోర్డు తదితర ప్రోజక్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ విద్యార్ధుల్లో దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఈ సందర్భంగా యామిని అనే విద్యార్థినిమాట్లాడుతూ గ్రీన్ హౌస్ ఆటోమేషన్ ద్వారా టెర్రయిన్ స్థితి గతులను తెలుసుకునేందుకు వీలు పడుతుందని అన్నారు. వేరబుల్ ఫిట్‌నెస్ ట్రాకర్ ద్వారా మనిషి యొక్క ఆరోగ్య పరిస్థితులనుతెలుసుకోవచ్చని విద్యార్థి వి.దినేష్‌కుమార్ తెలిపారు. పూజ అనే విద్యార్థిని మాట్లాడుతూ మూవీ మానియా ద్వారా ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ సిస్టమ్ చేసుకునే వెసులుబాటు ఉందని అన్నారు. ఆదిత్య, ప్రవీణ్ లు మాట్లాడుతూ కాఫీ కనెక్ట్‌ను ఇతర ప్రాంతాలకు తెలిసేందుకు అనుసరించాల్సిన విధానం గురించి ప్రోజక్టు తయారు చేశామని వివరించారు.

# బీసీజీ వ్యాక్సిన్‌ను వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, మే 17, ప్రభాతవార్త



వృద్ధులు,60 ఏళ్ల వయసు పైబడిన వారు బిసిజి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండలం లోని కొండవెల గాడ ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ధనుం జయ్, డాక్టర్ శిరీష సూచిం చారు. కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బిసిజి వ్యాక్సిన్ వేసే కార్యక్రమానికి వారు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల వయసు పైబడిన వారితో పాటు టిబి నుంచి ఉపశమనం పొందిన వారు, మధుమేహ రోగులు ఈ వ్యాక్సిన్‌ను వేసుకోవాలని సూచించారు. తమ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు గ్రామాల్లో ఉన్న అన్ని వెల్ నెస్ సెంటర్‌లలోనూ ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు.

# రెండు మోటార్ సైకిళ్లు ఢీకొని యువకుడు మృతి



గజపతినగరం, మే 17, ప్రభాతవార్త

మండలంలోని జిన్నాం, ముచ్చెర్ల గ్రామాల మధ్యలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిల్లు ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడు.మృతుడు ఇదే మండలం ముచ్చెర్ల గ్రామానికి చెందిన మండల శివసాయికుమార్ (26) గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే తీవ్రంగా గాయపడిన శివసాయి కుమార్‌ను విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా ఆయన మృతి చెందినట్లు గజపతినగరం పోలీసులు తెలిపారు. విషయం తెలియడంతో ముచ్చెర్ల గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. శివ సాయికుమార్ బంధువులు, కుటుంబీకులు తీవ్ర స్తాయిలో రోదించారు.

# సాలూరులో జూన్ 4 వరకు 144 సెక్షన్

సాలూరు, మే 17, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పట్టణంలో వచ్చే నెల జూన్ 4వ తేదీ వరకు 144 సెక్షన్ సీఆర్పీసీ సెక్షన్ అమలు చేస్తున్నామని అలాగే దీనిపై పలు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించామని టౌన్ సి.ఐ వాసునాయుడు స్థానిక విలేకర్లకు తెలిపారు. అనుమానిత వ్యక్తులుగాని, నేరం జరగడానికి సంబందించిన సమాచారం గాని పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రజలందరూ సమన్వయం పాటించి పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా సి.ఐ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్.ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అద్దె భవనంలో కొనసాగుతున్న రాజాం ఆర్టీవో కార్యాలయం

## కనీసం బోర్డు కూడా ఏర్పాటు చేయని స్థితిలో ఆర్టీవో అధికారులు

## -అయోమయ స్థితిలో ఉన్న వాహన వినియోగదారులు



రాజాం, మే 17, ప్రభాతవార్త

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాల కొండలో ఆర్టీవో కార్యాలయం ఉండేది. రాజాం కు సంబంధిం చిన ప్రతి ఒక్క వాహనముకు సంబంధించి రిజిస్ట్రేషన్ గానీ, వాహనం సామర్థ్యత పరీక్షలు గాని, డ్రైవింగ్ లైసెన్స్ గాని పాలకొండ వెళ్లవలసి వచ్చేది. ఈ మధ్యకాలంలో జిల్లాల పునర్విభజన జరిగిన పిదప రాజాం విజయనగరం జిల్లాలకు మార్పు చేయడంతో రాజాంలో కొత్తగా ఆర్టీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇది కూడా వారానికి మంగళవారం, శుక్రవారం రెండు రోజులు మాత్రమే కార్యాలయం పనిచేస్తుంది. దీనికి తోడు రాజాంలో ఆర్టీవో కార్యాలయం ఎక్కడుందో తెలియని పరిస్థితి,



కనీసం కార్యాలయానికి సంబంధించిన బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయ పరిస్థితి నెలకొంది. ఈ కార్యాలయంకు సంబంధించిన ఎటువంటి సమాచారం ఇంతవరకు ఎవరికి తెలియదు. కేవలం ఏజెంట్లకు మాత్రమే తెలిసినట్లుగా బోగట్టు. వాహనదారులకు ఏజెంట్లు ఇచ్చిన సమాచారం మేరకు మాత్రమే వాహనదారులు కార్యాలయానికి వెళ్ళవలసి వస్తుందని వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడం లేదని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి అద్దె భవనంలో కొనసాగుతున్న ఆర్టీవో కార్యాలయానికి కనీసం బోర్డును ఏర్పాటు చేయవలసిందిగా వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరి

## పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్



కోటబొమ్మాళి, మే 17, ప్రభాతవార్త

ప్రతీ పాడిరైతు తమ పశువులకు ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మండలం కురుడు పంచాయతీలో గల రామయ్యపేట, కురుడు, కురుడు కాలనీ గ్రామాలలో సుమారు 261 పశువులకు ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతున్నది కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి తమ పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించుకుంటారని ఆయన కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడి 90శాతం దూడలు మృతిచెందుతాయి. ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుంది. దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతుం టాయి. కావున పాడిరైతులు తమ పశువులను ఈ ఉచిత టీకాలు వేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కె.ముకుందరావు, సహాయకులు నారాయణరావు పాల్గొన్నారు.

# నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్..

సంతబొమ్మాళి, మే 17, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మాలి రామారావును సస్పెండ్ చేసినట్టు ఎంపీడీవో ఉమా సుందరి, ఏపివో వాసుదేవనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన రాజకీయ సభలో ఆయన పాల్గొన్నట్లు పిర్యాదు రావడంతో విచారణ చేపట్టిన అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మాలి రామారావు ను సస్పెండ్ చేస్తూ డ్వామా పీడీ చిట్టి రాజు నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. గతంలో కూడా పలుమార్లు ఫీల్డ్ అసిస్టెంట్ పై అవినీతి ఆరోపణలు రావడంతో ఇలాగే సస్పెన్షన్ వేటు పడింది.

శ్రీకాకుళం వార్త

# జాతీయ పురస్కారానికి ధనుంజయ రెడ్డి ఎంపిక

ఇచ్చాపురం, మే 17,ప్రభాతవార్త



తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాలకు మండలం టి. బరంపురం గ్రామానికి చెందిన శాస్త్రీయ సంగీత, పండరి భజన, కోలాటం, జానపదాలు కళా రంగం లో గత 25 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించిన తిప్పన ధనుంజయ రెడ్డి ఎంపికయ్యారు. తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయచైర్మన్ పోలోజు రాజ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ హెూదాల్లో ,సాంఘీక, శాస్త్రీయ సంగీత, పండరి భజన, కోలాటం, జానపదాలు హార్మోనియం, కీబోర్డ్, వైయలిన్ విద్యా సేవా కార్యక్రమాలతో పాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా ఆయనను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 19న ఒంగోలులో జరిగే కార్యక్రమంలో పురస్కారం ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

# నౌపడ మూలపేటలలో పోలీస్ బలగాల మోహరింపు



సంతబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త



మూలపేట, జగన్నాధపురం, నౌపడ మూడు రోడ్లు, నౌపడ, టెక్కలి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం ప్రత్యేక పోలీస్ బలగాలు మోహరించాయి. జిల్లా ఎస్పీ జీ.ఆర్ రాధిక పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం కి పోలీసు బలగాలు నౌపడ చేరుకున్నాయి. అక్కడ నుంచి నౌపడ, మూలపేట తదితర ప్రాంతాల్లో బలగాలు విస్తృతంగా మోహరించాయి. మూలపేట పోర్టు నిర్మాణ ప్రాంతం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోర్టు సంబంధిత వాహనాలను నిలుపుదల చేస్తామని పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చారని, ఎలక్షన్ కోడ్‌తో పాటు 144 సెక్షన్ ఉండడంతో ఎటువంటి గొడవలుసంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బలగాలు కొద్దిరోజులు ఉంటాయని పోలీసులు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని పరిణామాల దృష్ట్యా పోలీసు యంత్రాంగం మోహరించినట్టు తెలుస్తోంది.

## టీడీపీ ముఖ్యనేతలు హౌస్ అరెస్ట్..

టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి టెక్కలి సంతబొమ్మాళి కోటబొమ్మాళి మండలాలకు చెందిన పలువురు టీడీపీ ముఖ్య నాయకుకు శుక్రవారం పోలీసులు నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేశారు. టెక్కలి టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి, టౌన్ అధ్యక్షుడు కోళ్ల లవకుమార్ పాటు దల్లి ప్రసాద్ రెడ్డి, రెయ్యి ప్రీతీష్, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, మల్ల బాలకృష్ణ తదితరులను శుక్రవారం వేకువజామునే పోలీసులు వారి ఇళ్లకు చేరుకుని హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే పలువురు టీడీపీ కార్యకర్తలకు పోలీసులు నోటీసులు అందించారు. మూలపేట వాహనాలను అడ్డగించకుండా ముందస్తు అరెస్ట్ అని నోటీసులిచ్చి తెలిపారు.

# పిఎఫ్ స్లిప్పులు ఆన్‌లైన్లో చేయాలి : యూటిఎఫ్



శ్రీకాకుళం, మే 17 ప్రభాతవార్త

సుదీర్ఘ కాలముగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ పక్షాన జడ్పీ డిప్యూటీ సీఈవో వారికి వినతి పత్రమును శుక్రవారం అందజేశారు. పిఎఫ్ స్లిప్పులు ఆన్లైన్ చేయాలని, కోవిడ్ లో చనిపోయిన వారికి బూస్టర్ స్కీం విడుదల చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పిఎఫ్ నెంబర్లు కేటాయించాలని, అలాగే పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయుల క్లైమూలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు లండ బాబురావు, బమ్మిడి శ్రీరామ మూర్తి, జిల్లా కోశాధికారి రవికుమార్, జిల్లా కార్యదర్శి హెచ్ అన్నాజీ రావు, రాష్ట్ర కౌన్సిలర్ పి.అప్పారావు, ఎల్.కోదండరామయ్య, త్రినాధరావు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో పరమపదించిన కుటుంబాలకు ఎంపీపీ పైల పరామర్శ

ఇచ్ఛాపురం, మే 17, ప్రభాతవార్త



ఇచ్చాపురం నియోజకవర్గం, కంచిలి మండలం, ఎంఎస్ పల్లి గ్రామ సచివాలయం పరిధిలో గల నారాయణబట్టి, పెద్ద వీధికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కిలుగు వల్లయ్య తండ్రి కిలుగు దుర్యోధన వయస్సు 80 ఇటీవలే స్వర్గస్తులయ్యారు. కంచిలి మండలం, పెద్ద కొజ్జిరియా పంచాయతీ గ్రామ కాపురస్తులు బొడ్డ శ్రీరామమూర్తి కుమారుడు వయస్సు 10 ఇటీవలే అనారోగ్యంతో పరమపదించారు. అంపురం పంచాయితీ, కొత్త అంపురం గ్రామ కాపురస్తులు మద్ది అప్పారావు వయస్సు 45 ఇటీవలే ప్రమాదవసాత్తు మృతి చెందారు. కవిటి మండలం జి.బెలగాం పంచాయితీ సర్పంచ్ మద్దిలి ఈశ్వరరావు తండ్రి మద్దిలి ముసలయ్య వయస్సు 76 ఇటీవలే అనారోగ్యంతో పరమపదించారు. వార్ల కుటుంబాలకు ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, జెసిఎస్ కన్వీనర్ క్రొనపల సురేష్, మాజీ ప్యాక్స్ చైర్మన్ దుర్గాసి ధర్మారావు, ఎఐబి మెంబెర్ తలగాన తిరుపతిరావు, బుద్దెపు విశ్వనాధ రెడ్డి, పైల మోహన్ రెడ్డి, పైల లక్ష్మీ నారాయణ, గేదెల దాలయ్య రెడ్డి, ప్రధాన లజపతి, మద్ది అప్పారావు, మద్ది ఆదినారాయణ, గ్రామాల పెద్దలు, తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపి, పరామర్శించారు.

# ఐపిఎల్ ఆఖరి పోరుకై హైటెన్షన్



## ప్లే ఆఫ్స్‌పై స్పష్టత వస్తున్న టీమ్‌లు

## ఇప్పటికే మూడు జట్లు కన్ఫర్మ్

## లక్ష్యానికి చేరువలో మరొకటి

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దీంతో ఆఖరు పోరుకు ఎవరు చేరుకుంటారనేదానిపై అటు జట్లులో, ఇటు క్రికెట్ అభిమానుల్లో హై టెన్షన్ కలిగిస్తోంది. ఇందులో భాగంగా ప్లే ఆఫ్స్‌కు ఎన్ని టీమ్‌లు చేరుకుంటాయనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో గురువారం నాటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో అనూహ్యంగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లే ఆఫ్స్‌లో స్థానాన్ని సంపాదించుకోవడం గమనార్హం, లక్ష్యానికి చేరువలో ఉండటంతో మరో జట్టు చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకునేందుకు పట్టుదలతో ఉంది. దీంతో చివరి బెర్త్ కోసం గట్టి పోటీ నెలకొంది. ఆ ప్లేస్‌ను ఎవరు దక్కించుకుంటారా అన్న ఉత్కంఠ అభిమానుల్లో ప్రారంభమైంది. ప్రస్తుతం 14 పాయింట్లతో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు గట్టిగా పోరాడాల్సి ఉంటుంది. చెన్నై సూపర్ కింగ్స్‌పై భారీ తేడాతో గెలిస్తేనే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుంది. ఒక వేళ వర్షం కారణంగా ఆ మ్యాచ్ రద్దయితే చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది.

ఈ నెల 18వ తేదీన జరిగే మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తప్పక గెలవాల్సి ఉంటుంది. దీంతో పాటు ఈ నెల 19వ తేదీన పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓడిపోవాల్సి ఉంటుంది. అంతే కాకుండా రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు విజయం సాధించాలి. ఇదంతా జరిగితే అప్పుడు రాజస్థాన్ రాయల్స్ 16 పాయింట్లు, సన్ రైజర్స్ హైదరాబాద్ 15 పాయింట్లతో ముందంజలో ఉంటాయి.

ఇక చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై గెలుపుతో 16 పాయింట్లు సాధిస్తుంది. మెరుగైన నెట్ రన్ రేట్‌తో రాజస్థాన్ రాయల్స్‌ను అధిగమించి సెంకడ్ ప్లేస్‌కు చేరుకుంటుంది. కాగా సన్ రైజర్స్ హైదారాబాద్ తమ చివరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో పోటీ పడనుంది. ఈ మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు గెలిస్తే టేబుల్‌లో రెండో స్థానంలో నిలవడానికి ఛాన్స్ ఉంటుంది. అలాగ జరగాలంటే కోల్‌కత్తా నైట్ రైడర్స్‌తో జరిగే తమ చివరి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడాల్సి ఉంటుంది. అప్పుడు రాజస్థాన్ రాయల్స్ 16 పాయింట్లతో టాప్‌లో ఉంటుండగా, సన్ రైజర్స్ హైదరాబాద్ 17 పాయింట్లతో రెండో స్థానానికి వెళుతుంది. మరోపక్క సన్ రైజర్స్ హైదరాబాద్-పంజాబ్ కింగ్స్ మధ్య, చెన్నై సూపర్ కింగ్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య జరిగే మ్యాచ్‌ల సమయంలో వర్షం ముప్పు పొంచి ఉందని సమాచారం.

ఒక వేళ ఈ రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయితే అప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్ 16 పాయింట్లు, చెన్నై సూపర్ కింగ్స్ 15 పాయింట్లతో లీగ్ దశను ముగిస్తాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇంటికి చేరుకుంటుందగా, చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది.



## అంతర్జాతీయ బాక్సింగ్‌లో ఫైనల్స్‌కు

# నిఖత్ జరీన్

### సెమీ ఫైనల్స్‌లో 5-0తో కజకిస్థాన్‌కు చెందిన తొమిరిస్ మిర్జాకుల్‌పై ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఎలోర్డా కప్ అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత్ స్టార్, బాక్సింగ్ రింగ్ క్వీన్ నిఖత్ జరీన్ 52 కిలోల విభాగంలో ఫైనల్లోకి దూసుకెళ్లింది. కజకిస్తాన్‌లోని అస్తానా నగరంలో జరుగుతున్న ఈ టోర్నీ సెమీ ఫైనల్స్‌లో ప్రపంచ ఛాంపియన్ నిఖత్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన తొమిరిస్ మిర్జాకుల్‌పై ఘన విజయం సాధించింది. 48 కేజీల విభాగంలో భారత్‌కే చెందిన మీనాక్షి. 50 కేజీల విభాగంలో అనామిక, 60 కేజీల విభాగంలో మనీషా కూడా ఫైనల్లోకి ప్రవేశించారు. సెమీ ఫైనల్స్‌లో మీనాక్షి 5-0తో కజకిస్థాన్‌కు చెందిన గుల్నాజ్ బురిబయేవాపై, మనీషా 5-0తో కజకిస్థాన్‌కే చెందిన టాంగటార్ అసెమ్‌పై గెలిచారు. మరోవైపు 63 కేజీల విభాగంలో సోనూ, 66 కేజీల విభాగంలో మంజు బంబోరియా సెమీ ఫైనల్లో నిష్క్రమించి కాంస్య పతకాలతో సరిపెట్టుకున్నారు. ఇక పురుషుల విభాగంలో 48 కేజీలకు సంబంధించి భారత్ బాక్సర్లు సొయిబమ్ సింగ్, 67 కేజీల్లో అభిషేక్ యాదవ్, 86 కేజీలోలన విశాల్, 92 ప్లస్ కేజీల విభాగంలో గౌరవ్ చౌహాన్ సెమీ ఫైనల్స్‌లో పోటీ పడనున్నారు.

## టీమిండియా హెడ్ కోచ్‌కు

# టాలీవుడ్ హీరో అప్లై

### ఏ అర్హత లేని రాహుల్ రవీంద్రన్



**న్యూఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం వచ్చే నెలలో జరగనున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీతో ముగియనుంది. ఈ నేపధ్యంలో భారత్ జట్టుకు కొత్త కోచ్ కావాలని ఇటీవలే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ధరఖాస్తులు చేసేందుకు వీలుగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన అర్హతలను స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో అర్హులైన వారి నుండి క్రికెట్ బోర్డు దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఇందుకోసం అవసరమైన అప్లికేషన్‌ను గూగుల్ ఫార్మ్‌లో అందుబాటులో ఉంది. దీంతో చాలా మంది మాజీ క్రికెటర్లు భారత్ జట్టు హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇదే సమయంలో అప్లికేషన్‌ను గూగుల్ ఫార్మ్‌లో ఉంచడంతో క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కొత్త తలనొప్పి వచ్చిపడింది. చాలా మంది సరదాగా కోచ్ పదవి కోసం దరఖాస్తులు పంపిస్తున్నారు. అటువంటి వారిలో టాలీవుడ్ హీరో కమ్ దర్శకుడు కూడా అప్లై చేయడంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఖంగుతింది.

సింగర్ చిన్మయి భర్త, టాలీవుడ్ హీరో, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ టీమిండియా జట్టు హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎవరు హెడ్ కోచ్ పదవికి అర్హులో అనే మార్గదర్శకాలను నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నా, అసలు క్రికెట్‌లో ఆసలు అనుభవం లేని వారు ఇలా దరఖాస్తు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యత కలిగిన రవీంద్రన్ లాంటి వ్యక్తులు ఈ విధంగా వ్యవహరించడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎవరు పడితే వారు అప్లై చేసి దరఖాస్తులను వృధా చేయడం, అసలే పని వత్తిడితో సతమతమవుతున్న క్రికెట్ బోర్డు సమయాన్ని వృధా చేయడం విమర్శలకు దారితీస్తోంది.



# లెజెండ్స్ లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్..

## లంక పోలీసుల అదుపులో ఇద్దరు ఇండియన్స్

**న్యూఢిల్లీ:** లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపింది. కొలంబో లెజెండ్స్ క్రికెట్ లీగ్‌సందర్భంగా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై ఇద్దరు భారతీయులైన యోని పటేల్, పి ఆకాష్‌లను శ్రీలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా వారి పాస్ పోర్టులను జప్తుచేయాలని శ్రీలంక కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ఇద్దరూ బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే ఈ కేసు విచారణ ముగిసేంత వరకూ దేశం వదలి వెళ్లకుండా వారి పాస్‌పోర్టులను సీజ్ చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో ఒక జట్టు యజమాని, ఇండియాకు చెందిన యోని పటేల్, ఆకాష్‌తో కలసి మ్యాచ్ ఫిక్సింగ్ పాల్పడ్డారని తెలిపింది కాగా మార్చి 8 నుండి 19 తేదీ వరకూ క్యాండీలోని పల్లెకెలె స్టేడియంలో జరిగిన లీగ్‌లో మ్యాచ్‌లను ఫిక్స్ చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక లెజెండ్స్ లీగ్ క్రికెట్-2024 టోర్నీ ఫైనల్లో రాజస్థాన్ కింగ్స్, న్యూయార్క్ సూపర్ స్ట్రైకర్స్ జట్లు తలపడ్డాయి. ఫైనల్‌లో న్యూయార్క్ సూపర్ స్ట్రైకర్స్‌పై రాజస్థాన్ కింగ్స్ విజయం సాధించింది. కాగా పటేల్ క్యాండీ ప్యాంప్ ఆర్మీ జట్టుకు చెందిన యాజమాని. లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా మ్యాచ్‌లను ఫిక్స్ చేయడానికి తమను సంప్రదించినట్లు శ్రీలంక మాజీ వన్డే కెప్టెన్, జాతీయ సెలక్షన్ కమిటీ ప్రస్తుత ఛైర్మన్ ఉపుల్ తరంగ, మాజీ న్యూజిలాండ్ క్రికెటర్ నీల్ బ్రూమ్ శ్రీలంక క్రీడా మంత్రిత్వశాఖ ప్రత్యేక దర్యాప్తు విభాగానికి ఫిర్యాదుచేయడంతో మ్యాచ్ ఫిక్సింగ్‌వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో విచారణ పూర్తయ్యేంత వరకూ పటేల్, ఆకాష్‌లు దేశం విడి వెల్లకుండా కోర్టు నిషేధం విధించింది.

# వరల్డ్ 'సూపర్-రిచ్' జాబితాలో అదానీ, అంబానీ

**న్యూఢిల్లీ, మే 17:** ప్రపంచంలో 100 బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగిన 'సూపర్-రిచ్' క్లబ్‌లో 15 మంది చేరారు. ఈ జాబితాలోకి ఇంత మంది చేరడం ఇదే తొలిసారి. వీరిలో భారత్ నుంచి గౌతమ్‌అదానీ, ముఖేష్‌అంబానీ కూడా ఉండడం విశేషం. కృత్రిమ మేధ, విలాసవంత వస్తువులకు గిరాకీ, భౌగోళిక రాజకీయాల్లో మార్పుల కారణంగానే వీరందరి సంపద పెరిగింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి ప్రకారం, 'సూపర్-రిచ్' జాబితాలోకి 15 మంది సంపద ఈ యేడాది 13శాతం పెరిగి 2.2 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ రాబడులను అధిగమించి వీరి సంపద వృద్ధి చెందింది. ప్రపంచంలోని తొలి 500 మంది సంపన్నుల సంపదలో పావు వంతు ఈ 15మంది వద్దే ఉండడం విశేషం. ఈ జాబితాలో ఉన్నవారి సంపద గతంలోనే 100 బిలియన్ డాలర్లు దాటింది. అయితే ఒకేసారి వారంతా ఈ మైలురాయికి ఎగువన నిలవడం మాత్రం ఇదే తొలిసారి. లోరియల్ ఎస్ఎ వారసురాలు ఫ్రాంకోయిస్ బెటెన్‌కోర్ట్ మేయర్స్, డెల్ టెక్ వ్యవస్థాపకుడు మైకేల్ డెల్, మెక్సికన్ బిలియనీర్ కార్లోస్ స్లిమ్ వీరంతా గత ఐదు నెలల వ్యవధిలోనే 100 బిలియన్ డాలర్ల మైలురాయిని అందుకున్నారు. గతంలో ఈ క్లబ్‌లో ఉన్న గౌతమ్ అదానీ తిరిగి స్థానం సంపాదించుకున్నారు. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. దిద్దుబాటు చర్యల కారణంగా అదానీ కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో భారత్‌లో విదేశీ పెట్టుబడులు పెరగడం కూడా కలిసొచ్చింది. 100 బిలియన్ డాలర్ల మైలురాయిని అందుకున్న తొలి మహిళగా ఫ్రాంకోయిస్ బెటెన్ కోర్ట్ నిలిచారు. విలాసవంత సౌందర్య ఉత్పత్తుల కంపెనీ లోరియల్ షేర్లు రాణించడం అందుకు దోహదం చేసింది. 101 బిలియన్ డాలర్లతో ఆమె 14వ స్థానంలో ఉన్నారు. ఏఐ ఆధారిత పరికరాలకు డిమాండ్ పుంజుకోవడంతో మైకేల్ డెల్ సంపద 113 బిలియన్ డాలర్లు దాటింది. ఆయన 11వ స్థానంలో నిలిచారు. లాటిన్ అమెరికాలో అత్యంత ధనవంతుడైన కార్లోస్ స్లిమ్ సంపద 2023లో 28 బిలియన్ డాలర్లు పెరిగింది. 106 బిలియన్ డాలర్లతో 13వ స్థానంలో ఉన్నారు. 222 బిలియన్ డాలర్లతో ఎల్‌వి ఎంహెచ్ వ్యవస్థాపకుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఈ జాబితాలో తొలిస్థానంలో ఉన్నారు. అమెరికా ఫౌండర్ జెఫ్‌బెజోస్ 208బిలియన్ డాలర్లు, టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ 187 బిలియన్ డాలర్లు తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ యేడాది టెస్లా షేర్ల పతనం కారణంగా 40 బిలియన్ డాలర్లు కుంగడం విశేషం.



# ఫండ్స్‌లో పెట్టుబడుల వెల్లువ

**ముంబై, మే 17:** మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ నెల నెలా పెరుగుతూనే ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి భారీగా పెరుగుతోంది. వ్యక్తిగత పెట్టుబడిదారుల ఆస్తుల విలువ ఒక సంవత్సరంలో 44 శాతం పెరిగింది. ఏప్రిల్ 2023లో రూ.23.92 లక్షల కోట్ల నుంచి ఏప్రిల్ 2024లో రూ.34.52 లక్షల కోట్లకు పెరిగింది. వ్యక్తిగత పెట్టుబడిదారులు ఇప్పుడు పరిశ్రమలోని మొత్తం ఆస్తులలో అధిక వాటాను కలిగి ఉన్నారు. అంటే ఏప్రిల్ 2024లో 60.5 శాతం, యేడాది క్రితం 57.6 శాతం కంటే దాదాపు మూడు శాతం పెరిగింది. అదే సమయంలో సంస్థాగత పెట్టుబడిదారులు 39.5 శాతం ఆస్తులను కలిగి ఉన్నారు. అందులో కార్పొరేటర్లు 95శాతం మంది ఉన్నారు. మొత్తం మీరు మ్యూచువల్ ఫండ్‌ల నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు ఒక సంవత్సరంలో 37.29శాతం పెరిగి, ఏప్రిల్ 2024 నాటికి రూ.57.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, వ్యక్తిగత పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ పెట్టుబడి పెట్టడమే కాకుండా వారు ఈక్విటీ పథకాలను ఎంచుకుంటున్నారు. 85శాతం వ్యక్తిగత పెట్టుబడిదారుల ఆస్తులు ఈక్విటీ ఆధారిత పథకాల్లోనే ఉన్నాయని ఎఎంఎఫ్ఐ డేటా పేర్కొంది. అదే సమయంలో 53శాతం సంస్థాగత ఆస్తులు లిక్విడ్, మనీ స్కీమ్‌లు, డెట్-ఆధారిత పథకాలలో ఉన్నాయి. ఈక్విటీ-ఆధారిత పథకాలు వారి ఆస్తులలో 88శాతం వ్యక్తిగత పెట్టుబడిదారుల నుంచి పొందుతాయి. మరోవైపు సంస్థాగత పెట్టుబడిదారులు లిక్విడ్, మనీ మార్కెట్ పథకాలు, డెట్ ఆధారిత పథకాలు, ఇటిఎఫ్‌లు ఎఫ్ఒఎఫ్‌లు ఆధిపత్యం చెలాయిస్తున్నారు.




## అనంత్ అంబానీపై క్రిప్టో ముఠా ఫేక్ న్యూస్

**ముంబై, మే 17:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు, రిలయన్స్ సంస్థల్లో డైరెక్టర్‌గా ఉన్న అనంత్ అంబానీపై క్రిప్టో ముఠా సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తోంది. క్రిప్టో కరెన్సీనసతో అధిక లాభాలు వస్తాయని అనంత్ అంబానీ అంగీకరించినట్లు అమాయకులను మోసగిస్తూ ఆయన పేరును వాడుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఒక ఇంటర్వ్యూలో అనంత్ అంబానీ క్రిప్టో కరెన్సీ ఏజెన్సీలను ప్రోత్సహిస్తూ వ్యాఖ్యలు చేసినట్లుగా, ఆయనపై బ్యాంక్ ఆఫ్ ఇండియా కేసు వేసినట్లుగా బిబిసి పేరుతో క్లిక్‌బైట్ హెడినంగ్‌లతో క్రిప్టో ముఠా రూపొందించిన తప్పుడు కథనాలు ఇటీవల సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి. అంబానీ తన సహాయకుడు 1ఎక్స్ అలెక్స్ ప్లాట్‌ఫార్మ్‌ని ఉపయోగించి డబ్బు సంపాదించాడని చెప్పినట్లుగా ఓ కథనం వెల్లడైంది. ఇంటర్వ్యూ చేసిన వ్యక్తితో కూడా అంబానీ ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేయించారని, అతను వెంటనే లాభం పొందాడని పేర్కొంది. ఇవన్నీ కథనాలే అని ఆయా సంస్థలు ధ్రువీకరించాయి.



# వాణిజ్యం

## భారత్‌కు పెరిగిన విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మే 17:** భారత్ గణనీయమైన ఆర్థికవృద్ధిని చూస్తోందని ఐక్యరాజ్య సమితికి చెందిన నిపుణుడు పేర్కొన్నారు. చైనాకు విదేశీ పెట్టుబడులు చాలా తక్కువగా నమోదవుతున్నాయని, దీంతో అనేక పాశ్చాత్య దేశాల సంస్థల పెట్టుబడులకు భారత్ ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా మారిందన్నారు. 2024 దేశ వృద్ధిరేటు అంచనాలను సవరించిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి నిపుణుడు ఈ విధంగా మాట్లాడారు. 'పాశ్చాత్య దేశాలతో పాటు విదేశాల నుంచి చైనాకు పెట్టుబడులు చాలా వరకు తగ్గాయి. ఈ క్రమంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహంతో భారత్ ఎంతో లబ్ధి చెందుతోంది. పశ్చిమదేశాల కంపెనీలకు వనరులు లేదా ప్రత్యామ్నాయ పెట్టుబడుల గమ్యస్థానంగా మారింది. ఇది భారత్‌కు లబ్ధి చేకూరుస్తోంది అని ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగానికి చెందిన హమీద్ రషీద్ పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అంచనాలు 2024కు సంబంధించి తాజా సవరణలను వెల్లడించిన ఆయన, దేశ ఆర్థికవృద్ధి రేటు 7శాతానికి చేరువలో నమోదవుతుందని అంచనా వేశారు. భారత్ వృద్ధిరేటు 2024లో 6.9శాతం, 2025లో 6.6శాతంగా నమోదుచేసుకుంటుందని అంచనా. ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేట్ వినియోగ సామర్థ్యం స్థిరంగా కొనసాగుతుండడం ఇదుకు దోహదం చేస్తుంది. ఔషధ, రసాయనాల ఎగుమతులు మరింత బలంగా విస్తరిస్తాయి. ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. ఇతర దేశాల మాదిరిగా ఆర్థిక స్థితి కృత్రిమంగా కనిపించడం లేదు. స్థిర వృద్ధికి అన్నివైపులా మద్దతు లభిస్తోంది. నిజానికి గతేడాది నుంచే ఊపందుకున్న ఈ వృద్ధి, క్రమంగా కొనసాగుతోంది' అని హమీద్ రషీద్ వివరించారు. ముడి చమురు ధర విషయంతో పాటు దిగుమతుల కోసం రష్యాతో చేసుకున్న ఏర్పాట్లు కూడా భారత్‌కు ఎంతో దోహదం చేస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి పేర్కొన్నారు. భారత్‌తో పాటు బ్రెజిల్‌లోనూ బలమైన వృద్ధి రేటు చూశామన్నారు. చైనా వృద్ధి రేటును ఈ జనవరిలో 4.7శాతంగా అంచనా వేయగా, తాజాగా అది స్వల్పంగా పెరిగి 4.8శాతంగా ఉండనుందన్నారు.




## వృద్ధిరేటు అంచనాలను పెంచిన ఐరాస

**న్యూఢిల్లీ, మే 17:** భారత ఆర్థికవృద్ధిరేటు అంచనాలను ఐక్యరాజ్య సమితి సవరించింది. దాదాపు 7 శాతానికి పెంచింది. ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేట్ వినిమయం పెరగడమే అందుకు కారణమని తెలిపింది. 2024లో భారత్ 6.9శాతం, 2025లో 6.6 శాతం వృద్ధిరేటునునమోదు చేస్తుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. బహిర్గత డిమాండ్ తక్కువగా ఉంటుందని, దీనివల్ల సరకుల ఎగుమతిలో వృద్ధి దెబ్బతింటుందని తెలిపింది. అదే సమయంలో ఔషద, రసాయన ఎగుమతులు బలంగా పుంజుకుంటాయని పేర్కొంది. జనవరిలో 2024 భారత వృద్ధిరేటును ఐక్యరాజ్యసమితి 6.2శాతంగా పేర్కొంది. దాన్ని ఇప్పుడు ఏకంగా 0.7శాతం పెంచడం విశేషం. 2025 అంచనాలను మాత్రం సవరించలేదు. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 2023 నాటి 5.6శాతం నుంచి 2024లో 4.5శాతానికి దిగొస్తుందని ఐక్యరాజ్యసమితి నివేదిక అంచనా వేసింది. దక్షిణాసియా ప్రాంతవ్యాప్తంగా ఇదే ధోరణి ఉంటుందని తెలిపింది. ద్రవ్యోల్బణం గరిష్టంగా ఇరాన్‌లో 33.6శాతం, మాల్దీవుల్లో అత్యల్పంగా 2.2శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. బంగ్లాదేశ్, భారత్‌లో ఆహార పదార్థాల ధరలు కొంత తగ్గినప్పటికీ, ఇంకా అధికాస్థాయుల్లోనే ఉన్నాయని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2024లో 2.7 శాతం, 2025లో 2.8శాతం వృద్ధిరేటును నమోదు చేస్తుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 2024 అంచనాలను 0.3శాతం పెంచడం విశేషం. అమెరికా సహా బ్రెజిల్, భారత్, రష్యా వంటి వర్ధమాన దేశాల్లో బలమైన వృద్ధే అంచనాలను పెంచడానికి దోహదం చేసిందని తెలిపింది. అధిక ద్రవ్యోల్బణంతో ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు తక్కువ వృద్ధిరేటుకు పరిమితం కానున్నాయని వెల్లడించింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కీలక రంగాల్లో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మద్దతు ఇవ్వడంతో కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 253 పాయింట్లు పెరిగి 73,917 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 62 పాయింట్లు పెరిగి 22,466 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఐటిసి, టాటా స్టీల్, టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఎన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్ గ్రిడన్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్ బజాజ్ ఫిన్ సర్వ్, విప్రో, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ నష్టాల్లో ముగిసాయి. బ్యాంకు నిఫ్టీ 138.60 పాయింట్లు పెరిగి 48,115.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 0.88శాతం పెరిగి 51,604.90 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ ధర శుక్రవారం ప్రారంభంలో 7శాతానికిపైగా పెరిగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.